తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 10+4 వెల: 6.50





బుధవారం మారిషస్‌లోని పోర్ట్ లూయిస్‌లో నేషనల్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# పోలవరానికి భారీ సాయం

>> కోట్లు అడ్వాన్స్ నిధులే. అందులో 75 నిధులు ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే మరో విడత అడ్వాన్స్ నిధులు ఇస్తామని ప్రకటించింది. ఇందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం పనులు, పునరావాసం బిల్లులు చెల్లించి, ధ్రువీకరణ పత్రాలు సమర్పించడంతో రూ. 2,700 కోట్లు అడ్వాన్స్ ఇచ్చేందుకు ఫైలు ముందుకు కదిలింది. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో ఈసారి రూ. 5 వేల 936 కోట్ల కేటాయించారు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీకి మరో రూ.54 కోట్ల కేటాయింపులు చేశారు. పోలవరం సవరించిన అంచనాలు రూ. 30,436.95 కోట్లకు ఆమోదం తెలిపారు. పోలవరం బ్యాలన్స్ గ్రాంట్ రూ.12,157.53 కోట్ల ఒడ్రం తెలిపింది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని నిధులను కేటాయించారు. పోలవరంలో డయాఫ్రం వాల్ నిర్మాణంలో సవాల్‌గా ఉన్న బంకమన్ను ప్రాంతంలో నిర్మాణానికి ఆఫ్రి కంపెనీ ప్రత్యేక డిజైన్‌ను సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగా డయాఫ్రం వాల్ పనులను 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. వాల్ నిర్మాణం సగం పూర్తయ్యాక ప్రధాన డ్యాం నిర్మాణమూ ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

మరోవైపు వరదల సమయంలో ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేలా సిద్ధమవడం, దాదాపు 500 మీటర్ల మేర బంకమన్ను ఉన్న ప్రాంతంలో నిర్మాణం అనేవి డయాఫ్రం వాల్ నిర్మాణంలో ప్రధాన సవాళ్లు. వీటిని అధిగమిస్తే ఈ నిర్మాణం త్వరగా పూర్తయినట్లేనని ఇంజినీర్లు పేర్కొంటున్నారు. పోలవరం తాజా డిపిఆర్‌ను ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని గడువు విధించింది. తప్పనిసరైతే మరో ఏడాది వెసులుబాటు ఇచ్చింది.

ఈ గడువులోపు పూర్తయితేనే కేంద్ర సాయం అందుతుందనేది ప్రధాన షరతు. మూడు సంవత్సరాల్లో పోలవరం ప్రధాన డ్యాం నిర్మాణం పూర్తి చేసి, రెండు కాలువల ద్వారా నీళ్లివ్వాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని మూడు షెడ్యూళ్లుగా విభజించుకున్నారు. రాత్రింబవళ్లు పని చేస్తూ 2026 మార్చి నాటికి పూర్తయ్యేలా దీనికి రూపకల్పన చేశారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే పట్టుదలతో బృంద సభ్యులు ఉన్నారు.

ఇది సాధ్యం కావాలంటే క్లే కోర్‌లో నిర్మాణం కీలకం. ఇక్కడ కొన్ని బంకమట్టి పొరలు, ఇసుక పొరలు ఇక్కడ ఉండటంతో నిర్మాణం చాలా సంక్లిష్టం కానుంది. అందుకు మట్టి నమూనాలు తీసి ఆరు రకాలుగా పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను అమెరికాలోని నిపుణులకు పంపారు.

పూర్తిగా వైబ్రో కాంపాక్షన్‌తో మట్టిలో సాంద్రత పెంచే పనులు చేయకుండానే ఆ రీచ్‌లో డయాఫ్రం వాల్ నిర్మించేందుకు ఒక ప్రత్యేక డిజైన్‌ను ఆఫ్రి సంస్థ సిద్ధం చేసింది. ఆ వివరాలను విదేశీ నిపుణులకు పంపారు. మొదట ఈ డిజైన్‌తో డయాఫ్రం వాల్ పూర్తి చేసి, ప్రధాన డ్యాం నిర్మాణంలోపు వైబ్రో కాంపాక్షన్ చేయవచ్చనేది ఒక ఆలోచన. దీన్ని విదేశీ నిపుణులు, కేంద్ర జలసంఘం ఆమోదిస్తే నిర్మాణం మరింత సులభమవుతుంది.

# పునఃప్రారంభానికి రానున్న ప్రధాని!

>> ఈనెల 12 నుంచి 15 లోపు పనులు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా రుణం కోసం ప్రపంచబ్యాంకు, ఏడీబీ, హడ్కోలతో ఒప్పందం చేసుకుంది. తద్వారా దశలవారీగా రూ.31,000ల కోట్లు రానున్నాయి. నిలిచిపోయిన పనులకు ఈ ఏడాది జనవరిలో సిఆర్‌డిఏ టెండర్ల ప్రక్రియ ప్రారంభించాయి. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వల్ల వీటి ఖరారు ఆలస్యమైంది. ఎన్నికల కోడ్ తొలిగిపోవడంతో టెండర్ల ప్రక్రియ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కాంట్రాక్టర్లను ఫిక్స్ చేశారు. భవనాల డిజైన్లలో మార్పులు ఉండవని తెలిసింది.

అమరావతిలో 90 పనులు చేయాలని నిర్ణయించింది. వీటిలో రూ.48,000ల కోట్లతో 73 పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. వీటిలో రూ.40,000 కోట్ల విలువైన 62 పనులకు టెండర్లు పిలిచింది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన అనంతరం ఏజెన్సీలను ఫైనల్ చేశారు. వీటికి సోమవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సిఆర్‌డిఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. తర్వాత కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకుంటారు. అమరావతికి వడ్డాణంలా భాసిల్లే ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఒఆర్‌ఆర్ వెళ్లే ఐదు జిల్లాల్లో భూసేకరణకు ప్రభుత్వం అధికారులను నియమించింది. 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా 189.9 కిలోమీటర్ల మేర ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం కానుంది.23 మండలాలు, 121 గ్రామాల మీదుగా: రాష్ట్రంలో మధ్య కోస్తా ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. ఒఆర్‌ఆర్ భూసేకరణ అధికారులుగా ఐదు జిల్లాలకు ఐదుగురు సంయుక్త కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా అమరావతి ఒఆర్‌ఆర్ వెళుతోంది. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కోల్‌కతా చెన్నై జాతీయ రహదారి నుంచి ఒఆర్‌ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించనున్నారు.

# చెవిరెడ్డికి పోలీసు నోటీసులు

>> రెడ్డి పోటీ చేశారు. అయితే ఎన్నికల సమయంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని యర్రగొండపాలెంలో మూడు కేసులు, దోర్నాల, పెద్దారవీడులో ఒక్కొక్క కేసు నమోదైంది. ఐదు కేసులపై యర్రగొండపాలెం పోలీసులు బుధవారం ఒంగోలు వైఎస్సార్సీ కార్యాలయంలో చెవిరెడ్డికి నోటీసులుఇచ్చారు. పోలీసులు ఐదు కేసుల్లో యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా ఉంది. 2024 ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ అప్పట్లోనే చెవిరెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. అందులో యర్రగొండపాలెంలో నమోదైన మూడు కేసుల్లో ఆర్వో శ్రీలేఖను తమకు అనుకూలంగా పని చేయడం లేదంటూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బెదిరించిన కేసు కూడా ఉంది. దీంతో పాటు దోర్నాల, పెద్దారవీడులో కూడా ఎన్నికల నియమావళిని వైఎస్సార్సీ నేత ఉల్లంఘించి ఎన్నికల ప్రచారం నిర్వహించారని అప్పట్లోనే కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి విచారణకు హాజరు కావాలని యర్రగొండపాలెం పోలీసులు చెవిరెడ్డికి నోటీసులు అందజేశారు.

**కేసులపై పోరాడుతూనే ఉంటా: మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి**

యర్రగొండపాలెం పోలీసులు ఇచ్చిన నోటీసులపై మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్పందించారు. ప్రభుత్వం కేసులు పెట్టి అణిచివేయాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. జగన్ పక్షాన పోరాడితే తనపై 88 కేసులు పెట్టాని ఆరోపించారు. యర్రగొండపాలెంలో ఐదు కేసులు పెట్టి ఇప్పుడు నోటీసులు ఇచ్చారని అన్నారు. మా పార్టీ పోరాటాలు, ఉద్యమాలతో పుట్టిందని, 55 కేసులు పెట్టినా పోరాడుతూనే ఉంటానని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్సార్సీకి చెందిన పలువురు నేతలు కేసులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే వారి జాబితాలోకి తాజాగా చెవిరెడ్డి చేరారు.

# తలసేమియా నిరోధానికి చర్యలు

>> ఖాళీలు వున్నాయన్నారు. ఈ తేడాలను సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిదన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 138 పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామని మంత్రి వెల్లడించారు. ఆయుర్వేద వైద్య విభాగంలో 72 మంది వైద్యాధికారుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా దానికి 62 మంది ఇప్పటికే ఎంపికయ్యారని, వారు త్వరలోనే విధుల్లో చేరనున్నారని చెప్పారు. హోమియో విభాగంలో 53 పోస్టులకు 52 మంది ఎంపికయ్యారని, యునాని విభాగంలో 26 పోస్టులకు గాను 15 మంది ఎంపికయ్యారని వివరించారు. ఈ విధంగా ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసి ఈ వైద్య విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆయుష్ విభాగానికి గత ఐదేళ్ల కాలంలో కేంద్రం నుండి స్టేట్ యానువల్ యాక్షన్ ప్లాన్ కింద రాష్ట్రానికి అందిన నిధులు కేవలం రు.71 కోట్లు మాత్రమేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మూడు నెలల్లోనే రూ.28 కోట్లు శాప్ కింద కేంద్రం నుంచి తీసుకొచ్చిందన్నారు.

# శ్రీవారి 'అన్న ప్రసాదా'నికి విరాళాల వెల్లువ

>>ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించారు. ఆ సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులకు మాత్రమే టోకెన్ విధానంలో అన్నదానం చేయడం అమలుచేశారు. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్య, రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలిచ్చే దాతలు కూడా ముందుకు వచ్చారు. ఇప్పుడు ఏకంగా 2,200కోట్ల రూపాయలు విరాళాలు ఉండటం ప్రత్యేకత. 2014వ సంవత్సరంలో ఎస్వీ అన్నప్రసాదంట్రస్ట్‌గా పేరుమార్చారు. నాలుగుదశాబ్దాల క్రిందట 2వేలమందితో మొదలైన అన్నదానం ప్రస్తుతం లక్షమందికిపైగానే రోజువారీగా భక్తులు స్వీకరిస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతం భక్తులకు ఒక్కరోజు అన్నప్రసాదం వితరణ చేయడానికి 44లక్షలరూపాయలు వ్యయం అవుతోంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి భోజనం అదనంగా మసాలవడ కూడా భక్తులకు వడ్డిస్తున్నారు. ఇలా ఒక్కరోజు అన్నదానానికి 44లక్షలు రూపాయలు విరాళాలిచ్చిన దాతలు 249మంది ఉండగా వారిలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ ఒకరు. తిరుమలలో అన్నప్రసాదం భవనంలో ఏర్పాటుచేసిన కియోస్క్ యంత్రాల ద్వారా సామాన్యభక్తుడు రూపాయి నుండి 99,999 రూపాయలు వరకు డిజిటల్ విధానంలో అన్నదానంకు విరాళాలిచ్చే సదుపాయం కలిగింది. దీనివల్ల గత ఆరునెలల కాలంలో దాతలు తమకు తోచినంత విరాళాలిచ్చినట్లు అధికారుల సమాచారం.

**రుచికరమైన అన్నప్రసాదం:**

తిరుమలకు వచ్చిన భక్తులు ఉన్నతవర్గం ఉండి సామాన్యభక్తుడు కూడా ఇప్పుడు అన్నప్రసాదభవనంకు చేరుకుని నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. ఇందుకుగానురోజుకు 44లక్షల రూపాయలు వ్యయం అవుతుండగా ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు, మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు 34లక్షలు (17లక్షలు ఒక్కోపూటకు) అవుతుంది. భోజనప్రియుడు, కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుమలలో ఆకలితీరుస్తున్న తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాద వితరణ కోసం భక్తులు ప్రతి ఒక్కరూ తమవంతుగా పాలుపంచుకుని తోచినంత విరాళాలివ్వచ్చు. ఇందుగాను టిటిడి అధికారులు కూడా సులభంగా విరాళాలిచ్చేందుకు కియోస్క్‌లు ఏర్పాటు చేశారు. విరాళంఅందించే దాత పేర్లు కూడా వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ప్రదర్శిస్తారు. రోజుకు విరాళాలిచ్చిన దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించే అవకాశం కూడా కల్పించింది. గత ఎనిమిదినెలలుగా అన్నప్రసాదాల నాణ్యత పెరగడం, నాణ్యమైన ముడిసరుకులు వినియోగించడం, వంటశాలలో పరికరాలు మార్పుచేయడంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా చొరవతీసుకోవడం మరీ ప్రత్యేకత.

**మసాలవడలు అదనం వడ్డింపు:**

1985వ సంవత్సరం నుండి తిరుమలలో అమలవుతున్న ఉచిత అన్నప్రసాదంలో ఇదివరకు అన్నం, సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి మాత్రమే భక్తులకు వడ్డించేవారు. గత ఎనిమిదినెలలుగా ఇదే మెనూతోనే భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. తాజాగా గత వారం రోజులుగా తిరుమలలో భక్తులకు అన్నప్రసాదం భవనంలో రోజుకు 35వేల మసాల వడలు రుచిగా తయారుచేసి వడ్డిస్తున్నారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అన్నదానభవనంకు వచ్చిన భక్తులకు ఈ మసాల వడలు కూడా అన్నప్రసాదంతో రుచిగా వడ్డిస్తున్నారు. భక్తులు దీన్ని ఎంతో అనందంగా స్వీకరిస్తున్నారు. అన్నప్రసాదం ట్రస్ట్‌కు 2,200కోట్లు రూపాయలు విరాళాలు చేరడంతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హర్షం వ్యక్తం చేశారు. భగవంతుని సన్నిధిలో భక్తులకు ఆకలి తెలియకుండా వడ్డిస్తున్న అన్నప్రసాదాలకు దాతలు ఇస్తున్న సహకారం అభినందనీయంగా మారింది.

# మహిళా భద్రతకు పెద్దపీట

>> ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత వీరోచితంగా పోరాడారన్నారు. వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంటీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ఫైర్ అయ్యారు. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.

మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ ఇదే సభలో ముఖ్యమంత్రిగా ఉన్నారని మాజీ సిఎం జగన్‌ను ఉద్దేశించి సిఎం విమర్శలు గుప్పించారు. జనాల రేటు తగ్గడం వల్ల నియోజకవర్గాల పునర్విభజనపైనా ప్రభావం పడుతరదని అనేక మంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలో జనాభా పెరగుతుండడం, దక్షణాదిలో తగ్గుతుండడం వల్ల సీట్లపై కూడా ప్రభావం పడుతరదన్న భావాన్ని వారు వ్యక్తం చేశారు.

రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ ఛార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడీలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈబైక్‌లు, 240 ఈఆటోలు ఉన్నాయి. నేచర్ అరకు కాఫీతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సిఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 1000 మంది మహిళలకు ప్రభుత్వం రూ.1 లక్ష వరకు రుణం మంజూరు చేసింది. సెర్ప్, మెప్మా, ఎంఎస్‌ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుంబిగించింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఒకపప్రణాళిక సిద్ధం చేసింది.

మహిళా సాధికారిత వచ్చినప్పుడే సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందని సిఎం స్పష్టం చేశారు. జెండర్ ఈక్వాలిటీతో ఆర్థికంగా, సామాజికంగా సమానత్వం రావాల్సిందే అన్నారు. ఇప్పటికీ మహిళ పట్ల సమాజంలో వివక్ష చూపిస్తూనే ఉన్నామని చెప్పారు. మహిళలకు సాధికారిత టిడిపితోనే ప్రారంభమైంది. మహిళలకు ఆస్తిలో సమానహక్కు అని 2005 చట్టం చేశారని, తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి శాసనసభలో ఉండి ముఖ్యమంత్రిగా పని చేసారని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 13-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి ఉ.10.37
పుబ్బ పూర్తి
వర్జ్యం మ.12.49-2.34
దు.ఉ.10.26-11.14, 2) మ.3.13-4.01
శుభసమయం : ఉ.7.50-8.30,
సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

- **మేషం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.
- **వృషభం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.
- **మిథునం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు జాగ్రత్త.
- **కర్కాటకం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై అధిగమిస్తారు.
- **సింహం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా ఎదురుకొంటారు. వివాదాలకు దూరంగా వుండండి.
- **కన్య :** పూర్వపు మిత్రులనుక లిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.
- **తుల :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.
- **వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తువులు, వస్త్రాలుల కొనుగోలు చేస్తారు.
- **ధనుస్సు:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.
- **మకరం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.
- **కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరుగుతుంది.
- **మీనం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం చండీఘర్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# జూన్ చివరిలోగా 3 లక్షల ఇళ్లు

>> ణానికి కేటాయించిన నిధులను కూడా గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో వేరే పథకాలకు మళ్లించడంతో రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాలు పూర్తిగా కుంటు పడ్డాయని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు. అయితే గతంలో తమ పభుత్వం అందించిన అదనపు సాయాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ ఈ నెల 10 వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.1.00 లక్షల అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ 1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) 1.0 మరియు పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేయబడిన దాదాపు 5,98,710 లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. వీరిలో 1,57,383 మంది ఎస్సీలు, 45,766 మంది ఎస్టీలు, 3,73,204 మంది బీసీలు మరియు 22,357 శిజుగిబి లబ్దిదారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విధంగా గృహ లబ్దిదారులకు అదనపు సాయం అందజేయడం వల్ల ప్రభుత్వంపై దాదాపు రూ.3,219.75 కోట్ల అదనపు భారం పడుతుందని, అయినప్పటికీ పేదవాళ్లకు సాయం చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన వివరించారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి 1.25 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.25 లక్షల గృహ నిర్మాణాలను మార్చి 2026 లోగా పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు వీటిలో 5.00 లక్షల గృహాలను ఈ ఏడాది జూన్ లోపు పూర్తి చేయనున్నామని, మిగిలిన గృహాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయనున్నామన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 పథకం అమలు గడువు ముగిసిపోవడంతో, ఆ గడువును పొడించాలని తమ ప్రభుత్వం చేసిన కృషి సఫలీకృతం అయిందని, వచ్చే ఏడాది మార్చి వరకూ కేంద్ర ప్రభుత్వం ఈ గడువును పొడిగించిందని ఆయన తెలిపారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్దిదారులకు ఆయన సూచించారు..

# కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకారం

**జెడా, మార్చి 12:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు సమాచారం. అమెరికాచేసిన ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. తక్షణమే 30 రోజులపాటు కాల్పుల విరమణ పాటించాలని అమెరికా తన ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో అమెరికాప్రతినిదులతో ఉక్రెయిన్‌బృందం జరిపిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. రెండుదేశాల సీనియర్ అధికారల భేటీ తర్వాత ఈప్రకటన విడుదయలింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని రష్యాకు చేరవేస్తామని అమెరికా తెలిపింది. ఉక్రెయిన్‌పై విధించిన ఆంక్షలను ఎత్తివేయనున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇంటెలిజెన్స్ షేరింగ్, సెక్యూరిటీ సహకారం ఇవ్వనున్నట్లు తెలిపింది. శాంతి దిశగా అడుగులు వేసేందుకు రెండుదేశాలకు చెందిన ప్రతినిదులు మళ్లీ చర్యలుచేపట్టనున్నారు. చర్చల ప్రక్రియలో రష్యా ప్రమేయాన్ని అమెరికా ఆశిస్తున్నది. అలాగే ఆ ప్రక్రియలో యూరోపియన్‌దేశాలు ఉండాలని ఉక్రెయిన్‌కోరుతున్నది. అమెరికా విదేశాంగమంత్రి మార్కోరుబియో, నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ మైక్ వాల్జ్, ఉక్రెయిన్ అధికారులతో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌బృందంలో జెలెన్‌స్కీ చీఫ్‌ఆఫ్‌స్టాఫ్‌గా ఉన్న ఆండ్రీ యెర్మాక్, విదేశాంగమంత్రి ఆండ్రీ సైబిహా, రక్షణమంత్రి రెస్తెం ఉమెరోవ్ తదితరులు ఉన్నారు. సౌదీ విదేశాంగమంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్‌సౌద్‌కూడా మీటింగ్‌లో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌తో తాత్కాలిక కాల్పుల విరమణకు రష్యా అంగీకరిస్తుందన్న అభిప్రాయాన్ని అమెరికా మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు.

# కాల్పుల కలకలం!

>> చారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు గాంధీరోడ్డులో పుష్ప షాపింగ్ కిడ్స్ వరల్డ్ యాజమాని చంద్రశేఖర్ అతని కుటుంబసభ్యులతో నివాసం వుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజాము ఆరు మంది వ్యక్తులు చంద్రశేఖర్ ఇంటి పరిసరాల్లోకి వెళ్లి అతనిని తుపాకీతో బెదిరించి గాయపరిచారు. చంద్రశేఖర్ అగంతకుల నుండి తప్పించుకుని అక్కడి నుండి రక్తంతో తడిసిన శరీరంతో మిద్దెపైకి వచ్చి రక్షించాలని అరిచాడు. అప్పటికే చంద్రశేఖర్ తనపై ఎవరో దాడి చేస్తున్నారని టుటౌన్ పోలీసులకు సమాచారం అందించాడు. ఎప్పుడైతే చంద్రశేఖర్ బయటికి వచ్చి తనను చంపుతున్నారని అరిచాడో అప్పుడు అక్కడ టీ షాపులో టీ తాగడానికి వచ్చిన యువకులు ఒక్కసారిగా చంద్రశేఖర్ ఇంటి వైపుకు దూసుకెళ్లారు. అప్పటికే అప్రమత్తం అయిన అగంతకులు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే స్థానికులు గోడ దూకి ఒక వ్యక్తిని పట్టుకోగా మరో ముగ్గురు వ్యక్తులను పట్టుకుని చితకబాది వారి నుండి రెండు తుపాకీలను స్వాధీనం చేసుకున్నారు. తుపాకులతో వచ్చి కాల్పులు జరుపడానికి ప్రయత్నిస్తున్నారనే కోణంలో పోలీసులు అప్రమత్తం అయి హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అప్పటికే స్థానికులు పట్టుకున్న నలుగురు అగంతకులను పట్టుకొని విచారించడానికి పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లిపోయారు.

గాంధీరోడ్డులో ఐడిబిఐ బ్యాంకు వుండటంతో బ్యాంకులో దోపిడికి తుపాకిలతో దుండగులు వచ్చారని భావించిన పోలీసులు అక్టోపస్‌ను రప్పించడానికి సిద్ధం అయ్యారు. అయితే పరిస్థితి అదుపులోకి వస్తుండటంతో ఇదంతా స్థానికంగా వున్న ఆర్థిక లావాదేవిలతో జరిగిన ఘటనలుగా పోలీసులు భావిస్తున్నారు. పుష్ప షాపింగ్ కిడ్స్ వరల్డ్ యాజమాని చంద్రశేఖర్, గిరింపేట ఎస్ఎల్‌వి ఫర్నిచర్ యాజమాని సుబ్రమణ్యాంకు మధ్య ఆర్థిక లావాదేవిలు వుండేవి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చంద్రశేఖర్ డబ్బులు బాగా ఆర్జించడం, సుబ్రమణ్యం పెట్టుబడిగా పెట్టిన డబ్బులను సైతం సంపాదించకుండా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలో చంద్రశేఖర్‌ను ఎలాగైనా బెదిరించి అతని నుండి భారీ మొత్తంలో డబ్బులు దోచుకోవాలని పక్కాగా ప్రణాళిక రచించిన సుబ్రమణ్యం ఆరు మందితో కలిసి పథకం రచించి బుధవారం అమలు చేశాడు. అయితే పథకం విఫలం కావడంతో తుపాకులతో బెదిరించడానికి వెళ్లిన అగంతకులు పోలీసులకు పట్టుబడ్డారు. సంఘటనా స్థలంను ఎస్పీ మణికంఠ చందోలు పరిశీలించారు. డిఎస్పీ సాయినాథ్, చిత్తూరు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్యలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్‌కు, పార్టీకి దూరమయ్యా!

>> నని విజయ సాయిరెడ్డి తెలిపారు. అనేక పదవులు ఇచ్చినా అవమానాలు తట్టుకోలేక పోయానన్నారు. తాను ప్రలోభాలకు లొంగిపోయానని, విశ్వసనీయత కోల్పోయానని జగన్ అన్నారన్నారు. అయితే తాను ప్రలోభాలకు లొంగిపోలేదని, జగన్‌లోనే మార్పు వచ్చిందన్నారు. ఒకప్పుడు నాయకుడు అంటే భక్తి ఉండేది కానీ ఇప్పుడు దేవుడు మీద మాత్రమే భక్తి ఉందని తెలిపారు. కేవీ రావు తనపై దురుద్దేశ్యంతోనే కంప్లైంట్ ఇచ్చారని విజయసాయిరెడ్డి అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఇదంతా చేశారన్నారు. కేవీ రావు తెలుసా అని సిఐడి అధికారులు అడిగారని, సామాజిక, ఆర్థిక అంశాల్లో తనకు కేవీ రావుకు అస్సలు పరిచయమే లేదని సమాధానం ఇచ్చానన్నారు. అరబిందో నుంచి వాటాల బదిలీపై ప్రశ్నించారని తెలిపారు. తన కుమార్తెను వారి ఇంటికి పంపించానే తప్ప, నాకు అరబిందో వాళ్లకు ఆర్థిక సంబంధాలు లేవని స్పష్టం చేశానన్నారు. విక్రాంత్‌రెడ్డి తెలుసు అని మాత్రమే చెప్పానని, లావాదేవీలు అన్ని విక్రాంత్ రెడ్డి చేశాడా అని తనను ప్రశ్నించారని చెప్పారు. తన మీద ఎందుకు కేసు పెట్టారో కామన్ ఫ్రెండ్స్ ద్వారా కేవీ రావును అడిగించానని, ఒక అధికారి ఆదేశాల మేరకు తన పేరు చెప్పినట్లు కేవీ రావు చెప్పారని వెల్లడించారు.

**విజయసాయిరెడ్డి విచారించిన సిఐడి**

కాకినాడ పోర్ట్ వాటాల బదలాయింపు కేసులో విజయసాయి రెడ్డిని విజయవాడలో సిఐడి అధికారులు విచారించారు. విచారణ అనంతరం మాట్లాడిన విజయసాయిరెడ్డి కేవీ రావు దురుద్దేశ్యంతో తనపై కంప్లైంట్ ఇచ్చారని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఇదంతా చేశారన్నారు. వైవీ సుబ్బారెడ్డికి కామన్ మిత్రులని, తాను కేవీ రావుకి పరిచయం చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. సుబ్బారెడ్డి అమెరికా వెళ్లిన ప్రతిసారీ కేవీ రావు ఆతిథ్యం ఇస్తాడని, ఆది నుంచి అంతం వరకు విక్రాంత్ రెడ్డి కలిసి చేసారు అని కేవీ రావు చెప్పారన్నారు. శ్రీధరన్ సంతానం బాంబే కంపెనీ ఎవ్వరో కూడా నాకు తెలీదని, ఐఏఎస్ ధనుంజయ రెడ్డి నాకు ఏమి తెలీదు అని చెప్పారని వెల్లడించారు.

వాణిజ్య ... (ad box)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 10+4 వెల: 6.50

కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకారం 2లో
రెండు ప్రైవేటు బస్సులు ఢీ ఒకరు మృతి 5లో

# మహిళా భద్రతకు పెద్దపీట

**● విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో వారికి 33% రిజర్వేషన్లు ఇచ్చాం ● ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ. 300 కోట్ల వడ్డీలేని రుణాలిస్తున్నాం ● విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా డ్వాక్రా మహిళలకు సాధికారత ● అసెంబ్లీలో సిఎం చంద్రబాబు**

**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ అన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు. నియోజకవర్గాల్లో విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. మహిళల భద్రతకు, గౌరవానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలను అగౌరవ పరిచినా, సామాజిక మాధ్యమాల్లో వేధించినా ప్రపంచంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని తేల్చిచెప్పారు. సాధికారిత దిశగా డ్వాక్రా సంఘాలను నడపాలని భావిస్తున్నామన్న చంద్రబాబు రూ.4,217 కోట్ల స్త్రీనిధి రుణాలు మంజూరు చేశామని వివరించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.300 కోట్లమేర వడ్డీ లేని రుణం కూడా ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల ద్వారా వచ్చేయేడాది 65 వేల కోట్ల రూపాయల మేర రుణాలు ఇవ్వటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. ర్యాపిడో సంస్థ ద్వారా మహిళలకూ ఉపాధి కల్పించేందుకు ఒప్పందం చేసుకున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారితపై చంద్రబాబు మాట్లాడారు. 25 వేల మందికి శిక్షణ ఇప్పించేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతోనూ ఒప్పందం కుదిరిందన్నారు. 42మంది ఆశావర్కర్లకు గ్రాట్యుటీ పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. సూర్యకుమారి ఐఎఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారంకాదు ఇంటికి మహాలక్ష్మి అన్నామని... వారిపేరుతో రూ.5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు. స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్లకంటే తెలివైనవారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు.
దీపం 2కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలులేని ఊరులేదు, ఇల్లు లేదన్నారు. 50లక్షలఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే >>2


బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## అమరావతి పనుల పునఃప్రారంభానికి
# రానున్న ప్రధాని!
## త్వరలోనే ముహూర్తం ఖరారు
### 189.9 కి.మీ రింగ్‌రోడ్డు తలమానికం

**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభం కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనుంది. వచ్చేనెలలో అట్టహాసంగా ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దానికి ప్రధానిని ఆహ్వానించగా ఆయన అంగీకారం తెలిపినట్టు సమాచారం. తేదీ ఇంకా ఖరారు కావాల్సి ఉంది. రాజధాని పనుల పునఃప్రారంభానికి అతి త్వరలోనే ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ వస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. 2015 అక్టోబర్‌లో విజయదశమి నాడు రాజధాని పనులకు ప్రధాని మోడీ చేతుల మీదుగానే ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతున్న తరుణంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అమరావతిపై కక్షగట్టి, ఎక్కడి పనులు అక్కడే నిలిపేసింది. మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తెచ్చి, అమరావతి రైతుల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని చూసింది. అమరావతి రైతుల ఉద్యమానికి టిడిపి, జనసేనతో పాటు బిజెపి కూడా అండగా నిలిచింది. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని పనుల్ని పట్టాలెక్కించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా రాజధానికి పూర్తిస్థాయిలో అండగా నిలిచింది. కేంద్రం చొరవ వల్లే రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు రూ.15000 కోట్ల రుణాన్ని అత్యంత వేగంగా మంజూరు చేశాయి. హడ్కో కూడా రూ. 11,000 కోట్లు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి మంచి రోజులొచ్చాయి. గత ఐదేళ్లుగా నిలిచిన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కాబోతున్నాయి. దీనికి ఒకటి, రెండు రోజుల్లో ముహూర్తం ఫిక్స్ చేయనున్నారు. >>2

## తలసేమియా నిరోధానికి చర్యలు
### - మంత్రి సత్యకుమార్

**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** తలసేమియా వ్యాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో తలసేమియాపై చర్చజరిగింది. తలసేమియా బాధితులకు ఆర్థిక సాయంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆర్థికంగా ఆదుకోవాలని విశాఖపట్నం ఉత్తర బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుఅన్నారు. తలసేమియా వ్యాధి గురించి మంత్రి సత్య కుమార్ సమాధానం చెప్పారు. తలసేమియా బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా పెన్షన్ సౌకర్యం కల్పించడంపై మరింత దృష్టి పెడతామని తెలిపారు. ఆయుష్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా 327 వైద్యాధికారుల పోస్టులు వుంటే అందులో 67 ఖాళీగా వున్నాయని చెప్పారు. హోమియో వైద్య విధానంలో 190 పోస్టులు వుంటే అందులో 62 ఖాళీగా వున్నాయని చెప్పారు. యునాని విభాగంలో 73 పోస్టులకు 32 ఖాళీలు వున్నాయన్నారు. పారామెడికల్ సిబ్బంది విషయంలో 323 పోస్టులు మంజూరు కాగా 272 పోస్టులు ఖాళీగా వున్నాయని వివరించారు. మొత్తంగా 1087 పోస్టులు మంజూరు కాగా 458 (దాదాపు 40 శాతం మేర) >>2

## ఆ ముగ్గురు ఐపిఎస్‌ల సస్పెన్షన్ పొడిగింపు
### - జత్వానీ కేసు

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబై నటి కాదంబరి జత్వానీ వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఐపిఎస్ అధికారుల సస్పెన్షన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, విజయవాడ మాజీ సిపి కాంతి రానా టాటా, ఐపిఎస్ అధికారి విశాల్ గున్నీ సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. అయితే 2025 సెప్టెంబర్ 25 వరకూ వారి సస్పెన్షన్ పొడిగిస్తున్నట్టు ఉత్తర్వులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది. రివ్యూ కమిటీ సిఫార్సుల అనంతరం ముగ్గురుఐపీఎస్ అధికారుల సస్పెన్షన్‌ను పొడిగిస్తున్నట్టుగా ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈఅధికారులు ముగ్గురు అఖిల భారత సర్వీసు నిబంధనల్నీ ఉల్లంఘించారని వారిపై అభియోగాలు ఉన్నాయి.

## కొడాలి నానికి హైకోర్టులో ఊరట

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి కొడాలినానికి హైకోర్టులో ఊరట లభించింది. విశాఖలో తనపై నమోదు అయిన కేసును క్వాష్ చేయాలని ఆయన పిటిషన్ వేయగా 35(3) కింద నోటీసులు ఇచ్చి వివరాలు తీసుకోవాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అధికారంలో ఉన్నప్పుడు కొడాలి నాని మూడేళ్లపాటు చంద్రబాబు లోకేశ్‌లపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారని కిందటి ఏడాది నవంబర్‌లో విశాఖ మూడో పట్టణపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు వచ్చింది. ఆయనపైకేసునమోదు అయ్యింది.



# పోలవరానికి భారీ సాయం
### రూ. 2,705 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం
### ఈ ఆర్థికవత్సరంలోనే రూ. 5512 కోట్లు మంజూరు
### డయాఫ్రంవాల్ డిసెంబరు లోగా పూర్తి

**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 2,705 కోట్ల ఇచ్చేందుకు కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖలు అంగీకరించాయి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే మొత్తం రూ.5,512 కోట్ల కేంద్రం ఇచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులివ్వడం ఇదే తొలిసారని అధికారులు చెబుతున్నారు.
పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సుమారుగా మరో 2,705 కోట్ల రూపాయల అడ్వాన్స్ విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపింది. త్వరలోనే ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి, అక్కడి నుంచి సింగిల్ నోడల్ ఖాతాకు చేరనున్నాయి. తాజాగా ఇచ్చిన ఈ అడ్వాన్స్‌తో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం పోలవరానికి 5,512 కోట్ల రూపాయలు ఇచ్చినట్లయింది. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాక 2014 నుంచి ఇప్పటివరకు ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఇంతమొత్తంలో కేంద్రం నిధులు ఇవ్వలేదు. పైగా గతంలో మొదట రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేస్తే ఆనక కేంద్రం రీయింబర్స్ చేసేది. అలాంటిది ఇప్పుడు ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 5 వేల కోట్లకుపైగా అడ్వాన్ ఇచ్చింది. రెండోవిడత రూ.2,705 కోట్ల అడ్వాన్‌తో కేంద్రజలశక్తి శాఖ వరకు ఫైలు నడిచినా ఆ తర్వాత ఆర్థిక శాఖలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రూ.1,300 కోట్లే ఇచ్చేలా ఉత్తర్వులు సిద్ధమయ్యాయి. తిరిగి ఫైలు కేంద్ర జలశక్తికి చేరింది.
రాష్ట్ర పెద్దలు కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తర్వాత మళ్లీ ఆఫైలులో మార్పు వచ్చాయి. రూ.2,705 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈవారంలోనే నిధులు రాష్ట్రానికి రానున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్లో కేటాయించిన నిధులన్నీ వచ్చినట్లే. వచ్చే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.5,936 కోట్లు బడ్జెట్లో కేటాయించింది. పాత నిధులు పూర్తిగా, ఇప్పుడు ఇచ్చిన నిధుల్లో 75 ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఏప్రిల్ తర్వాత మళ్లీ కొత్త నిధులు తీసుకోవచ్చు. ప్రస్తుత నిధులతో 6 నెలల పాటు పోలవరం పనులకు ఎలాంటి ఢోకా ఉండబోదని అధికారులు చెబుతున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే 12,157 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. తర్వాత రూ.2,807 కోట్లు ఇచ్చింది. ఇందులో పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కొంత అయితే రూ.2,348 >>2

## జూన్ చివరిలోగా 3 లక్షల ఇళ్లు

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే జూన్ నెలాఖరులోగా 3 లక్షల గృహాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ 201924 మధ్య కాలంలో రాష్ట్రానికి మొత్తం 18.04 లక్షల గృహాలు మంజూరైతే గతప్రభుత్వం కేవలం 5.87 లక్షల గృహాలను మాత్రమే పూర్తి చేసి, 12.20 లక్షల గృహనిర్మాణాలను అసంపూర్తిగా విడిచిపెట్టేసిందని పేర్కొన్నారు.
అదే విధంగా 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఎస్సీ గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000 అదనపు ఆర్థిక సాయం అందించేదని, కానీ గత ప్రభుత్వం ఈ అదనపు సాయాన్ని రద్దుచేయడమేగాక యూనిట్ విలువను రూ.1.80 లక్షలకు తగ్గించేసిందన్నారు. ఈ మొత్తంలో కేవలం రూ.30,000 మాత్రమే గతప్రభుత్వం అందజేయడం జరిగిందనితెలిపారు. గృహ నిర్మా >>2

### కోటరీ వల్లే జగన్‌కు, పార్టీకి
# దూరమయ్యా!
### వైఎస్సార్సీలో పదవులేకాదు.. అవమానాలూ ఎదుర్కొన్నా: మాజీ ఎంపి విజయసాయి



**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** జగన్‌కు ఎవరినైనా పరిచయం చేయాలనుకుంటే, ముందుగా కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని వైఎస్సార్సీ మాజీనేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపించారు వైఎస్సార్సీపీకి రాజీనామా చేసిన తర్వాత తొలిసారి ఆ పార్టీ గురించి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసు విచారణలో భాగంగా విజయవాడలోని సిఐడి కార్యాలయానికి విజయసాయిరెడ్డి హాజరయ్యారు. విచారణ అనంతరం మాట్లాడిన విజయసాయి జగన్‌లో మార్పు వచ్చిందని అన్నారు. అందుకే మనసు విరిగిందన్నారు. చుట్టూ ఉన్నవాళ్ల మాటలు జగన్ వినడంవల్లే తాను పార్టీకి దూరమయ్యానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక నా మనసు విరిగి పోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పానన్నారు. జగన్‌కు భవిష్యత్ ఉండాలంటే కోటరీ నుంచి బయటపడాలని, నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు వినకూడదని, అలా వింటే నాయకుడు, పార్టీ, ప్రజలు నష్టపోతారని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్సీలో తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా >>2

# చిత్తూరులో కాల్పుల కలకలం!


సంఘటనా స్థలంలో అగంతకులను పట్టుకోవడానికి సిద్ధమైన పోలీసులు

### గాంధీరోడ్డులోని ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో ఆగంతకులు తుపాకులతో హల్‌చల్
### హత్య చేయడానికి పక్కా ప్లాన్‌తో వెళ్లి పట్టుబడ్డ నిందితులు
### దెబ్బలు తిన్న వ్యక్తి పోలీసులకు తెలియజేసిన సమాచారం
### అప్పటికే స్థానికులు చేరి నలుగురు నిందితులను చితకబాది పోలీసులకు అప్పగింత

**చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:** చిత్తూరు నగర ప్రజానీకం బుధవారం తెల్లవారు జాము ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. చిత్తూరు నగరంలోని గాంధీ రోడ్డులో ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో అగంతకులు తుపాకులతో ఓ వ్యక్తిపై కాల్పులు జరిపారని విస్తృతంగా ప్రచారం జరుగడంతో చిత్తూరు ప్రజల నిద్రమత్తు ఒక్కసారిగా వదిలిపోయింది. గాంధీరోడ్డులోని ఐడిబిఐ బ్యాంకును దోపిడి చేయడానికి తుపాకులతో అగంతకులు వచ్చారని ఓ వైపు మరోవైపు ఐడిబిఐ బ్యాంకు భవనం వున్న ప్రాంతంలో ఓ వ్యక్తిని హత్య చేయడానికి సుపారీ తీసుకుని అగంతకులు వచ్చారని మరోవైపు విస్తృతంగా ప్రచారం జరుగడంతో చిత్తూరు నగరంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ ప్రారంభమైంది. అయితే పక్కా ప్లాన్‌తో ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో వున్న భవనంలోకి వెళ్లిన ఆరుగురు అగంతకుల ప్లాన్ విఫలం అయ్యింది. అగంతకులు హత్య చేయాలని భావించిన వ్యక్తి వారి నుండి తప్పించుకుని బయటికి వచ్చి కేకలు వేయడంతో స్థానికులు హుటాహుటిన వెళ్లి అగంతకులను పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ విషయం టుటౌన్ పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అగంతకుల వద్ద తుపాకీలు వుండటం, వారు భవనంలోపలే వుండటంతో వారిని పట్టుకోవడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు.
పోలీసులు, స్థానికులు కొంతమంది ధైర్యం చేసి అగంతకులు వున్న చోటుకు వెళ్లడంతో వారు అక్కడ కన్పించకపోవడంతో వారిని స్థానికులు వెతికి పట్టుకున్నారు. ఆరుమంది అగంతకులువుండగా వీరిలో నలుగురిని స్థానికులు పట్టుకున్నారు. మరో ఇద్దరు అగంతకులు అక్కడి నుండి తప్పించుకుని పారిపోయారు. అగంతకులను చితకబాదిన స్థానికులు వారి నుండి రెండు తుపాకీలు స్వాధీనంచేసుకుని ఆపైఅగంతకులు, తుపాకీలను పోలీసులకు అప్పగిం >>2

# శ్రీవారి 'అన్నప్రసాదా'నికి విరాళాల వెల్లువ



### దాతలనుంచి అందిన విరాళాలు రూ. 2,200 కోట్లు పైనే
### నాలుగు దశాబ్దాల క్రితం రెండు వేల మందితో మొదలైన అన్నదానం.. ఇప్పుడు రోజుకు లక్షమందిపైనే

**తిరుమల, మార్చి 12, ప్రభాతవార్త:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా, శుచిగా అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 2,200కోట్ల రూపాయలు విరాళాలు చేరాయి. ఇప్పటివరకు 9.7 లక్షలమంది దాతలు అన్నప్రసాదం కోసం పలు రకాలుగా విరాళాలందించారు. వీరిలో 139మంది దాతలు కోటి రూపాయలు, ఆపైన విరాళాలుగా ఇచ్చినదాతలు ఉండటం విశేషం. ఐదేళ్ల క్రిందట వరకు వెయ్యికోట్ల రూపాయలు విరాళాలు ఉన్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్ తాజాగా 2,200కోట్ల రూపాయలు మార్కును దాటింది. తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న 14రకాల పథకాలు, ట్రస్ట్‌లలో అన్నప్రసాదం ట్రస్ట్‌కే అధికంగా విరాళాలు ఇవ్వడం విశేషం. 1985వ సంవత్సరంలో తిరుమలలో ఉచిత అన్నదానం పేరుతో పథకాన్ని అప్పటి >>2

## చెవిరెడ్డికి పోలీసు నోటీసులు
### ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు

**ఒంగోలు, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ నమోదైన ఐదు కేసులకు సంబంధించి చెవిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ >>2

వార్త


స్వల్ప విషయాలే మనల్ని చికాకుపరచి బాధ పెట్టేవి. ఏనుగుని తప్పించుకోగలం గాని దోమను ఏం చేయగలుగుతాం.

-హౌస్‌మాన్

# చట్టంతోనైనా ఆట కట్టేనా!

'నాటికి తీసికట్టు నాగం భొట్లు' అన్న చందాన దేశంలోబహుళ అంతస్తుల లిఫ్టలలో చిక్కుకుని మృతిచెందిన సంఘటనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ముంబయి,హైదరాబాద్, కలకత్తా, ఢిల్లీ, థానే, పూనే వంటి మహానగరాల్లో లిఫ్టులు కూలిన ప్రమాదాల్లో చనిపోయిన ఉదంతాలు నమోదయ్యాయి. బోరుబావిలో పడిపోయిన పసివాడిని బయటికి తీయడం ఎంత కష్టమో, ఎలివేటర్ల మధ్యలో చిక్కుకుని విలవిలలాడుతున్న వారిని ప్రాణాలతో గట్టెంకించడమూ అంతేకష్టం. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రెండు దుర్ఘటనలోనూ ఎలివేటర్ల మధ్య కూరుకుపోయిన వారి ప్రాణాలను కూడా కాపాడలేకపోయిన వ్యవస్థ మనది. ఈ ప్రమాదాల స్థాయి అలాంటిది. స్థూలంగా లిఫ్టలలో పనితీరు, నాణ్యత లేమి, నాసిరకం భాగాల వినియోగం వంటి అంశాలను ప్రధాన కారణంగా చెప్పుకుంటున్నా మానవ తప్పిదాల స్థాయి కూడా అంతే స్థాయిలో గమనించవచ్చు. తాజాగా సోమవారం రాత్రి తెలంగాణలోని సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్ద అపార్ట్మెంట్ లిఫ్ట్ డోర్ లాగానే ఓపెన్ కావడంతో మూడో అంతస్తులో ఉన్న గంగారం లిఫ్ట్ వచ్చింది అని భావించి అందులో ఎక్కడంతో 3వ అంతస్తు నుంచి గ్రౌండ్‌ఫ్లోర్‌కి పడిపోయారు. చికిత్సకు స్పందించలేదు. ఇంతకుముందు ఆరేళ్ల బాలుడు ఎలివేటర్ షాఫ్ట్‌కు గోడకూ మధ్య ఇరుక్కుపోయి మరణించాడు. ఈ రెండు సందర్భాల్లోనూ ప్రమాదం జరిగిన తీరు హృదయ విదారకం. రెండు రోజుల క్రితం ఒక స్కూలు లిఫ్టులో 13మంది ఎక్కగా బరువు ఎక్కువై వైర్ తెగి లిఫ్ట్ కిందకు పడిపోయి అందులో ఆరుగురికి గాయాలు తగిలాయి. తరచూ జరుగుతున్న లిఫ్ట్ ప్రమాదాలు నిర్వహణ లోపాల వల్లనే అని తెలిసినా వాటిపై ఏ ప్రభుత్వ శాఖా పర్యవేక్షణ చేయలేకపోతోంది. తెలంగాణ ఎలివేటర్స్, ఎస్కలేటర్స్ అసోసియేషన్ లెక్కల ప్రకారం ప్రస్తుతమున్న లిఫ్టులలో 20 శాతం మాత్రమే బిఐఎస్ ప్రమాణాలను పాటించి నిర్మితమైనవని చెప్పాలి. తెలుగు రాష్ట్రాల్లోనూ లిఫ్టల విషయంలో ప్రత్యేక అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంధన శాఖ ప్రతిపాదించిన ముసాయిదా చట్టం చట్టరూపం కాలేదు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ లిఫ్ట్‌ఆక్ట్ 2015 రూపొందించు కున్నా ఆ చట్టం అటకెక్కింది. ఎవరికీ దానిపై స్పష్టత లేదు. ఇప్పుడు తాజాగా జరుగుతున్న లిఫ్టల ప్రమాదాలను, కారణాలను అధ్యయనం చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను అందుబాటులోకి తేవాలని ఆ ప్రభుత్వం యోచిస్తోంది. లిఫ్టు, ఎస్కలేటర్లతో కొన్ని సందర్భాల్లో ఎదురవుతున్న అనర్థాలను దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేలా నిబంధనలు అమలు చేయాలనే యోచనలో ఉంది. విస్తరిస్తున్న పట్టణీకరణతోపాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను రూపొందించారు. కొత్త బిల్లు చట్ట రూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలా వరకు కట్టడి చేయవచ్చు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎస్కలేటర్ల బిల్లును 2024 లోనే తీసుకొచ్చింది. దానిని అనుసరించి వారు లేరు. పైగా అవేవీ అరుదైన ఘటనలుగా ప్రభుత్వాలు కొట్టిపడేయడం వల్లనే, ఇలాంటి ప్రమాదాలను అరికట్టలేకపోతున్నారు. ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నగరాల్లో వాటివల్ల సంబంధించి అవగాహన చట్టాలున్నా వాటిని పట్టించుకునేవారు లేరు. అమలు జరిపే వారులేరు. తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో లిఫ్టులు రక్షణకు సంబంధించి ప్రత్యేక చట్టాలున్నాయి. దేశంలోని 15 రాష్ట్రాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. అలా అని ఆయా రాష్ట్రాల్లో ఎలివేటర్‌కు సంబంధించిన ప్రమాదాలు నిలిచిపోయాయని చెప్పలేం. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాన్ని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు బిల్లు 2025ను రూపొందించి చట్టసభల్లో ప్రవేశపెట్టినట్లు సంబంధిత మంత్రి చెప్పారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో పాటు అతి ముఖ్యమైన పౌరుల భద్రత దృష్ట్యా బిల్లును చట్ట రూపంలోకి తీసుకొచ్చి అమలు చేయడానికి సిద్ధపడుతోంది. అమలులో విధి విధానాలను స్పష్టంగా పేర్కొంటే తప్ప అధికారులు ముందుకు అడుగు వేయలేరు. ముంబైలో 2023లో జరిగిన లిఫ్ట్ ప్రమాదం తర్వాత ఇకపై ప్రతి 20 ఏళ్లకు ఎలివేటర్లు సమూలంగా మార్పించాలని బిఐఎస్ ప్రమాణాలు కలిగిన లిఫ్టలనే ఏర్పాటు చేసుకునేటట్లు భవన, అపార్టుమెంటుల యాజమాన్యాన్ని ఆదేశించాలని నిర్ణయించింది. కానీ మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసినవి కూడా ఇంకా మనుగడలోనే ఉన్నాయి. అందుకే దుర్ఘటన జరిగాక కానీ ప్రభుత్వాలు మేల్కొన్న లేకపోతున్నాయి. అసలు సమస్య ఇక్కడే వస్తోంది. తెలంగాణ ప్రధాన పట్టణాలలో అంతకంతకూ బహుళ అంతస్తుల భవనాలు పెరిగిపోతున్న నేపథ్యంలో తప్పనిసరిగా ఎలివేటర్‌ల భద్రత, నిర్వహణకు సంబంధించి అనుమతులు, అజమాయిషీ వంటి అన్ని అంశాలపై సమగ్ర చట్టం తేవాల్సిన అవసరముంది.

సంబంధి కాకపోయినప్పటికీ ఎవరు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు. అతడే మిత్రుడు. అతడే గతి, అతడే ఆశ్రయం.



గోల్డ్‌స్మిత్

అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### చెక్ డ్యాంల మరమ్మతులు చేపట్టాలి!

గతవైకాపా పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెక్ డ్యాంలు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక పూర్తిగా శిథిలం అయిపోయాయి. ఫలితంగా భూగర్భజలాలు అడుగంటిపోయాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో చెక్ డ్యాంలు శిథిలమై, నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోవడంతో వన్య ప్రాణులు జనావాస ప్రాంతాల్లోకి చొచ్చుకురావడం చూస్తున్నాం! రాష్ట్రప్రభుత్వం తక్షణం ఉపాధిహామీ పథకం నిధులతో చెక్ డ్యాంల పునరుద్ధరణ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద దాదాపు ఏడు వందల అరవై కోట్లరూపాయలు ఖర్చుపెట్టకుంటే ఈ మాసాంతానికి మురిగిపోయే పరిస్థితి ఉంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై తక్షణం దృష్టిపెట్టాలి. ఈ నిధులను చెక్‌డ్యామ్‌ల మరమ్మత్తులకు, నిర్మాణానికి వినియోగించితే ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### జమిలి ఎన్నికలు?

నేడు జాతీయ స్థాయిలో జమిలి ఎన్నికలు అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల సంస్కరణలను చేపట్టడం చేతకాని పాలకులు, జమిలిగురించి దూకుడుగా ముందుకుపోవాలనిచెప్పటంసరికాదు. 75సంవత్సరాలుగా ప్రజాస్వామ్యం అమలు ఆటుపోట్లకు గురవుతున్నది. అవినీతి వంద శాతం ప్రబలిన దశను సరిచేయలేని అసమర్థత అన్ని పార్టీల్లోనూ నెలకొంది. న్యాయవ్యవస్థ కోట్లకేసులను పరిష్కరించలేకపోయింది. రక్షణ వ్యవస్థ ప్రజలను, సరిహద్దులను రక్షించలేని స్థితిలోఉంది. సత్వరసమస్యలు రైతుకు స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు చేయడం,ఎన్నికల సంస్కరణలు, న్యాయ వ్యవస్థ ప్రక్షాళనలు మాత్రమే. జమిలి ఎన్నికలు కాదు.

-డా॥రావెళ్ల వెంకట రామారావు, ఖమ్మం

### సురక్షితమైన నీటిని అందించాలి

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పౌష్టికాహారమైన భోజనాన్నిఅందించాలనేలక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. అలాగే విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందజేసేందుకు నాడునేడు పథకంకింద శుద్ధజలం ప్లాంట్లు ఏర్పాటుచేశారు. అవి మరమ్మతులకు గురవుతున్నాయి.

-సి. చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

### అర్బన్ నక్సలైట్ల ప్రవేశం

అడవుల్లో సంచరించే నక్సలైట్లు అంతరించి పోతుంటే జనారణ్యాలలో వారు అవతరిస్తున్నారని సాక్షాత్తూ ప్రధాన మంత్రి మోడి గారే ఈ మధ్య రహస్యాన్ని బయట పెట్టారు. వీరిని అర్బన్ నక్సలైట్లని నామకరణం కూడా చేసేసారు. వీరిపాత్ర ఎంతో ప్రజలకు కూడా తెలియ పరిస్తే బాగుంటుది. ప్రజలకు జ్ఞానోదయం కూడా కలుగుతుంది. ఈతరహా నక్సలైట్లు ప్రజలను ప్రభుత్వం మీదకు చీటికిమాటికి వెళ్లగొట్టి అరాచకం సృష్టించేటట్టు చేయాలా? వీరికి తుపాకులు, ఇతర మారణాయుధాలు సరఫరా చేస్తారా. జీవితాలు దుర్భరంగా గడుస్తున్నాయి. రోజంతా వళ్లు హూనం చేసుకుంటే తప్ప రోజు గడవడం లేదు. రోజూ వార్తలను వినేవారికి, చదివేవారికి ఈ కొత్త తత్వం బోధపడటం లేదు. ప్రశాంత జీవితం గడుపుదామనే వారి అంతరంగాల్లోకి అనవసరపు కామెంట్లు చేయవద్దు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అభివృద్ధి ప్రణాళిక అవసరం

కేంద్రం డీలిమిటేషన్ మీద చాలా తొందరలో అడుగులు తడబడకూడదు. అయితే ఒకే ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి కాముక ప్రణాళిక అమలుచేయాలి అని కేంద్రం ఉవ్విళ్లూరుతున్నట్టు ఉంది. ఇది దేశ సమగ్రాభివృద్ధికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. జానాభా అనేది దేశానికి అవసరమే కానీ అదే సర్వస్వంకాదు. మరోవైపు ఆ జానాభాను ఉపయోగించి సాధించిన సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా గణించాలి. ఎక్కువ మంది ఎంపీలు ఉన్నప్పటికీ ఉత్తరప్రదేశ్, బీహార్‌లాంటి రాష్ట్రాలు అనుసరించిన ప్రణాళికల తప్పులు తడక వల్ల అభివృద్ధిని సాధించలేకపోయాయి. అది ఆరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ఫలితం అయితే జానాభా ఆధారంగా మాత్రమే చేస్తే రాజకీయ అసమానతలకు దారితీసే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### చీటింగ్ కేసులు

గ్రామాలలో రోజురోజుకు అమాయక ప్రజలను మోసం చేసే నాయకులను పోలీసులుగుర్తించి తగిన కఠినమైనశిక్షలు విధించాలి. ఉద్యోగాలు ఇప్పిస్తామని అప్పుగా తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వడంలో చాలామంది ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బాధలుపెడుతున్నారు. బాండ్ పేపర్లురాసి ఇచ్చి కూడా మోసం చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తేపట్టించుకోవడం లేదు. వీరిపై పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలి.

-రాపాక, రవీందర్,జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మార్కెట్ మాయాజాలం నుంచి బయటపడలేమా?

*రాష్ట్రంలో సాంకేతిక విప్లవం లేదు. ఇకపోతే మధ్య తరగతి కూడా జీవన సంక్షోభంలో వుంది. భారతదేశ వ్యాప్తంగా వున్న కార్పొరేట్ విధానాలే రెండు తెలుగు రాష్ట్రాల మీద బలంగా పడిందని విశ్లేషకులు ఇలా అంటున్నారు. దేశంలోని 70శాతం సంపద అంతా కార్పొరేట్ల చేతుల్లోనే ఉంది. దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గాలంటే వ్యక్తిగత పన్నులకంటే కార్పొరేట్లు చెల్లించే పన్నులు అధికంగా ఉండాలి. కాని పన్నుల్లో కార్పొ రేట్ల భాగస్వామ్యం కేవలం 30శాతం మాత్రమే. మిగిలిన 70శాతం టాక్స్ సాధారణ, మధ్యతరగతి ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. వ్యక్తిగత పన్నుల వసూళ్ల 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్ల 7శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలే.*



డా॥కత్తి పద్మారావు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి 28.2.2025న అసెంబ్లీలో 3,22,359,33 కోట్లతో బృహత్తరమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూలధన వసూళ్లు 1,0438280 కాగా, రెవెన్యూ వసూళ్లు 2,17,976,53, రెవెన్యూ వ్యయం 2,516:5గానూ పెంచారు. రెవెన్యూ లోటును 33,185,97, ద్రవ్యలోటు 79,926,90గా ఇలా ప్రకటించారు. ఇకపోతే రాష్ట్రబడ్జెట్ రూ.3లక్షలకోట్ల మార్కును దాటడం ఇదే మొదటిసారి. రూ.48,341 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖమంత్రి కె. అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమప్రాధాన్యమిస్తూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు బడ్జెట్లో విస్తృత కసరత్తు చేశారు. వైకాపా ప్రభుత్వ అస్తవ్యస్థ ఆర్థిక విధానాల వల్ల ఏర్పడిన సవాళ్ల ఇబ్బందులు అడుగడుగునా అడ్డుతగులుతున్నా వాటిని అధిగమిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలువేశారు. ఈ కేటాయింపుల్లో బి.సీ.ల సంక్షేమానికి 23,260 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకి 13862 కోట్లు. పాఠశాల విద్యకి 31,806 కోట్లు. ఇంధనశాఖకి 13,600 కోట్లు. వ్యవసాయానికి 11,636 కోట్లు. ఆరోగ్యానికి 19,265 కోట్లు. సాంఘిక సంక్షేమానికి 10,909 కోట్లు, రవాణా శాఖకి 8,785 కోట్లు. జల వనరులకు 18,020 కోట్లు. నిజానికి ఈ అంకెలు ప్రభుత్వం ప్రకటించినవి ఎక్కువగా గాలిలో మేడలు కడుతున్నాయి. ఈ బడ్జెట్లు కార్పొరేట్ సంస్కరణలకు మాత్రం పెద్దపీట వేశారు. కూటమి వచ్చింది లగాయత స్వర్ణాంధ్ర విజన్2047ను భుజానికెత్తుకుంది. మోడీ ప్రభుత్వ వికసిత భారత్‌కు ఇది నకలు. బిజెపి ప్రవచించే వికాసం అదానీ, అంబానీలకేనన్నది బహిరంగ రహస్యం. అదే బాటన నడుస్తామని కంకణం కట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వంలో లాభపడేది కార్పొరేట్లేనని బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. విజన్ 2047 సాధనకు ఎంచుకున్న పి4తో సహా విధానాలన్నీ ప్రైవేటు కార్పొరేట్ల మేలు కోసమేనని పంటల ధరల స్థిరీకరణ నిధి రూ.300కోట్లు మాత్రమే కేటాయించి, వయబిలిటీ గ్యాప్ ఫండ్కు బడ్జెట్లో ప్రభుత్వం 2 వేల కోట్లు ప్రతిపాదించడంతోనే తెలిసిపోతుంది. బడ్జెట్ అనగానే ప్రజలు ఎంతో ఆశిస్తారు. ముఖ్యంగా స్త్రీలు వారు ఆంధ్రదేశంలో ఉచిత బస్సుసౌకర్యం కోసం ఎదురు చూస్తున్నారు. అటు తెలంగాణలోను ఇటు కర్ణాటకలోను స్త్రీలకు ఉచిత బస్సుసౌకర్యం వుంది. ఆంధ్రప్రదేశ్లో కూలీకెళ్ళే స్త్రీలు ఎంతోమంది ఆటోల్లో కుక్కబడి యాక్సిడెంట్స్‌జరిగి మరణిస్తున్నారు. ఉచిత బస్సుసౌకర్యం వుంటే ఊర్లో పనుల్లేవు కాబట్టి వారు ఇతర ఊర్లు ఎక్కువ వెళుతున్నారు. ఇక తమ పిల్లల్ని చదివించుకోవటానికి తల్లి దీవెన మీద ఎక్కువగా ఆశ కలిగి చూస్తున్నారు. అటువైపు కూడా కేటాయింపులే కాని భరోసా కనబడలేదు. ప్రభుత్వం ఎక్కువగా ఈ బడ్జెట్‌ను పూర్తిచేయడానికి పన్నులు పెంచటం మీద ఆధారపడుతుంది. ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడంలో ఎక్కువ ఆలోచిస్తుంది. ప్రజల్ని త్రాగుడులో ముంచి 27 వేల కోట్లు సంపాదిస్తున్నామని చెపుతున్నారు. దానివల్ల కుటుంబ వ్యవస్థ భగ్నమైవుంటుంది. నిజంగా గంజాయి హైస్కూల్ దశకు వెళ్లడం వేలమంది గంజాయికి బానిసలవడం సమాజాన్ని విస్తూగోలుపుతుంది. నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారు. స్త్రీలు భూమి కొనుగోలు పథకం కోసం ఎదురు చూస్తున్నారు. ఇదివరకు ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా భూమిని పంచారు. ఇప్పుడు బడ్జెట్లో ఆ కేటాయింపులే లేవు. ఇకపోతే ప్రభుత్వం 33,000 కోట్ల రెవెన్యూ లోటును 79000 కోట్ల ద్రవ్యలోటును పూడ్చుకోవడానికి రిజిస్ట్రేషన్స్ రేట్లు భారీగా పెంచేసారు. ఇకపోతే బడ్జెట్లో సామాజిక స్పృహ మానవతా స్ఫూర్తి, కరుణభావం, జీవన వ్యవస్థల



అభివృద్ధిలకు సంబంధించిన ప్రణాళిక లేదు. స్త్రీల వ్యాపారాలు పెంచుకోవాలనే దృష్టితో తినుబండారాలు, వస్త్రాలు, వస్తువులు అమ్మేవారి సంఖ్య పెరిగింది. వారికి ఇదివరకు ఆసరా వుండేది, ఇప్పుడైతే ఏమీ లేవు, స్త్రీలుకేవలం నాట్లు, కోతలు, కలుపులు, మిరపకాయలు వలపటం, పత్తి తీయడం వంటి పనుల మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. కుటీర పరిశ్రమలు లేక వస్తు సృష్టి ఆంధ్రదేశంలో తగ్గిపోయింది. పిల్లలు ఆడుకునే బొమ్మలు కూడా చైనావి కొనుక్కుంటున్నారు. రాష్ట్రంలో సాంకేతిక విప్లవం లేదు. ఇకపోతే మధ్య తరగతి కూడా జీవన సంక్షోభంలో వుంది. భారతదేశ వ్యాప్తంగా వున్న కార్పొరేట్ విధానాలే రెండు తెలుగు రాష్ట్రాల మీద బలంగా పడిందని విశ్లేషకులు ఇలా అంటున్నారు. దేశంలోని70శాతం సంపద అంతా కార్పొరేట్ల చేతుల్లోనే ఉంది. దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గాలంటే వ్యక్తిగత పన్నులకంటే కార్పొరేట్లు చెల్లించే పన్నులు అధికంగా ఉండాలి. కాని పన్నుల్లో కార్పొరేట్ల భాగస్వామ్యం కేవలం 30శాతం మాత్రమే. మిగిలిన 70శాతం టాక్స్ సాధారణ, మధ్యతరగతి ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. వ్యక్తిగత పన్నుల వసూళ్ల 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్ల 7శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అను కూల విధానాలే. ఉదాహరణకు 2019 సెప్టెంబర్‌లో కార్పొ రేట్ పన్నును 30శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. కార్పొరేట్లు తాము చట్టబద్ధంగా మినహాయింపు పొందిన పన్ను మొత్తాన్ని పెట్టుబడులు పెడతారని, ఉద్యోగాలు కల్పిస్తారని ప్రభుత్వం ఆశించింది. కాని అది జరగలేదు సరికదా వారు తమ ఖజానాలు నింపుకున్నారు. గత దశాబ్దంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం రీత్యా మధ్యతరగతి ఆదాయాలు పెరగలేదు. చౌకబారుగా ప్రభుత్వ రంగ సంస్థలను వారికి అమ్మడమో, లీజుకు ఇవ్వడమో చేశారు. అధిక ధరలతో మధ్యతరగతి, సామాన్యులు పూర్తిగా ఆర్థికంగా దివాలా తీశారు. రూ.కోటి యాభై లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు మన దేశంనుంచి ఇటీవల ఉపసంహరించుకున్నారు. గడిచిన మూడు నెలల్లో రూ.70,000 కోట్ల విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టిన కార్పొరేట్ సంపన్నులను ప్రభుత్వం ఏమీ చేయడం లేదనే ఒక అభిప్రాయం ప్రజలందరిలో నెలకొనిఉన్నది. ముఖ్యంగా వృత్తులు దెబ్బతిన్నాయి. గేదెలు మేపుకుందామంటే ఎక్కడ పచ్చిక బీళ్లు లేవు. క్షీరవిప్లవం బాగా దెబ్బతింది. స్మశానం స్థలం లేక పూడ్చిన వారిమీదే మళ్లీ పూడుస్తున్నారు. బి.సి.ల్లో చాలా కులాల్లో ఆడపిల్లల్ని ఎక్కువగా చదివించలేక బాల్య వివాహాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో తెలుగుభాషకు 10 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇంతవరకు తెలుగు అకాడమికి, సొంత ప్రెస్ లేదు, సొంత ప్రింటింగ్ లేదు. తెలుగు భాషాభివృద్ధికి కేటాయింపులు లేవు. కూరగాయలు పండించటానికి స్థలం లేక మురుగుకాలవల్లో పండిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. దానివల్ల గ్రామాల్లో పనిలేక గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. కర్నూలు జిల్లా అయితే 50శాతం ప్రజలు వలసబాట పట్టారు. భారతదేశంలోనే అనేక నదులు కూడా మూఢాచారాల వలన మురికి కూపాలు అవుతున్నాయి. కొన్ని నదుల్లోని నీళ్ళు స్నానానికే పనికిరాని పరిస్థితికి వచ్చాయి. నిజానికి ప్రకృతి వైపరీత్యం పర్యావరణ విధ్వంసం దళితుల్లో, గిరిజనుల్లో జీవన సంక్షోభానికి కారణమవుతుందని సామాజిక విశ్లేషకులు ఇలా చెపుతున్నారు. మన దేశంలో సంభవిస్తోన్న పర్యావరణ దుర్వినియోగం, ధ్వంసాన్ని అర్థం చేసుకునేందుకు నాలుగు కీలక అంశాలున్నాయి.మొదటిది పర్యావరణ వినాశనాలలో వేటికీ వాతావరణ మార్పుతో సంబంధం లేదు. అసంబద్ధంగా రూపొందించి, అమలు పరుస్తున్న ఆర్థికవిధానాల ఫలితాలే ఆ విధ్వంసాలు. అనియంత్రిత మైనింగ్ కార్యకలాపాలు, విచక్షణారహితంగా పర్యాటక కేంద్రాల పెరుగుదల, అధ్వాన్న రహదారులు తరచు కొండచరియలు విరిగి పడడానికి కారణమవుతున్నాయి. మూడోది కాలుష్యం, పర్యావరణ ధ్వంసం కారణంగా కష్టనష్టాలను ప్రధానంగా ఎదుర్కొంటున్నది పేద ప్రజలే. మొత్తం ప్రజానీకం శ్రేయస్సుకు, వ్యక్తి శ్రేయస్సుకు పార్లమెంటరీ ప్రభుత్వమే ఉత్తమమైనదని ప్రణాళిక ప్రతిపాదించింది. పాలకులకు అంబేద్కర్ పాలనా సూత్రాలే పునర్జీవన సూత్రాలు ఆ మార్గంలో నడుద్దాం.

# విద్యారంగాన్ని గాడిలో పెట్టలేరా?

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

తెలంగాణ పోరాటం ఉధృతంగా కొనసాగినప్పటినుంచి, నేటి వరకు విద్యారంగం అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకొని, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. 2014 నుంచి2024 వరకు రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 7 శాతం నుంచి 8 శాతం మధ్యలో మాత్రమే నిధుల కేటాయింపు జరుగుతుంది. ఉచిత అల్పాహారం (23లక్షల విద్యార్థులకు),మధ్యాహ్న భోజన పథకాలు, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, మౌలిక సదుపాయాల కోసం కొంత ప్రయత్నం ప్రతి సంవత్సరం జరుగుతున్నప్పటికీ కూడా, విద్యారంగంలో గుణాత్మకమైన మార్పు నేటికీ కనిపించడం లేదు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాలవరకు తీవ్రమైన అధ్యాపకుల కొరతతో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పిపోయింది. 2665 పాఠశాలలను అభివృద్ధి చేయడానికి గాను 7289.54 కోట్లు నిధులు కేటాయింపు జరిగివిద్యుత్, త్రాగునీరు మరుగుదొడ్లు లాంటివైన కొంత పురోగతి సాధించినా, వాటిని పూర్తిగా పరిష్కరించలేదు. గత రెండు దశాబ్దాలుగా రకరకాల కారణాలు, సమస్యలతో విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడంతో విద్యార్థులభవిష్యత్తు చీకటిమయం అయిపోతుంది. విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల నియామకాల కోసం ఉమ్మడి బోర్డును ప్రకటించి ఖాళీలను భర్తీ చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించి, దానిని పూర్తి చేయక వెళ్లిపోయింది. నేటి అధికారులున్న ప్రభుత్వం ఆ దిశగానే ఆలోచనలు చేస్తున్నట్టు అనిపించినా, ఆచరణలో ఆమడ దూరంలో ఉండటం విచారకరం. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్‌లో తెలంగాణ విద్యా కమిషన్ రెండేళ్ల కాలానికి ఏర్పాటు చేయడం జరిగింది. విద్యారంగం లో సంస్కరణలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కమి షన్ పనిచేస్తుందని పేర్కొన్నప్పటికీ, నేటికీ ఆ కమిషన్కు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కానీ, పూర్తిస్థాయి అధికా రులు కానీ లేకపోవడంతో ఆశించిన




మేరకు పురోగతి సాధించలేదు. తెలంగాణ రాష్ట్రఅభివృద్ధిలో మానవ వనరులపాత్ర చాలా కీలకమైనది. రాబోతున్న ఆర్థిక సంవత్సర బడ్జెట్లో విద్యా కమిషన్‌కి భారీగా నిధులు సమకూర్చి, అధ్యాపకుల నియామకాల బాధ్యతను కూడా విద్యాకమిషన్‌కి అప్పగించి, గుణాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలు కనీసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రీయ విద్యాలయాలు (కె.వి), నవోదయ పాఠశాలలతో పోటీపడే విధంగా సమూల మార్పులు చేయవలసిన అవసరంఉంది. అదే విధంగా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఐఐటీలు, ఐఎం సెంట్రల్ యూనివర్సిటీలతో పోటీపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో సరికొత్త కోర్సులతో పాటు, ఖాళీగా ఉన్న అధ్యాపకుల ఉపాధ్యాయేతర సిబ్బందిని తక్షణంపూర్తి చేయాల్సిన బాధ్యత ఉంది. దాదాపుగా రెండు సంవత్సరాలుగా కనీస నిధులకు నోచుకోని ఈ రంగానికి, పెద్ద ఎత్తున నిధులను సమకూర్చి రాష్ట్రయువత భవిష్యత్తును కాపాడడమే కాకుండా, ఆర్థిక అభివృద్ధిలో దేశంలోనే ముందు వరుసలో ఉండడానికి కృషి చేయాలి. కాబట్టి ఇప్పటికే డిగ్రీలు పొందినటువంటి విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం కోసం స్కిల్ యూనివర్సిటీకి నిధులతోపాటు అవసరమైన సిబ్బందిని ఏర్పాటుచేసి శిక్షణ కార్యక్రమాలను వేగంగా అమలు చేయాల్సిన తక్షణ అవసరం కూడాఉంది. హైదరాబాదు నగరంలో అమీర్పేట్‌కి అమీర్పేట్ యూనివర్సిటీగా పేరు ఉంది. ఎందుకంటే అక్కడ ఎంతోమంది సాఫ్ట్‌వేరు కోర్సులను మార్కెట్ కనుగుణంగా నేర్చుకొని దేశంలోనే కాదు వివిధ దేశాల్లో ఉపాధి పొందడం జరిగింది. అక్కడికెళ్లి హాస్టల్లో ఉండి, కోచింగ్ ఫీజుకట్టలేని పేద మధ్యతరగతి ప్రజలందరికీ కూడా స్కిల్ యూనివర్సిటీ ప్రత్యామ్నాయంగా ఎదిగి, నిరుద్యోగ యువకులందరికికూడా మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించాల్సినటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం పైనఉంది. కాబట్టి రాబోయే బడ్జెట్లో నైనా విద్యారంగానికి 15శాతం నిధులనుకేటాయించి, విద్యా కమిషన్లను మరింత బలోపేతం చేసి, విద్యావ్యవస్థను గాడిలో పెట్టాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

# పరువు హత్యల కట్టడికి సంస్కరణలు అవసరం

కిరణ్ ఫిషర్

ప్రపంచ దేశాలలో మన భారత దేశం విభిన్నంగా ఉంటుంది. ఇక్కడ వివిధ రకాల కులాలు, మతాలు, వర్ణాలు ఉంటాయి. అయితే భారత దేశంలో అనాదిగా ఒక పెద్ద కులం ఇంకో కులాన్ని తక్కువగా చూడటం మనం చూస్తుంటాము, అది అందరికీ తెలిసిన విషయమే! అయితే గత ఆరేళ్ల క్రితం పరువు హత్యపేరుతో ప్రణయ్ అనే అబ్బాయి ఒక ఎక్కువ కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్న కారణంగా అమ్మాయి వాళ్ల తండ్రి జీర్ణించుకోలేకపోయాడు, సూపరి ఇచ్చి మరీ వేరే రాష్ట్రం నుంచి మనుషులను తీసుకువచ్చి చంపించాడు. ఈ నెల10 తారీఖున నల్గొండ జిల్లా కోర్టు వాళ్లకు శిక్షలు విధించడం జరిగింది. ఈ తీర్పులో బాధితులకు న్యాయం జరిగినట్టే అని సమాజం భావిస్తుంది! అసలు శిక్షలు విధిస్తే న్యాయం అందుతుందా! సమాజంలో దీని ద్వారా మార్పు వస్తుందా! పరువు హత్య సమాజంలో సామాజిక రుగ్మతగా చెప్పవచ్చు. ఇది ఒక కుటుంబంలో వ్యక్తి, ఆ కుటుంబ సభ్యులకు మచ్చ తెచ్చిన, పరువు పోగొట్టిన వాళ్ల బంధువులు గాని, కుటుంబ సభ్యులు కానివారిని చంపిచడం కానీ చంపడం కానీ చేసినట్లయితే అది పరువు హత్యగా చెప్పవచ్చు. ఇది ఎన్నో ఏళ్లుగా మన దేశంలో కొనసాగుతుంది. ఇది సామాజిక, మత, కుల, వారి కుటుంబ పరువులపై ఆధారపడి ఉన్నది, నేటికీ హత్యలు జరుగుతూనే ఉన్నాయి. పరువు హత్యలు ముఖ్యంగా కులాంతర పెళ్ళిళ్ల, అక్రమ సంబంధాలు వంటి వల్లనే జరుగుతున్నాయి. దేశంలో నేషనల్ క్రైమ్ బ్యూరో డేటా ప్రకారం 2019 - 2020లో 25 హత్యలు, 2021 లో 33 హత్యలు నమోదు అయ్యాయి. ఇంకా వెలుగులోకి రానివి చాలనేఉన్నాయి. వాస్తవానికి పరువు హత్యలు జరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అందులో ఒకటి కుల వ్యవస. మన దేశంలో ఎన్నో కులాలు దొంతరులుగా ఉన్నాయి. ఒక కులం ఇంకో కులానికి చెందినవారితో పెళ్లిళ్ల చేయరు. వారి వారి కులాలలో మాత్రమే పెళ్లిళ్ల చేసుకోవడం జరుగుతుంది. అయితే మారుతున్న కాలానికి ఎంతో మంది కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. దాని ద్వారా కూడా హత్యలు జరుగుతూనే ఉన్నాయి. నిజానికి నేటికీ అమ్మాయిల ఒప్పందం లేకుండా ఆమె హక్కును లెక్క చేయకుండా వాళ్ల కుటుంబ సభ్యుల పరువుపైనే ఇంకా పెళ్లిళ్లజరుగుతున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నిజానికి కొన్ని డామినెంట్ కులాలు కింది కులాల వాళ్ళు పెద్ద కులం వాళ్ళని పెళ్లి చేసుకుంటే అది జీర్ణించుకోలేక కొన్ని రకాల నేరాలు చేయ



డం మనం చూస్తున్నాము. అందులో చంపే వరకు అయిన వెనుకకు వెళ్లే ప్రసక్తే లేకుండా ఉంటారు. అంటే వాళ్ళ కుల నియమాలకు భంగం వాటిల్లటం ద్వారా ఇలా జరుగుతున్నాయి. ఉదాహరణకు నార్త్ ఇండియాలో జరిగే "కాప్ పంచాయతీ"లుగా చెప్పవచ్చు. సోషల్ స్టేటస్ కూడా ఒక కారణంగా ఉంది. పరువు హత్యను మర్డర్‌గా పరిగణించడం జరుగుతుంది. సెక్షన్ 299, 304 ఇండియన్ పీనల్ కోడ్ (ఇప్పుడు బిఎన్ఎస్ సెక్షన్ 100, 101,103,104,106) వివరించడం జరుగుతుంది. ఐపిసి 307 కూడా అటెమ్ట్ మర్డర్ కూడా 10 ఏళ్ల వరకు శిక్ష విధించడం జరుగుతున్నది. ఐపీసీ 34,35 కూడా వివరించడం జరిగింది. అయితే లా కమిషను 242 (2012) రిపోర్ట్ కూడా పూర్తిగా చెప్పింది. లతా సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ 2006 కేసులోపరువు హత్యలపై సుప్రీం కోర్టు పూర్తి స్థాయిలో ఖండించింది. కులాంతర వివాహం చేసుకున్నవారికి పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలి అని, పెళ్లి చేసుకున్న వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్రమైన శిక్షలు ఉంటాయని చెప్పింది. మరో కేసులోకూడా స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ కృష్ణ మాస్టర్ కేసు 2010లో కూడా పరువు హత్యలు చేసిన వారికి జీవిత ఖైదు విధించడం జరిగింది. శక్తి వాహిని కేసు 2018లో సుప్రీం కోర్టు తేల్చి చెప్పేసింది పరువు హత్యలు ప్రాథమిక హక్కులను భంగం కలిగిస్తుందని, వీటిపై బలమైన శిక్షలుఅమలు చేయాలని చెప్పింది. ఇందుకు ముందుగా సమాజంమారాలి. కులం, మతం, ప్రాంతం, లింగం, అసమానతలపై ఇతరులను దూషించడం వంటివి చేయకూడదు. సమాజంలో రోజురోజు మారుతున్న కాలానికి ఇంకా కులం ఆచారం పరువు వంటివి పట్టుకొని వేలాడొద్దు. చట్టం ముందు అందరూ సమానులే అనే భావన రావాలి. మనిషికి విలువ ఉండాలి. పరువు హత్యల వల్ల రెండు కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉంటాయి. దాని ద్వారా కుటుంబ సభ్యులు ఎంతో మానసిక వేదనకు గురి అవుతారు. సమాజంలో సామాజిక మార్పు అవసరం. అదేవిధంగా చట్టాలు కూడా బలంగా చేయాలి. శిక్షలు వెంటనే విధించాలి. ముందస్తుగా కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ ప్రభుత్వం కల్పించాలి. జీవించే హక్కుకు భంగం కలగకుండా చూడాలి. గొప్పగొప్ప వాళ్ల పరువు హత్యలకు పాల్పడితే రాజకీయంగా వారిని పోటీచేసే అర్హత నుండి తీసేయాలి. కులం ఆధారంగా ఉన్నచట్టాలను ఇంకా కఠినతరం చేయాలి. చట్టాలను కూడా నిర్వీర్యం చేయకుండా,దానిని మంచికేవాడాలి. ప్రత్యేక వివాహ చట్టం 1954 రిజిస్ట్రేషన్ కూడా ఒక నెల నుండి ఒక వారానికి తగ్గించేవిధంగా సంస్కరణచేయాలి. అదేవిధంగా పెళ్లిచేసుకున్న వారికి పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలి. అటు ప్రభుత్వం ఇటు సమాజం పరువు హత్యను ఖండించాలి. మెరుగైన సమాజం కోసం వెతకాలి!

# విద్యార్థుల ఫీజు బకాయిలపై ఒత్తిడి చేయొద్దు: మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కొన్ని కళాశాలలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నట్టు "ఎక్స్" వేదిక లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ వి ష య ా న్ని వ ట్ట బ ్ర ద ు ల ఎమ్మెల్సీలు తన దృష్టికి తీసుకొచ్చారని వె ల్ల డి ం చా ర ు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూ.788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించామని లోకేశ్ గుర్తు చేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో తాను జరిపిన చర్చల్లో భాగంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెట్టిన రూ.4,271 కోట్ల బకాయిలు కూడా విడతల వారీగా చెల్లిస్తామని చెప్పినట్టు తెలిపారు. తన ప్రతిపాదనకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కూడా అంగీకరించాయని లోకేశ్ గుర్తు చేశారు. గత ప్రభుత్వ విధానాన్ని మార్చి ఇప్పుడు ఫీజులు నేరుగా కళాశాలలకే చెల్లిస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిన ఫీజు బకాయిలు అతి త్వరలోనే చెల్లిస్తామన్నారు. ఒకవేళ ఏదైనా కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తల్లిదండ్రులు, విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని తేల్చిచెప్పారు. ఒక వేళ ఏదైనా కళాశాల యాజమాన్యం విద్యార్థుల పై ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు నేరుగా నా దృష్టికి తీసుకురండి. ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. తల్లితండ్రులు, విద్యార్థుల పై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు.



సభలో మాట్లాడుతున్న కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

# ఉక్కు రంగంలో స్థిరమైన అభివృద్ధికి ప్రణాళికలు

## కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో బుధవారం నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన.అభివృద్ధి స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్‌పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్ ను కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందని అన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి , స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్ పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోదీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని పేర్కొన్నారు. 2020 21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ వృద్ధి బిదీశి వృద్ధిని అధిగమించిందని, ఇది ఆర్థిక అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు.స్టీల్ రంగ వృద్ధిలో స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఎస్ఆర్టీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తున్నట్టు, నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్ అండ్ డి పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు.

పరిశ్రమ నాయకులు, విద్యా నిపుణులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, స్టార్టప్‌లు వంటి వాటాదారులంతా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్టీల్ పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్, విద్యారంగం ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా పార్టీ వెంటే ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## వైఎస్సార్సీ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ సిఎం జగన్



వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న జగన్

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బ ా వో ద్వే గా ని కి గురయ్యారు. ఇన్నేళ్ల ప్రయాణంలో తన వెంట నడిచిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఓ సందేశం విడుదల చేశారాయన . నాన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాటి నుంచి నేటి వరకూ తమ భుజస్కందాలపై మోస్తున్న కార్యకర్తలు , అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. నా ఒక్కడితో మొదలై ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ప్రజల ఆశీస్సులతో శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సుదీర్ఘ కాలంలో పార్టీ నిరంతర ప్రజలతోనే ఉంది. ప్రజల కోసం పనిచేస్తూనే ఉంది. అధికారంలో ఉన్న ఆ ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధిని అందించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధించడం దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్గఆ నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. విలువలకు విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిన పార్టీ పట్ల నా పట్ల నమ్మకంతో విశ్వాసంతో నాతో నడుస్తున్న పార్టీ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు అంటూ ఇవాళ పార్టీ కేంద్రకార్యాలయంలో జరిగిన వేడుకల చిత్రాలను షేర్ చేశారాయన.

# మానసిక ఒత్తిడిని తగ్గించే 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'

**గుంతకల్లు రైల్వే,మార్చి 12,ప్రభాతవార్త** ప్రస్తుత స్పీడ్ యుగంలో ప్రజల్లో ప్రశాంతత కరువై ఆనందానికి నోచుకోలేక హృద్రోగ వ్యాధుల బారిన పడుతున్నారని వక్తలు పేర్కొన్నారు. ఆద్యాత్మిక గురువు రవి శంకర్ మానవ జీవన విధానం, శైలీ, అంశాలను పరిగణనలోకి తీసుకుని 1981లో స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమం ద్వారా రైల్వే కార్మికులలో ప్రశాంతతను నెలకొల్పుకునేందుకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయన మార్గ దర్శకత్వంలో బుధవారం స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కాలానుగుణంగా వ్యవస్థలో వస్తున్న పరిణామాల వల్ల సగటు మనిషికి ప్రశాంతతా కరువైందన్నారు. తద్వారా స్ట్రెస్‌కు గురై మానసికంగా ప్రశాంతత కోల్పోయి మెదడు,గుండెలపై ఒత్తిడి పెరిగి అనారోగ్యాలకు కారణమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ క్యాప్రిల్ అరోరా, స్వచ్ఛంధ సేవ సంస్థ ప్రతినిధి మమత, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు, డ్వాక్రా మహిళలకు సబ్సిడీపై నాణ్యమైన నూలు

## - మంత్రి సవిత

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత కార్మికులతో పాటు డ్వాక్రా సంఘాల్లో ఉండే చేనేత వృత్తిలో ఉండే మహిళలకు నాణ్యమైన నూలును 15 శాతం సబ్సిడీతో ఇస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. బుధవారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నపై మంత్రి స్పందించారు. ముడి సరుకు సరఫరా పథకం కింద చేనేత కార్మికులకు, డ్వాక్రా చేనేత మహిళలకు 15 శాతం సబ్సిడీపై నాణ్యమైన నూలు అందజేస్తున్నామన్నారు. నూలుపై సబ్సిడీతో పాటు రవాణాపై ఒకటి నుంచి 10 శాతం రవాణా సబ్సిడీ కూడా అందజేస్తున్నామన్నారు. జ్యూట్/కాయర్ నూలుపై 10 శాతం, పట్టు నూలుపై ఒక శాతం, సాధారణ అమ్మకాలపై 2.5 శాతం రవాణా సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పథకం కింద చేనేత, డ్వాకా మహిళలతో పాటు సహకార సంఘాలు, సంయుక్త బాధ్యతా గ్రూపుల సభ్యులతో పాటు వ్యాపారులకు కూడా ఈ సబ్సిడీ అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రవాణా రాయితీ కుడా 1నుంచి 10 శాతం అందజేస్తున్నాం, జ్యూట్/కాయర్ నూలుపై 10 శాతం, పట్టు నూలుపై ఒక శాతం, సాధారణ అమ్మకాలపై 2.5 శాతం మేర రవాణా సబ్సిడీ ఇస్తున్నాం నేత సహకార సంఘాలు, వ్యాపారులకు సబ్సిడీ అందజేస్తున్నా మన్నారు.

# భూ రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు లేవు

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కసరత్తు చేస్తున్నాం: మంత్రి అనగాని

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆదేశాలతో కసరత్తు చేస్తున్నామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేసారు. పాత్రికేయులకు ఇళ్ళ పటాలు ఇచ్చే అంశంపై ఇచ్చిన మాటలకు సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు,ఆదేశాలను కుడా పరిగణనలోకి తీసుకుని ఆమోద్యయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆలోచన చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశంపై అసెంబ్లీలో పలువురు శాసనసభ్యులు ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రశ్నలు అడిగిన కొణతాల, కాలవ శ్రీనివాసులు కొణతాల, కాలవ శ్రీనివాసుల ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి అనగాని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది రేషన్‌కార్డు ఉన్న చోటే స్థలం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం ఇళ్ల స్థలాల కేటాయింపుపై క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తోంది ఇళ్ల స్థలాల కేటాయింపుపై కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదనలు చేస్తోంది జర్నలిస్టులకు తక్కువ ధరకే స్థలాలు ఇవ్వడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది .ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆదేశాలతో ఈ విషయంలో అధ్యయనం చేస్తున్నామన్నారు.చేస్తున్నాం గత ప్రభుత్వం జర్నలిస్టులను కూడా మోసం చేసింది ఇళ్ల పట్టాలు ఇస్తామంటూ గత ప్రభుత్వం మోసం చేసింది జర్నలిస్టులపై భారం మోపేలా ఇళ్ల పట్టాల జీవోను ఇచ్చిందన్నారు. అది కుడా కార్యచరణకు నోచుకొని స్థితిలో ఉందన్నారు. రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్క రించాం జాయింట్ ఎల్పీఎమ్ ల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు ప్రస్తుతం భూముల రిజిస్ట్రేషన్లకు ఎటువంటి ఇబ్బం దుల్లేవని మరో ప్రశ్నకు అనగాని సత్యప్రసాద్ బదులు ఇచ్చారు. గత ప్రభుత్వ కాలంలో జరిపిన రీ సర్వేలో తలెత్తిన సమస్యలను దాదాపు 98 శాతం పైగా పరిష్కరించామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు భూములు మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, గత ప్రభుత్వం శాస్త్రీయంగా రీ సర్వే ప్రాజెక్ట్ ను అమలు చేయకపోవడం వలనే ఈ సమస్యలు తలెత్తాయని చెప్పారు. మంగళవారం శాసనసభలో రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమా ధాన మిచ్చారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో స మ స్య ల ఉత్పన్నమయ్యాయని చెప్పారు. ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్ గా సబ్ డివిజన్ చేసేంత వరకు వారు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 01.01.2025 నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.



# రెండు ప్రైవేటు బస్సులు ఢీ

## ఒకరు మృతి, 40 మందికి పైగా గాయాలు

**మదనపల్లి క్రైమ్, మార్చి 12 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక రాయల్పాడు వద్ద రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని, ఒకరు మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 40 మందికి పైగా గాయపడ్డారు. సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కండక్టర్ గంగాధర అలియాస్ బాబు (35) మృతి చెందాడు. ప్రమాదముకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏఆర్ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు బెంగళూరు నుంచి నంద్యాలకు వెళ్తుండగా, సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కడప నుంచి బెంగళూరుకు వెళ్తోంది. ఈ రెండు బస్సులు మదనపల్లి సమీపంలోని రాయల్పాడు వద్ద బుధవారం తెల్లవారుజామున ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సువర్ణముఖి ట్రావెల్స్ కండక్టర్ గంగాధర్ మృతిచెందగా, రెండు బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు 40 మంది వరకు గాయపడ్డారు. వీరిలో ఏడు మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయ పడిన తరలించారు కోలారు, శ్రీనివాసపురం, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తర లించి చికిత్సలు చేయిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న రాయల్పాడు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్షత గాత్రులను 108 వాహనాల్లో వివిధ ఆసుపత్రులకు తరలింపు చేసి, మృతదేహాన్ని శ్రీనివాసపురంకు తరలించారు. ప్రమాదము సంబంధించి రాయల్పాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



చనిపోయిన బస్సు కండక్టర్ గంగాధర్ ( ఫైల్ ఫోటో )

# జలవనరుల శాఖలో అద్భుత ఫలితాలు

## మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కారు ఉండడంవల్ల అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కేంద్ర ప్రభుత్వానికి, నిధుల సాధనకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు రూ. 5052 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు వచ్చినట్లు చెప్పారు. నిధులు సకాలంలో రావడం కేంద్రం పెద్ద మనసుతో సహకరించటం వల్ల పట్టాలు తప్పిన పోలవరం పనులు నేడు పరుగులు పెడుతున్నాయి అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులకు టైం షెడ్యూల్ నిర్ణయించుకుని నిర్మాణ సంస్థలైన మేఘా ఇంజనీరింగ్, బావర్, అఫ్రి లతో సమన్వయం చేసుకుంటూ శరవేగంతో చేస్తున్నట్లు చెప్పారు. అలాగే అంతర్జాతీయ నిపుణులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, అధికారులు, కేంద్ర జలశక్తి సంఘ ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలతో పనులు షెడ్యూల్ టైం లో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనుల ప్రగతిని సందర్శించి సంతృప్తి చెందిన తర్వాతే అడ్వాన్స్ నిధులు ఇవ్వడం ఆనందదాయకమన్నారు. 2014 19 కాలంలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేసి, అప్ప చెబితే, జగన్ ధ్వంసరచనకు పూనుకొని, ఎక్కడ పనులు అక్కడే వదిలేసి డయాఫ్రం వాల్ ధ్వంశానికి కారకుడు అయ్యాడు అన్నారు. ఇదే, గత టిడిపి ప్రభుత్వ కాలంలో చేసిన పనులు తాలూకు, రియంబర్స్మెంట్ నిధులు జగన్ హయాంలో వస్తే, ఆ నిధులు కూడా ప్రాజెక్టుకి ఖర్చు పెట్టకుండా దారి మళ్లించాడని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. డయాఫ్రమ్ వాల్ పనులకు ప్రస్తుతం రెండు కట్టర్లను ఉపయోగిస్తున్నాం అని, ఇప్పటి వరకు 136 మీటర్ల పొడవున, 6700 చదరపు మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని స్పష్టం చేశారు. ఏప్రిల్ మొదటి వారం నుండి, మూడో కట్టర్ కూడా అందుబాటులకి వస్తుందని తెలిపారు. ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేయడానికి, బట్రస్ డ్యాం ఇప్పటికే మొదలై శరవేగంగా జరుగుతున్నాయని, వీటితో పాటు క్లే రీచ్ లో డివాల్ నిర్మాణానికి సంబందించి, వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. ఈ ఏడాది డిసెంబరుకి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని, డివాల్ కి సమాంతరంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం, తదితర ప్రాజెక్టు పనులు చేస్తూ, 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల పునరుద్ఘాటించారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్భాగమైన నిర్వాసితుల బాధలను తీర్చడానికి ఏడేళ్ళ తరువాత, నేరుగా 990 కోట్ల రూపాయలను, చంద్రబాబు వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే నిర్వాసితులు ఈ ఏడాది సంక్రాంతిని ఘనంగా జరుపుకున్నట్లు ఆయన వివరించారు.

# ఫీజుపోరు అని పేరుపెట్టి.. యువత పోరుగా మార్చారు

## - మంత్రి లోకేష్ ధ్వజం

**సచివాలయం,మార్చి 12,ప్రభాతవార్త :** వైసీపీనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి,... ఇప్పుడు వారే ధర్నాలు చేస్తున్నారని విద్య,ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. శాసనమండలిలో ఉద్యోగాల కల్పన,నిరుద్యోగ భృతి,ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపుల అంశంపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు.మండలి చైర న్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు.దీంతో వైసీపీ సభ్యులు ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నారు.దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ అన్ని విషయాలపై చర్చకు సిద్ధం,ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, ఉద్యోగాలు,ఉపాది కల్పన పైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.గత ప్రభుత్వ బకాయిలపై చర్చకు సిద్దంగా ఉన్నాం,ఫీజు పోరు అని పేరు పెట్టి,యువత పోరుగా పేరు మార్చడం వింతగా ఉంది.బయట నవ్వుకుంటున్నారు. ఏ విషయంపై పోరాడుతున్నారో వైసీపీకి స్పష్టత లేదు.ఒక పెద్దాయన నాతో చెప్పాడు.

,ఓ వ్యక్తిని హిందూపూర్ కోర్టుకు తీసుకెళ్ళాగా జడ్జిముందు బోరున ఏడ్చాడు.నాకు తల్లి దండ్రులు లేరు,నాకు అన్యాయం జరుగుతోంది, నన్ను క్షమించండి అని వేడుకున్నాడు, ఎందుకు అమాయకుడిని తీసుకొచ్చి ఇబ్బందులు పెడుతున్నారని జడ్జి పోలీసులను అడిగారు. అప్పుడు తల్లిదండ్రులను చంపింది ఇతనే అని పోలీసులు చెబుతారు.జగన్‌రెడ్డి తీరు కూడా ఇదేవిధంగా ఉంది,.

# నూతన బైపాస్ రైలు మార్గాన్ని తనిఖీ చేసిన భద్రతా కమీషనర్



**గుంతకల్లు రైల్వే,మార్చి 12,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా, రైళ్ల నిర్వహణ సజావుగా సాగేందుకు కొత్తగా నిర్మించిన బైపాస్ రైలు మార్గాన్ని రైల్వే భద్రతా కమీషనర్ మాధవి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉత్తర-దక్షిణ రాష్ట్రాల మధ్య గుంతకల్లు రైల్వే డివిజన్ మీదుగా నిత్యం రద్దీగా ఉండే ఈ రైలు మార్గంలో బైపాస్ రైలు మార్గం నిర్మాణ అవశ్యకతను గుర్తించిన రైల్వే శాఖ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోని నూళేహల్లి(పశ్చిమ)-గుంతకల్లు డివిజన్‌లోని నాల్వార్(ఉత్తర)ల మధ్య 12కి.మీల నూతన బైపాస్ రైలు మార్గాన్ని విద్యుదీకరణతో సహా ఏర్పాటు చేసింది. ఈ మార్గాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన సికింద్రాబాద్ సర్కిల్ భద్రతా కమిషనర్ మాధవి,ఆర్ఎంలు చంద్రశేఖర్ గుప్తా, భరేష్ కుమార్,భద్రతా కమీషన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,రైల్వేకు చెందిన ఆయా కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన అప్ అండ్ డౌన్ బైపాస్ రైలు మార్గాలను బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.

రైలు మార్గం సామర్థ్యం,పటిష్టతలను నిర్ధారించేందుకు ప్రత్యేక యాంత్రిక పరికరాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐదు మోటర్ ట్రాలీలలో తనిఖీలు నిర్వహించారు. లైట్ రన్‌లను గంటకు 120కి.మీల వేగంతో వేగ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు,సికింద్రాబాద్ డివిజన్‌లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జీవితమంటేనే కుట్రలు, హత్య రాజకీయాలు: నందమూరి లక్ష్మీ పార్వతి

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి. అలాగే చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలు, హత్యా రాజకీయాలో అని ఆరోపించారు. పోలీసుల మీద దాడులు చేయించిన వ్యక్తి చంద్రబాబు అనిఅన్నారు. పరిపాలన చేయటం చేతగాని అసమర్థుడు చంద్రబాబు అంటూ ఘాటు విమర్శలు చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ కుట్రలు కుతంత్రాలకు ప్రతిబింబంచంద్రబాబు తన చేతికి మట్టి అంటకుండా పని కానిచ్చే వ్యక్తి చంద్రబాబు. తన రాజకీయ జీవితం అంతా కుట్రలు, హత్యా రాజకీయాలే. అసెంబ్లీలో పచ్చి బూతులు మాట్లాడుతూ బయట మాత్రం సుద్దులు చెప్తున్నారు. వైఎస్ జగన్ ఆయన కుటుంబ సభ్యుల మీద పచ్చిగా మాట్లాడుతున్నారు. మరి వారి మీద కేసులు, శిక్షలు ఎందుకు విధించడం లేదు. వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఆ పథకాలకు పేరు పెడితే తప్పు పడుతున్నారు. మరి చంద్రబాబు హయాంలో ప్రతి చెట్టు, పుట్టకు పచ్చ రంగులు వేయలేదా? చంద్రన్న తోఫా పేరుతో సంచుల మీద కూడా చంద్రబాబు ఫోటోలు వేయలేదా? రాజకీయ కక్షతోనే ఎన్టీఆర్‌ని పదవి నుంచి దించేశారు. నన్ను రోడ్డు మీద పడేశారు.

# కౌన్సిల్‌లో మార్షల్స్‌పై బొత్స ఆగ్రహం

## దుష్ట సంస్కృతి అంటూ వ్యాఖ్య

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనమండలిలో మార్షల్స్ ఏర్పాటుపై శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది దుష్ట సంస్కృతిద అని బొత్స పేర్కొన్నారు. ఇది పెద్దల సభఅని ఇలా చేయడం సబబు కాని ఛైర్మన్ బదులిచ్చారు. మీ సీట్లులో ఉండి నిరసన తెలుపుకోవచ్చని ఛైర్మన్ సూచించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాసనమండలి నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బయటకు వెళ్లిపోయారు. విపక్ష నేత బొత్స సత్యనారా యణ మాట్లాడుతూ బాబు షూరిటీతో ప్రజలను మోసం చేశారు. ప్రభుత్వం వచ్చిన మరునాటి నుంచే నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశారు. ఇవాళ మేము సభలో ఇదే అంశంపై ప్రశ్నించాం. మేము ప్రశ్నించటం తప్పు అన్నట్లుగా మార్షల్స్‌ను సభలో ఇదే అంశంపై ప్రశ్నించాం. మేము ప్రశ్నించటం తప్పు అన్నట్లుగా మార్షల్స్‌ను సభల మోహరించారు. వారి వైఖరికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చాం. ఏమైనా అడిగితే గత ప్రభుత్వ బకాయిలు అంటారు. డిసెంబర్ వరకు బకాయిలు మొత్తం ఇచ్చాం. ఆ తరువాత ఎన్నికల రావటంతో పెండింగ్ పడ్డాయి. ఏదైనా అడిగితే వచ్చే నెల వచ్చే నెల అంటారు. ఈ ప్రభుత్వం మాటలు తప్ప ఏమీ చేయటం లేదు అని అన్నారు. సామాన్యుల కోసం రైతుల కోసం , రైతు కూలీల కోసం మేం మాట్లాడితే మార్షల్స్ మాపై దాడికి ప్రయత్నిస్తారా?


ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పాలకొల్లు బ్రాంచ్, డి.నెం. 14-4-26, ఎమ్‌జి రోడ్డు, పాలకొల్లు. ఫోన్: 08814-222112

**బంగారు నగల వేలం ప్రకటన**

| ఖాతా సంఖ్య | ఋణగ్రహీత పేరు | స్థూల బరువు | బకాయి (రూ.లలో) |
|---|---|---|---|
| 260203214002854 | కూర్మ సత్యనారాయణ మూర్తి | 53.00 గ్రా. | 2,08,446.90 + వడ్డీ, ఖర్చులు |
| 260203246000042 | గవర శ్రీ లక్ష్మి | 104.00 గ్రా. | 4,72,928.13 + వడ్డీ, ఖర్చులు |

తేది.13.03.2025, ప్రదేశం:పాలకొల్లు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఇద్దరు వైద్యుల సారథ్యంలో వైఎన్ కళాశాల

## వై ఎన్ ఉపాధ్యక్షులుగా డా.చినిమిల్లి - కరస్పాండెంట్ గా రామ సతీష్







**ప్రభాతవార్త నరసాపురం :** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల కి గత నలభై రెండు సంవత్సరాలుగా సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గా సేవలందించిన డా. చినిమిల్లి సత్యనారాయణ రావు ఆ పదవి నుండి కళాశాల ఉపాధ్యక్షులుగా, ప్రస్తుతం జాయింట్ సెక్రెటరీ గా ఉన్న డా. అందే రామ సతీష్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గా, అదేవిధంగా గవర్నింగ్ బాడీ సభ్యుడు మరియు జాయింట్ సెక్రెటరీ గా యర్రమిల్లి శివ సుబ్రహ్మణ్యం పదవులను చేపట్టారు. బుధవారం ఈ మేరకు ప్రమాణ స్వీకారం జరిపారు ఇంతకు ముందు చేసిన ఉపాధ్యక్షులు పొన్నపల్లి శ్రీ రామారావు ఆ పదవికి రాజీనామా చేయడంతో ఈ మార్పులు జరిగాయని నేడు ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన డా. చినిమిల్లి సత్యనారాయణ రావు తెలిపారు. వీరిని కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు, జనరల్ బాడీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. స్థానిక జనసేన నాయకులు వ స్నెం రెడ్డి శ్రీనివాస్ గుగ్గిలపు మురళి దాసరి శ్రీనివాస్ కావలి నాని కోటిపల్లి సురేష్ తమ్మిశెట్టి బాబ్జి కళాశాల పాలకవర్గ సభ్యులు ప్రిన్సిపాల్ కనకారావు నిమ్మల చింతారావు తదితరులు పూలమాలలతో సత్కరించారు.

# ఉక్కు పరిశ్రమ రంగంలో స్థిరమైన అభివృద్ధికి ప్రణాళికలు



భీమవరం మార్చి 12 ప్రభాతవార్త ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో బుధవారం నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి, స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ (SteelCollab) ప్లాట్ ఫారమ్ ను కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందని అన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్అండ్ డి), స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ (స్టీల్కల్లబ్) ప్లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోదీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని పేర్కొన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ వృద్ధి జీడీపీ వృద్ధి ని అధిగమించిందని, ఇది ఆర్థిక అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు.స్టీల్ రంగ వృద్ధిలో స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఎస్ఆర్టీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తున్నట్టు, నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్ అండ్ డి పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. పరిశ్రమ నాయకులు, విద్యా నిపుణులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, స్టార్టప్‌లు వంటి వాటాదారులంతా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్టీల్ పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్, విద్యారంగం ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ పై సంగ్రామ శంఖారావం

## - సీఎం చంద్రబాబు తో ప్లాస్టిక్ నిషేధానికి ముందడుగు
## - సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ నాగరాణి





**తణుకు: ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో విస్తృత ఏర్పాట్లుకు పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15వ తేదీన తణుకు రానున్న సందర్భంగా హెలి ప్యాడ్, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు, జిల్లా అధికారులు సమావేశం కొరకు హాల్స్, ప్రజా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, ఉమెన్స్ కాలేజీ వద్ద కూరగాయలు మార్కెట్ ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. మార్చి 15 మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లొగన్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్ లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక, స్టాల్స్ ప్రదర్శన, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఉమెన్స్ కాలేజ్ వద్ద కూరగాయలు మార్కెట్ ను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలలో అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెలిప్యాడ్, బారికేడింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



ఏలూరు, మార్చి, 12: రాష్ట్ర వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రివర్యులు శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు ని విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్.
ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిలో తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని జడ్పీ చైర్ పర్సన్ శ్రీ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుని కోరారు
ప్రభాతవార్త ఏలూరు

# చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

## ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ - తణుకులో ఈనెల 15న చంద్రబాబు పర్యటన



**తణుకు, మార్చి 12(ప్రభాత వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 15న తణుకు రానున్నారు. ఈ మూడో శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లోగన్‌తో నిర్వహించనున్న నేపథ్యంలో తణుకులో జరిగే బహిరంగ సమావేశంతోపాటు పార్టీ ప్రతినిధులు, అధికార యంత్రాంగంతో ఏర్పాటు చేసే సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొనున్నారు. ఈ మేరకు తణుకులో జరుగుతున్న సీఎం పర్యటన ఏర్పాట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మితో కలిసి ఆయన పలు ప్రాంతాలను పరిశీలించారు. ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో హెలిపాడ్, ఆడిటోరియంతోపాటు బహిరంగ సమావేశం జరిగే జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ ప్రాంగణంలో ప్రజా వేదిక, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, స్టాల్స్ ప్రదర్శనకు ప్రాథమికంగా స్థలాలను పరిశీలించారు. అనంతరం సంతమార్కెట్‌తోపాటు పెరవలి వైజంక్షన్ వద్ద కూరగాయల మార్కెట్ ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# గోదారి జిల్లాల్లో సీఎం- ఉప ముఖ్యమంత్రి సందడి

- ◆14న పిఠాపురంలో జననేత పవన్
- ◆15న తణుకులో సీఎం చంద్రన్న
- ◆ హడావుడిగా నేతలు కార్యకర్తలు
- ◆కార్లు బస్సులు టైట్

**ప్రభాతవార్త నరసాపురం :** పిఠాపురంలో జనసేన ఆవిర్భావ మహోత్సవం 14వ తేదీన జరుగుతోంది. 15వ తేదీన తణుకులో ముఖ్యమంత్రి ప్లాస్టిక్ పై సమర శంఖారావం పూరించేందుకు వస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాలో రెండు రోజులు తేడాలో రెండు కీలక నియోజకవర్గాల్లో రాజకీయ సందడి మొదలైంది. తణుకులో దేశం నాయకులు పిఠాపురంలో జనసేన నాయకులు చేరుకుని సలహాలు సన్నాహాలు కార్యక్రమాలు చేస్తున్నారు . పిఠాపురం జనసేన పండగ వాతావరణం నెలకొంది. గోదావరి జిల్లాలోని జనసేన ముఖ్య నాయకులు పిఠాపురంలో ఉండి ఏర్పాట్లు చూస్తున్నారు. జనసేన పార్టీ దేశ చరిత్రలోనే రికార్డు స్థాయిలో బ్యాలెట్ లో నూరు శాతం మంది గెలవడం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి అదే స్థాయిలో పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని ముందు తీసుకు వెళుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో గోదావరి జిల్లాల్లో జరుగుతున్న ఈ రెండు సభలో కూడా ఇటు తెలుగుదేశం అటు జనసేనకు ఓ కీ మార్కుగా నిలబడ్డాయి. తణుకు పిఠాపురంలో పెద్ద ఎత్తున శ్రేణులను ఒక ప్రాంగణంలోకి తేవడానికి కసరత్తు జరుగుతోంది. ఒకరోజు తేడాలో జరిగే ఈ రెండు సభలు ఆ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. తణుకులో ప్రత్యక్షంగాను పిఠాపురంలో పరోక్షంగా అధికారులు ఎవరికి వారు సభల జయప్రదానికి కృషి చేస్తున్నారు.



# చాట్రాయి తహసిల్దార్ సస్పెండ్

## - అవినీతి ఆరోపణలతో సస్పెండ్ ఉత్తర్వులు



**చాట్రాయి, మార్చి 12, ప్రభాతవార్త :** చాట్రాయి మండల తహసీల్దార్ డి.ప్రశాంత్ ని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిసింది. చాట్రాయి మండలంలో అనేక అవకతవకలకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తాహసిల్దార్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టాదారు పాసు పుస్తకాల విషయంలో అనర్హులకు ఇచ్చారని దీనిపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు చాట్రాయి మండలాని చెందిన కొందరు ఫిర్యాదు చేయడంతో గత 40 రోజుల నుండి విచారణ కొనసాగుతోంది. విచారణలో అనర్హులకు పాసుపుస్తకాలు ఇచ్చారని రుజువు కావడంతో సస్పెండ్ చేసినట్టు తెలుస్తోంది.

# పదోతరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

## సెల్ ఫోన్లకు అనుమతి లేదు..- జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సిఎస్ కె. విజయానంద్..

**ఏలూరు,మార్చి 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే పదోతరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం ఎస్.ఎస్.సి పరీక్షలకు సంసిద్ధత, రాబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్ కోసం సూచనలు, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, సానుకూల ప్రజా అవగాహన, పి4 మోడల్ సర్వే, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పదోతరగతి పరీక్షల నిర్వహణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఇతర చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వణపై సోషల్ మీడియాలో ఎటువంటి రూమర్ల కు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 24, 25 తేదీల్లో నిర్వహించే కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు సంసిద్ధత కావాలన్నారు. ప్రతీ నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర దివాస్ కార్యక్రమాన్ని అర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. సానుకూల ప్రజా అవగాహన, పి4 మోడల్ సర్వే, తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, వివిధ శాఖల జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారు నిర్ధేశించిన అంశాలపై సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. మార్చి 17 నుంచి మొదలయ్యే పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపర్చే కేంద్రంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10 వ తరగతి రెగ్యులర్ వారికీ, 17 నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 133 కేంద్రాల్లో 25,179 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుండి 793 , మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మొదలైన మామిడి మార్కెట్

- ధర దిగుబడి ఆశాజనకంగా లేదంటున్న అన్నదాతలు
- తేనెమంచుతో మంగు తీవ్రత




**ప్రభాతవార్త చాట్రాయి :** చాట్రాయి మండలంలో మామిడి మార్కెట్ మొదలైంది. మండలంలో సుమారు 15 వేల ఎకరాలలో మామిడి సాగు ఉండగా ఈ ఏడాది దిగుబడి నామమాత్రంగా ఉందని అన్నదాతలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ధర కూడా ఆశాజనకంగా లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మార్చి నెలలో తోతాపురి టన్ను ధర టన్ను నలభై వేలకు పైగా అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది మాత్రం 25 వేలకు పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బంగినపల్లి కూడా గత ఏడాది కంటే కాపు తక్కువగా ఉందని రైతులు తెలియజేస్తున్నారు. మామిడి పంట ఏడాదికి ఒకసారి వస్తుండగా పూత వచ్చే ముందు నుండి పురుగు మందులు పిచికారి చేయడంతో పాటు నిత్యం తెగుళ్లను గమనిస్తూ వాటిని నివారించేందుకు అనేక రకాల పురుగు మందులను పిచికారి చేయాల్సి వస్తుందని రైతులు తెలియజేస్తున్నారు. ఇప్పటికే మామిడి మీద పెట్టుకున్న ఆశలు వదులుకున్న రైతులు ఏడాదికి ఏడాది మామిడి చెట్లు నరికి కొందరు మొక్కజొన్న సాగు చేస్తుండగా మరి కొందరు పామాయిల్ పంట పై దృష్టి సారించారు. అందువల్లే గతంలో 30 వేల ఎకరాల వరకు ఉన్న మామిడి సాగు నేటికీ పదిహేను వేలకు పడిపోయింది. ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో మామిడి పంట కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఉద్యానవన శాఖ అధికారులు కూడా మామిడి పంటపై రైతులకు అవగాహన కల్పించే పరిస్థితి నామమాత్రంగా ఉండటంతో రైతులు పురుగు మందుల యజమానులు చెప్పిన మందులను పిచికారి చేస్తూ కాలక్షేపం చేస్తున్నారు. కొట్లాది రూపాయలు టర్న్ అవర్ జరిగే మామిడిపంటపై ప్రభుత్వం కూడా దృష్టి పెట్టకపోవడంతో రైతులు నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూజివీడులో మామిడి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ ఈ ప్రాంత రైతాంగానికి ఇటువంటి ప్రయోజనం జరిగిన దాఖలాలు కానరావడం లేదు. గతంలో మామిడి రైతులకు సబ్సిడీపై ఎరువులను ప్రభుత్వం సరఫరా చేస్తూ ఉండగా గత పది ఏళ్లుగా సబ్సిడీ ఊసే లేని పరిస్థితి ఏర్పడడంతో రైతులు అధిక ధరలతో రసాయనిక ఎరువులు కొనుగోలు చేసి చివరకు నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని బోరన విలపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మామిడి రైతులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# నిర్బంధించి గిరి పుత్రుడిపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులు

## కన్నాపురం రేంజ్ కార్యాలయంలో దాష్టికం

**ప్రభాతవార్త కొయ్యలగూడెం మార్చి 12 :** అధికారులకు సొమ్ము చెల్లించాము సార్.. పొట్టకూటి కోసం తప్పయింది సార్ ..బుట్టాయిగూడెం ఫారెస్ట్ అధికారికి నగదు చెల్లించాం నువ్వు గిరిజనుడువా మీకు ఏం తెలుసు గిరిజనులు అస్సలు ఉండకూడదు. అనేక దుర్భాషలాడుతూ ఆగ్రహంతో. ఒంటరిగా గదిలో ఉంచి కనీసం త్రాగడానికి నీళ్లు కూడా ఇవ్వకుండా రాత్రంతాచీకటిలో దోమలు తో నరకయాతన రాత్రంతా నిద్ర లేఖ ఒంటరిగా నిస్సత్తువుతో బిక్కుబిక్కుమంటూ గడిపాను. బాధితుడు మడకం యాకోబు అన్నాడు. కన్నాపురం రేంజ్ ఫారెస్ట్ అధికారులు గిరి పుత్రుడిని వేధించిన తీరు ఒక ఉన్నత అధికారి ఉదయం ఆఫీస్ కి చేరుకోగానే కనీసం బాధితుడితో జరిగిన విషయాన్ని అడగకుండా గది తలుపులు బిగించి అనేక దుర్భర భాషతో దూషిస్తూ తన అధికార బలంతో నిస్సత్తువు గా ఉన్న మడకం యాకోబు పై పొట్టలో తన్నారని బాధితుడు వాపోయాడు ఎంత చెప్పినా వినకుండా సిబ్బంది సహాయంతో మూలకాల కర్ర తో, ఇస్తాను సారంగా తలపై పొట్టపై చేతులు కాళ్లపై ఆగ్రహంతో కనీసం మానవత్వం లేకుండా కొట్టారని గిరిజనుడు వాపోయాడు. అలా పొట్ట పై తన్నడంతో ముక్కు ద్వారా రక్తం రావడంతో ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి ఉన్న నన్ను ఫారెస్ట్ అధికారుల సహాయంతో మోటార్ సైకిల్ పై బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకొని వెళ్ళగా, పోలీస్ వారు బాధితుడి నిస్సహాయ స్థితిని చూసి హాస్పటల్ కు తరలించాలని చెప్పడంతో అధికారులు బుట్టాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. .హాస్పటల్లో ప్రాథమిక చికిత్స అందించి పరిస్థితి సీరియస్ గా ఉండడంతో 108 అంబులెన్స్ సహాయంతో జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కు తరలించారుని.వైద్యులు బాధితుడు యాకోబును పరీక్షించి అత్యవసర విభాగానికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాధితుడిపై అధికారి కర్రతో దాడి చేయడం వల్ల చెయ్యి ఎముక విరిగినట్లు బాధితుడు తెలిపారు



కన్నాపురం ఫారెస్ట్ ఆఫీసు వద్ద బుధవారం గులపూడి గ్రామ ప్రజలు ఆందోళనచేశారు. యాకోబు భార్య అనిత మాట్లాడుతూ తన భర్త అయినటువంటి . యాకోబును అధికార బలంతో దుర్భాషలాడే హత్యాయ ప్రయత్నం చేసిన అధికారిని శిక్షించాలి అంటూ పెద్ద ఎత్తున గిరిజనులు ఆందోళన చేపట్టారు .విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడే భార్య అనితతో గ్రామ పెద్దలతో మాట్లాడే ఆందోళన విరమించారు

# మాజీ సీఎం వైయస్ జగన్ ను కలిసిన పరిశ్రామికవేత్త

## కేసరి నితిన్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సరిత



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో బుధవారం మాజీ సిఎం వైఎస్ జగ్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా వైఎస్ఆర్సీపీ యువ నాయకులు పారిశ్రామికవేత్త కేసరి నితిన్ రెడ్డి , జిల్లా మహిళ అధ్యక్షురాలు సరిత విజయ భాస్కర రెడ్డి. ఇటివలే జిల్లా వైఎస్ఆర్సీపీ మహిళా అధ్యక్షురాలుగా నియమించినందు కు జగన్ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు.

# ఘనంగా పొన్నవాహనోత్సవం





అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు గ్రామం లో గల మదన గోపాలస్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా స్వామి వారి పొన్న వాహనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .అందంగా అలంకరించిన పొన్న వాహనంలో స్వామి వారిని , అమ్మవారిని ఉంచి పలు బ్యాండ్ వాయిద్యాలతో పాటు , సన్నాయి మేళం , రాంధోలు వాయిద్యం, గౌడుగుంటలో నృత్య ప్రదర్శన ,బుట్టబొమ్మల ప్రదర్శన , జై కాళీమాత నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. ద్రాక్షారామం , బల్లిపాడుకు చెందిన ఆంజనేయ ఫైర్ వర్క్స్ వారిచే భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. బాణాసంచా కాల్పును తిలకించడానికి వివిధ గ్రామాలనుండి వేల సంఖ్యలో జనం తరలి వచ్చారు. కార్యక్రమము లలో భక్తులు, గ్రామస్తులు గ్రామ పెద్దలు ముత్యాల నాగేశ్వరరావు, గారపాటి ధర్మయ్య, ప్రగఢ నాగేశ్వర రావు, ఉత్సవ కమిటీ సభ్యులు గారపాటి బాబ్జి, గారపాటి అశోక్, తోట గణేష్, ఆకుల తాతాజీ, బుద్దాల భాస్కర రావు, ప్రగఢ గణేష్, గూనా పవన్, పెనెట్లి సత్యనారాయణ, గుబ్బపూడి నరేష్, కొల్లి సంతోషం, కోడిచుక్కల పోతురాజు, దాసం ఆదినారాయణ, కొరెడ్డి వాసు, ఆకంట రమణ, బండి సోమేంద్ర పాల్గొన్నారు. తణుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, అత్తిలి సబ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ రాజ్ బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించి నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి లింగంపల్లి లోకనాథ్ శ్రీనివాసరావు తెలియచేసినారు.

## వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

అత్తిలి - మార్చి 12 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. మండల వైస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ భరణి ప్రసాద్, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , జెడ్పి కోఆప్ట్ సభ్యుడు హబీబుద్దీన్ , దిరిశాల నాగబాబు ,ద్వారకా తిరుమల దేవస్థానం మాజీ సభ్యుడు కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

అత్తిలి - మార్చి 12 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. మండల వైస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ భరణి ప్రసాద్, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , జెడ్పి కోఆప్ట్ సభ్యుడు హబీబుద్దీన్ , దిరిశాల నాగబాబు ,ద్వారకా తిరుమల దేవస్థానం మాజీ సభ్యుడు కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పొడి చెత్త తడి చెత్త పై అవగాహన

ప్రభాతవార్త కొయ్యలగూడెం మార్చి 12 :కన్నాపురం గ్రామ పంచాయితీ పరిధిలో నివసిస్తున్న గ్రామ ప్రజలు తడి చెత్త,పొడి చెత్త , పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగే ఉండాలని డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ ఎం.టి రాజావుల్లా అన్నారు ఈ సందర్భంగా బుధవారం కన్నాపురం గ్రామంలో పర్యటించి గృహ యజమానులకు తడి చెత్త పొడి చెత్త వివరిస్తూ ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య వాహనాల్లో వెయ్యాలని అన్నారు. మరియు షాపు యజమానులకు కరపత్రాలు ద్వారా అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి శ్రీ గుడపాటి సతీష్ గారు, పంచాయతీ కార్యదర్శి శ్రీ ఎల్ రవికుమార్, సురేష్, సచివాలయం సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యలు ఉంటే నాతో చెప్పండి. మేఘలదేవీ

ప్రభాతవార్త కొయ్యలగూడెం మార్చి 12 : స్థానిక బిసి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి. తనిఖీ లో భాగంగా విద్యార్థులకు ఆహారం ఎలా ఉంది అడిగా గతంలో కన్నా ఇప్పుడు మెనూ చాలా బాగుంటుందని గత 9 నెలలు నుంచి మంచి పౌష్టిక ఆహారం పెడుతున్నారని ఆమెకు తెలియజేసిన విద్యార్థు ఆమె అన్నారు దీంతో సంతోషం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ కుసుమ తో మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని హాస్టల్ నందు ఉన్న విద్యార్థుల మొత్తం సంఖ్య ఆమె అడిగి తెలుసుకున్నారు, దూర ప్రాంతాలు నుంచి విద్యార్థినిలు వచ్చి ఉంటున్నారు అని , వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, హాస్టల్ నందుఎలాంటి సమస్య వున్న తన దృష్టి కి తీసుకురావాలని అని తెలిపారు. అనంతరం విద్యార్థిని లతో ముచ్చటించారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుత రామయ్య ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి,%,శ్రీ% వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేశారు. నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కటింగ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు, జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు,బి వి ఆర్ చౌదరి, కాసర తులసి రెడ్డి ,జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీను, కౌన్సిలర్లు పి పి ఎన్ చంద్ర రావు, ఉప్పు దుర్గాప్రసాద్ , ఆయుగాల వెంకట రమణమూర్తి, శంకు సురేష్,కటారి వాసు, ఎల్విఆర్, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్, షేక్ జలాని, అమ్మ నిలయం శ్యామ్, వైసిపి నాయకులు బత్తిన చిన్న, చలమాల శ్రీను ,చిప్పాడ వెంకన్న, గెద్దాడ శ్రీను, కంచర్ల వివ్వ ,కాసర సోమిరెడ్డి, పసరగంటి త్రిమూర్తులు, కాసర బన్ని తల్లాడ శ్రీను రెడ్డి,మేడపాటి రమేష్ ,రెడ్డి కళ్యాణ వర్మ ,నేట్రు గణేష్ ,కుక్కల ధర్మరాజు, షేక్ అమీర్ మహమ్మద్ ఫరీద్ ,ఉమామేష్ ,గగ్గల కిరణ్ కుమార్, షేక్ జీన్ మహమ్మద్ కబీర్ ,గబ్బాల అబ్బాస్, అది వీర వెంకటరావు, పాకనాటి గోపాలం, కోడూరి



రామకృష్ణ ,పాల్గొన్నారు చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని ముఖ్య ఉద్దేశంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నేటికీ 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరములకు అడుగుపెట్టిన సందర్భంలో గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని మంచి చేసిన నాయకుడిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరి పైన ఉందని ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు,కార్యకర్తలకు ప్రజలకు అందరికీ అభినందనలు తెలియజేశారు.

## జానపద కళా రత్న కృష్ణ బాబుకు ఎమ్మెల్యే బాలరాజు అభినందనలు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: పచ్చదనం పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ మన అందరి ధ్యేయం అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ప్రజా కళాకారుడు జానపద కళా రత్న ఎల్ ఆర్ కృష్ణ బాబు కొమ్మమీద కోయిలమ్మ చిన్న పోయి కూర్చున్నది వాగుల్లో వంకల్లో చెట్టు లేక పోతున్నావని చెట్టు లేకుంటే మనిషి బ్రతుకు శూన్యం అని అందుకే మొక్క నాటాలి బిరా బిరా అని గీతాన్ని ప్రజా కళాకారుడు జానపద కృష్ణ బాబు ను అభినందించారు. పోలవరం ఎమ్మెల్యే బాలరాజు కృష్ణ బాబుని అభినందించి, శాలువాతో సత్కరించారు.



# పూలసాగు పై దృష్టి సారించండి:కలెక్టర్ చదలవాడనాగరాణి

భీమవరం మార్చి 12 ప్రభాతవార్త : జిల్లాలోని రైతులు అధిక ఆదాయం పొందేందుకు పూల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బుధవారం జువ్వలపాలెం రోడ్డు ఆనంద ఇన్ హొటల్ నందు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పూలసాగు, ఉద్యాన విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన సదస్సు లో రైతులకు శిక్షణ తరగతుల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూల ప్రదర్శనను తిలకించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సింగపూర్, మలేషియా దేశాలతో పాటు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, రాయలసీమ, కడియం పూల సాగుకు ప్రసిద్ధిగాంచడంతోపాటు, అక్కడి రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారు అన్నారు. జిల్లాలో ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పూల్ మకాన్ సాగుకు దృష్టి



సారించాలన్నారు. జిల్లాలోని పెనుగొండ, సిద్ధాంతం ప్రాంతాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారని, అలాగే జిల్లాలో పువ్వుల సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించి రైతులను అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. పూల సాగుకు ప్రాథమిక పెట్టుబడి కొంత ఎక్కువగా ఉన్న పువ్వులు కోతకు వస్తే అధిక ఆదాయాన్ని పొందుతారన్నారు. పూల సాగుకు పెట్టుబడిగా టర్మ్ లోన్స్ 5 సంవత్సరాలు అనంతరం చెల్లించేలా అందజేయడం జరుగుతుందని, అలాగే నా బార్డు, డిఆర్డిఏ రుణాలుతో పాటు, ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మల్లె తోట సాగుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డెకరేటివ్ ఫ్లవర్స్ కు దేశ, విదేశాలలో మంచి గిరాకీ ఉందని, పెరవలి మండలం కాపవరంలో ఐదు ఎకరాలలో ఆర్కిడ్ ఫ్లవర్స్ సాగు విజయవంతంగా చేస్తున్నారని, నేను కూడా స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఒక్కొక్క పువ్వు సుమారు రూ.30/- నండి రూ.150/- వరకు ధర పలుతోందని, అంతకన్నా ఎక్కువ ధర పలికే పువ్వులు కూడా ఉన్నాయన్నారు.

## కూటమి కి వ్యతిరేకంగా పని చేస్తున్న కమిషనర్ : మేకా ఈశ్వరయ్య



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త : ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ కమిషనర్ ఆలోచన, పని విధానం లో మార్పు రాలేదని జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మేకా ఈశ్వరయ్య ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ వైసీపీ మూలలతోనే మున్సిపాలిటీ పని చేస్తున్నారని,కూటమి నాయకత్వం ఏదైన పనులు చెప్పిన, చేయటం లేదని మేకా ఈశ్వరయ్య పేర్కొన్నారు.ఎన్ డి ఏ కూటమి కౌన్సిలర్ ల పట్ల వివక్షతా పూర్వకంగా వ్యవహారిస్తున్నారని వై సి పి నాయకులు చెప్పినట్లే పాలన, నిధుల కేటాయింపులు చేస్తున్నారని, ఇటువంటి కమిషనర్ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం లో అవసరమా అని అన్నారు. వైసీపీ మూలాలతో పని చేస్తున్న కమిషనర్ వలన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ఇప్పటికైనా కమిషనర్ తన ప్రవర్తన ను మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మేకా ఈశ్వరయ్య అన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్న కమిటీ సభ్యులు




జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో బుధవారం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకములు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సెక్రెటరీ నెక్కలపూడి సూర్య చంద్రరావు, చిన్ని ,వాసు, స్వామి, గంగు జగన్మోహన్ రెడ్డి , రొక్కం కృష్ణారావు, కూన పార్వతి ,డాక్టర్ కాకర్ల రామచంద్ర బాబు, దంపతులు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అగ్ని ప్రమాదంలో వృద్ధురాలుకు గాయాలు



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: గరుడపక్షి నగర్ లో సుబ్బాయమ్మ 90 అనే వృద్ధురాలు నివసిస్తుంది. ఆమె ఇంట్లో వంట చేసేందుకు ప్రయత్నం చేయగా అకస్మాత్తుగా పొయ్యి నుండి చెలరేగిన మంటల వలన అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. సుబ్బాయమ్మ కి గాయాలు కావడంతో స్థానికులు ఆమెను చికిత్స కు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## సై-టీబీ టెస్టులు ప్రారంభం



భీమవరం మార్చి 12 ప్రభాతావార్త :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి భాను నాయక్ ఆధ్వర్యంలోబుధవారం సై - టీబీ టెస్ట్ అధికారికంగా ప్రారంభించారు. డాక్టర్ బి భాను నాయక్ గారు మాట్లాడుతూ సై -టి బి టెస్ట్ ఎవరైతే టీబీ మందులు వాడుతున్నటువంటి వ్యక్తి ఇంట్లో ఎంతమంది అయితే ఉన్నారో అంత మంది కూడా ఈ టెస్ట్ చేయించుకోవాల్సిందిగా కోరారు దీనివల్ల లేటెంట్ టీబీ ఇన్ఫెక్షన్ గుర్తించవచ్చని ఒకవేళ టీబీ ఉన్న వ్యక్తి ఇంట్లో ఎవరైతే ఈ ఇన్ఫెక్షన్ గురయ్యారో వారికి టీబీ ప్రివేంటివ్ థెరపీ ఇచ్చి వారిని టీబీ ఇన్ఫెక్షన్ నుండి కాపాడవచ్చు అని తెలిపారు. సై -టి బి ఈ టెస్ట్ చాలా చిన్నదని ఏమాత్రం నొప్పి కలిగించకుండా ఇంట్రడర్మల్గా చేసి 48 నుంచి 72 గంటల్లోగా పేషెంట్ యొక్క ఇంజ్యూరేషన్ను బట్టి వ్యక్తి ఇన్ఫెక్షన్ కలిగి ఉన్నాడా లేదా అనేది గుర్తించవచ్చన్నారు. దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలియజేశారు టీబీ ముక్తా భరత్ భాగంగా దేశంలో క్షయ లేని దేశంగా గుర్తించాలంటే ఇటువంటి టెస్టులు బాగా ఉపయోగపడతాయన్నారు

## ఏప్రిల్ లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుంటే అదనపు లబ్ది

### కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం మార్చి12ప్రభాతవార్త :ఎస్టీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాలలో ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాడ తెలిపారు.బుధవారం తణుకు మండలం వేల్పూరు లేవుట్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి, గృహ నిర్మాణాలు చేపట్టినవి ఎన్ని, చేపట్టాల్సినవి ఎన్ని, ప్రారంభించి పునాది దశలో ఉన్నవి ఎన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ఉన్నారు, వారికి చేపట్టిన గృహ నిర్మాణాలు ఏఏ దశల్లో ఉన్నాయి ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీలోని బీసీ లబ్ధిదారు నల్లి అన్నపూర్ణ, ఎస్సీ లబ్ధిదారు పంతగాని మంగ, తదితర లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక లబ్ధిని వివరించారు. పీఎంఏవై గ్రామీణ్, అర్బన్ లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు గృహ నిర్మాణాలకు అదనంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటీస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. కావున లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సందర్భంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈ ఈ ఎం.శ్రీనివాస్. డిఈ కే కే డి టి ప్రసాద్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

## లా అండ్ ఆర్డర్ శృతి మించితే ఎవరినైనా ఉపేక్షించేది లేదు

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: బుట్టాయిగూడెం మండలంలో మంగళవారం సాయంత్రం సబ్ డి ఎఫ్ వెంకటసుబ్బయ్య మడకం రాజేష్ అనే వ్యక్తిపై భౌతికంగా దాడి చేసిన ఘటన ను తెలుసుకుని బుధవారం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేష్ ను పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్,బుట్టాయిగూడెం జనసేన మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు,బాధితుడిని దాడి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పత్రికా మీడియా ముఖంగా దాడి గల కారణాలు తెలుసుకుంటున్నాము, దీని మీద ఎంక్వేరీ చేసి, తప్పు ఎవరిదైనా క్షమించేది లేదని, దానికి తగ్గ చర్యలు తీసుకుంటాము అని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు.



## ఢిల్లీలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కి తప్పిన ప్రమాదం

భీమవరం మార్చి 12 ప్రభాతవార్త: కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు తృటిలో ప్రమాదం తప్పింది. ఢిల్లీలోని పార్లమెంట్లో లోక్సభ సమావేశానికి హాజరైన అనంతరం భారీ పరిశ్రమలు, ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యాలయానికి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వెళ్తుండగా విజయ్ చౌక్ వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న మరో కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాస వర్మ కాలికి తీవ్ర గాయమైంది. కేంద్ర మంత్రి కార్యాలయంలో వైద్య బృందం శ్రీనివాస వర్మ కు ప్రత్యేక చికిత్స అందించారు. కాలికి బలమైన గాయం కావడం వల్ల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. అయితే నరసాపురం పార్లమెంట్ పరిధిలో గురువారం పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పాల్గొనవలసి ఉండటంతో ఢిల్లీ నుంచి భీమవరం కి ఆయన బయలుదేరారు.




## ప్రజా సమస్యలపై సిపిఎం సైకిల్ ర్యాలీ


అత్తిలి - మార్చి 12 ( ప్రభాత వార్త ):ప్రజా సమస్యలు పై జిల్లా వ్యాప్తంగా సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న సందర్భంగా అత్తిలి మండలం లో ఉరదాళపాలెం వద్ద సిపిఎం అత్తిలి మండలం కమిటీ వారికి స్వాగతం పలికింది. సైకిల్ యాత్రకు సారథ్యమం వహిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ నాయకత్వంలో అత్తిలి బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయలు బాబురావు మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వ లో లబ్ధిదారులతో సెంటున్న స్థలంలో ఇల్లు నిర్మించుకోమని ప్రజా ప్రతినిధులు ఒత్తిడి ఫలితంగా ఇల్లు నిర్మించుకున్న ప్రజలకు కాలనీలో మౌలిక వసతులు కరువై చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్తు తదితరు మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ప్రత్యక్షంగా సైకిల్ బృందం ముందు ప్రజల తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు . లబ్ధిదారులు తమ ఇల్లు తనకాలు పెట్టి అప్పులు తెచ్చి మరీ కట్టారని చాలామంది అప్పులు పాలై ఇల్లు అమ్ముకునే పరిస్థితి వచ్చారని సిపిఎం బృందం ముందు లబ్ధిదారులు ఆవేదన



వ్యక్తం చేశారు. ఈనెల 17వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలు తమ సమస్యలతో కూడిన విన్నతలు జిల్లా కలెక్టర్ కి అందజేయబోతున్నామని తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె క్రాంతి బాబు గొర్ల రామకృష్ణ బి విజయ్ సిపిఎం మండల నాయకులు కె ధర్మేంద్ర కన్వీనర్ రాంబాబు సిహెచ్ నాగరాజుపాల్గొన్నారు యాత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ పర్యవేక్షించారు.అత్తిలి గ్రామంలో వైయస్సార్ కాలనీ, రేషన్ వ్యాను,మంచినీళ్లు , వీధిలైట్లు సమస్య పంచాయతీ కార్యనిర్వహణ అధికారి దృష్టికి సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ ఫోన్లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## ఆనాటి విద్యార్థి... నేడు వైద్యుడు

భీమవరం మార్చి 12 ప్రభాతవార్త : అక్షరాలు దిద్ది, విద్యాభ్యాసం పూర్తి చేసిన అత్యుత్తమ వైద్యునిగా ఎదిగి నేడు పాఠశాలకు వచ్చి, తాను చదువుకున్న పాఠశాలలోని ఇప్పటి విద్యార్థినీ విద్యార్థులు అందరికీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు డాక్టర్ ఆరేటి మురళి.చదువుకున్న పాఠశాలను, గురువును కూడా మర్చిపోతున్న రోజుల్లో భీమవరం కాకతీయ మెరిట్ స్కూల్ పూర్వ విద్యార్థి డాక్టర్ మురళి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. ఎంబీబీఎస్ చేసి, చిన్న పిల్లల వైద్య విభాగంలో పీజీ కూడా పూర్తి చేసిన పీడియాట్రిక్ మురళి తాను చదువుకున్న పాఠశాలకు వచ్చారు. వైద్యునిగా పనిచేస్తున్న మిత్రా మెడికేర్ హాస్పిటల్స్ సహకారంతో చదువుకున్న పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, చిన్నారులకు చెవి, కంటి, దంత పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. విద్యార్థి దశలోనే పిల్లల్లో ఉన్న లోపాలు గుర్తించి వైద్య సహాయం అందిస్తే వారి ఎదుగుదల పూర్తి ఆరోగ్యవంతంగా ఉండి , వారి భవిష్యత్తు



బాగుంటుందనే సదుద్దేశంతోనే తాను చదువుకున్న పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం ఆనందంగా ఉందని డాక్టర్ మురళి అన్నారు. పౌష్టికాహారం లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి తదుపరి చికిత్స కోసం సూచనలు సలహాలు చేశారు. తమ విద్యార్థి వైద్యునిగా ఎదిగి తిరిగి తమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం కోసం సేవలందించడం ఆనందంగా ఉందని ఆ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణకిషోర్ ఆనందం వ్యక్తం చేశారు.

# 'ది సస్పెక్ట్' ట్రైలర్ లాంచ్

రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ కీలక పాత్రల్లో నటించిన సినిమా ది సస్పెక్ట్. ఈ చిత్రాన్ని టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో ప్రొడ్యూసర్ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా దర్శకుడు రాధాకృష్ణ



రూపొందించారు. ది సస్పెక్ట్ సినిమా ఈ నెల 21న ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర మరియు తెలంగాణలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా, ప్రొడ్యూసర్ పద్మినీ నాగులపల్లి మాట్లాడుతూ, ది సస్పెక్ట్ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. ఈ మూవీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా. ఆర్టిస్టులు అందరూ బాగా పర్ఫార్మ్ చేశారు. దర్శకుడు రాధాకృష్ణ ఎంతో ప్యాషన్‌తో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ది సస్పెక్ట్ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ది సస్పెక్ట్ మూవీ ట్రైలర్ నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ప్రొడ్యూసర్ కిరణ్ నాకు ఎప్పటి నుంచో స్నేహితులు. ఆయన ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడమే కాదు మంచి క్యారెక్టర్ లో నటించారు. పెద్ద సినిమాలు జీరో కలెక్షన్స్ చేసినవి ఉన్నాయి. చిన్న చిత్రాలు అద్భుతంగా ఆదరణ పొందినవీ ఉన్నాయి. ది సస్పెక్ట్ సినిమా చిన్న చిత్రాల్లో పెద్ద విజయం సాధించాలి. ఈ సినిమా విజయం సాధిస్తే రాధాకృష్ణ లాంటి దర్శకులకు మరిన్ని అవకాశాలు వస్తాయి. ఇలాంటి సినిమాలకు మంచి లాభాలు రావాలి. మీరంతా ది సస్పెక్ట్ చిత్రానికి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ సినిమా రంగంలోకి రావాలనేది నా కల. ది సస్పెక్ట్ సినిమాతో ఆ కల నెరవేరింది. నా స్నేహితుడు వీఎన్ ఆదిత్య మా మూవీ ఈవెంట్‌కు రావడం ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. రాధాకృష్ణ చేసిన ఒక షార్ట్ ఫిలిం చూసి నచ్చి ఈ సినిమాకు దర్శకత్వం చేయమని అడిగాను. రాధాకృష్ణే ఈ సినిమాకు అన్నీ తానై రూపొందించాడు. యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకుని ఈ చిత్రంలో ఒక రోల్ చేశాను. ఈ మూవీలో అంతా కొత్తవాళ్లే అయితే వాళ్లకు నటనలో స్టేజీ ఎక్స్‌పీరియన్స్ ఉంది. వాళ్లంతా బాగా నటించారు. ది సస్పెక్ట్ సినిమా మా అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ, ది సస్పెక్ట్ సినిమాలో సాంగ్ లాంచ్ నా చేతుల మీదుగా చేయడం సంతోషంగా ఉంది. మూవీ ట్రైలర్ చాలా బాగుంది. దర్శకుడు వీఎన్ ఆదిత్య ఈ సినిమాలో పాట రాయడం విశేషం. ఈ సినిమా కిరణ్‌కి మంచి పేరు డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ, మా సస్పెక్ట్ సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సినిమా చేసేందుకు పడే కష్టం చిన్న చిత్రానికైనా పెద్ద చిత్రానికైనా ఒక్కటే. మేము ఈ సినిమాను అందరికీ నచ్చేలా మంచి సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్‌గా రూపొందించాం. ఒక అమ్మాయి హత్యకు కారకులైన వారిని పట్టుకునే క్రమంలో సాగే చిత్ర మిది.

# 'రాబిన్‌హుడ్' మీట్ ది ప్రెస్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ, మార్చి 28న రాబిన్‌హుడ్ వస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన మూడు పాటలు చాలా పెద్ద హిట్ అయ్యాయి. దిల్ రాజు వల్ల ఆ వర్డ్ పాపులర్ అయింది కాబట్టి ఆయనకి థాంక్స్ చెప్తున్నాను. జీవి ప్రకాష్ చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. సినిమాకు పని చేసిన టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. డైరెక్టర్ వెంకీ నేను సినిమా చూసుకున్నాం. ఈ సినిమా మా కెరీర్ హ్యూజ్ మూవీ కాబోతుందని చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పగలను. నా బర్త్ డే మార్చి 30. ఈ సినిమా వచ్చేది మార్చి 28. డైరెక్టర్ వెంకీ ఈ సినిమాతో నాకు బిగ్గెస్ట్ బర్త్ డే గిఫ్ట్ ఇవ్వబోతున్నారు. భీష్మకి డబల్ ఎంటర్టైన్మెంట్ ఈ సినిమాలో ఉంటుంది. నేను, శ్రీలీల, రాజేంద్ర ప్రసాద్ వెన్నెల కిషోర్ మా సీన్స్ చాలా ఎక్స్ట్రార్డినరీగా వచ్చాయి. పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకుంటారు. చాలా క్లీన్ కామెడీ ఉంటుంది. ఎక్కడ అసభ్యకరమైన మాట ఉండదు. ఇంత ఆర్గానిక్ కామెడీ ఈ మధ్యకాలంలో నేనెక్కడ చూడలేదు. ఇంత మంచి స్క్రిప్ట్ రాసిన డైరెక్టర్ వెంకీకి థాంక్యూ. మార్చి 28న వెంకీ కుడుముల విశ్వరూపం చూడబోతున్నారు. నాకు శ్రీలీలకు ఈ కనిమ ఒక హిట్ కపుల్ లా నిలబడుతుందనే కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మైత్రి మేకర్స్ లేకపోతే ఈ సినిమా ఇంత క్వాలిటీగా వచ్చేది కాదు. మైత్రీ మూవీ మేకర్‌కి థాంక్యూ వెరీ మచ్ మైత్రి మూవీ మేకర్స్ ఇండియాలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్. ఈ సినిమాతో మరో సక్సెస్ చూడబోతున్నారు. మార్చి 28 థియేటర్స్‌లో కలుద్దాం. తప్పకుండా మీరు చాలా ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్ యూ. వెంకీ నుంచి కోరుకునే వినోదం ఇందులో వుంటుంది. చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. ఇది మీకు తప్పకుండా నచ్చుతుంది. నితిన్‌తో వర్క్ చేయడం సెకండ్ టైమ్. ఆయన చాలా సపోర్ట్ చేశారు, నా క్యారెక్టర్ గురించి కూడా కేర్ తీసుకున్నారు. రాజేంద్రప్రసాద్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. ఇందులో ప్రతి ఎలిమెంట్ చాలా నచ్చింది. మైత్రీ మేకర్స్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమా తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది అన్నారు. డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. తప్పకుండా బ్లాక్ బస్టర్ కొడుతున్నాం. నా బెస్ట్ వర్క్ ఇదే. చాలా టైం దొరికింది. ఆ టైంని చాలా అద్భుతంగా వాడుకున్నాం. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం మా ప్రొడ్యూసర్ నవీన్, రవి. ఎక్కడ రాజీ పడకుండా సినిమాని చాలా అద్భుతంగా నిర్మించారు. ఈ సినిమాకి బ్యాక్ బోన్ నితిన్ అన్న. ఈ సినిమా కథ నచ్చి సినిమా చేసిన శ్రీలీలకి థాంక్ యూ. నేను రాజేందర్ ప్రసాద్‌కి చిన్నప్పటి నుంచి పెద్ద ఫ్యాన్‌ని.



## స్టార్ హీరోయిన్‌గా 'ఐశ్వర్య మీనన్'

కేరళలో పుట్టి పెరిగిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్ తమిళ్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. 2012లో కాదలిల్ సొదప్పువదు యెప్పడిలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయింది. తక్కువ సమయంలోనే కోలీవుడ్‌లో ఈ అమ్మడికి గుర్తింపు లభించింది. 2013 నుంచి వరుసగా తమిళ్ సినిమాలు చేస్తూ వస్తున్న ఐశ్వర్య మీనన్ పలువురు స్టార్ హీరోల సినిమాల్లో కనిపించి అక్కడ స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తమిళ్‌తో పాటు కన్నడ సినిమాలోనూ నటించే అవకాశాన్ని ఐశ్వర్య మీనన్ సొంతం చేసుకుంది. తెలుగులో స్పై, భజె వాయు వేగమ్ సినిమాల్లో నటించడం ద్వారా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అయింది. సోషల్ మీడియాలో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఐశ్వర్య మీనన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తద్వారా తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతూ ఉంటుంది. తాజాగా మరోసారి ఐశ్వర్య మీనన్ అందమైన ఫోటోలను షేర్ చేసింది. క్యూట్ ఐశ్వర్య మీనన్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎక్కువ స్కిన్ షో చేయకున్నా ఐశ్వర్య మీనన్ ఫోటోలు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి.



# 'అర్జున్ S/O వైజయంతి' ప్రి-టీజర్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయ శాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తు న్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసిన ఈ మూవీ ప్రీటీజర్‌ను మార్చి14న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ మోడరన్ అవతార్‌లో కనిపించారు. ఫ్రెంచ్ గడ్డం, షేడ్స్‌తో, భారీ మైనింగ్ ల్యాండ్‌స్కేప్‌లో డైనమిక్‌గా వాక్ చేస్తూ రావడం అదిరిపోయింది. ఈ ప్రీటీజర్‌లో అఫీషియల్ టీజర్ విడుదల తేదీని కూడా రివీల్ చేస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అద్భుతమైన విజువల్స్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా అందించారు. సినిమా ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తి చేసుకుంది. మిగిలిన పార్ట్‌లు పూర్తయ్యాక, రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయడానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్ బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్ పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'అభినవ్' పోస్టర్, ట్రైలర్ రిలీజ్

శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు సంతోష్ ఫిల్మ్ నిర్మిస్తున్న బాలల చిత్రం అభినవ్ చేజ్డ్ పద్మవ్యూహ. ఈ చిత్ర పోస్టర్ మరియు చిత్ర ట్రైలర్‌ను తెలంగాణా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సుధాకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సమాజ శ్రేయస్సు కోసం, లాభాపేక్ష లేకుండా ఈ చిత్రాన్ని భీమగాని సుధాకర్ నిర్మించడం అభినందనీయం. ఇలాంటి చిత్రాలకు ప్రభుత్వ సహకారం తప్పకుండా ఉంటుంది అన్నారు. డ్రగ్ మాఫియా విద్యార్థులను సైతం వదలడంలేదు. చిత్ర ట్రైలర్ ఎంతో ఇన్స్పైరింగ్‌గా ఉంది. గంజాయి మాఫియా, డ్రగ్ మాఫియా కబంధ హస్తాల్లో ఇరుకున్న గిరిజన అనాధ బాల కార్మికులను, హైదరాబాద్‌లోని ప్రముఖ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు యోగ మరియు ఆర్మీ శిక్షణ తీసుకొని గంజాయి మాఫియాను డ్రగ్ మాఫియాను ఎలా అంతం చేసారు అనే కథాంశంతో చిత్రం ఉంటుంది అన్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్. బాలల చిత్రం అయినా యాక్షన్ సన్నివేశాలతో బలమైన కథాంశంతో పూర్తిగా ఉత్కంఠ భరితంగా ఈ చిత్రం రూపొందించబడింది. దీనికి కథ మాటలు పాటలు, నిర్మాత, దర్శకుడు డా. భీమగాని సుధాకర్ గౌడ్. సంగీతం వందేమాతరం శ్రీనివాస్, ఎడిటర్ నందమూరి హరి. సారథి స్టూడియో సహకారంతో ఈ చిత్రాన్ని పూర్తి చేసినట్లు నిర్మాత తెలిపారు. తెలంగాణ విద్యార్థులకు అతి త్వరలో నూన్ షోగా థియేటర్లలో చిత్రం విడుదల చేయబోతున్నట్లు నిర్మాత, దర్శకుడు డా. భీమగాని సుధాకర్ గౌడ్ వెల్లడించారు.




ప్రణీత నయా లుక్

# బ్యూటిఫుల్ లవ్ స్టోరీ 'కోర్ట్'

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ జగదీష్ సినిమా విశేషాలు విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**జగదీష్ ఈ కథ చేయడానికి మీకు స్ఫూర్తి?**
ఈ కథ ఫోక్సో యాక్ట్ నేపథ్యంలో ఉంటుంది. నిజజీవితంలో ఇలాంటి ఒక కేసుని నేను పరిశీలించాను. ఆ కేసు గురించి తెలుసుకున్నప్పుడు నిజంగా ఇలా కూడా ఉంటుందా అని సందేహంగా అనిపించింది. ఇలాంటి కేసులు ఇంకా చాలా ఉన్నాయని తెలిసింది. ఆ కేసులు అన్నిటిమీద కూడా రీసెర్చ్ చేశాను.

**నానికి కథ చెప్పడం ఎలా అనిపించింది?**
నానికి కథ చెప్పడం వెరీ హ్యాపీ మూమెంట్. ఆయనకి కథ చెప్పడానికి దాదాపు 8 నెలలు వెయిట్ చేశాను. ఫైనల్‌గా ఆయన కథ వినే మూమెంట్ వచ్చింది. దాదాపు రెండున్నర గంటల కథని సింగిల్ సిటింగ్‌లో విన్నారు. కథ మొత్తం విని నిల్చుని షేక్ హ్యాండ్ ఇచ్చి వెల్కమ్ టు వాల్ పోస్టర్ సినిమా అన్నారు. అది నా జీవితంలో హై మూమెంట్.

**చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు వచ్చాయి కదా ఈ సినిమా ఎంత ప్రత్యేకంగా ఉండబోతుంది?**
చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు చూసాం. కానీ ఒక లవ్ స్టోరీని కోర్ట్ రూమ్ డ్రామాగా ఎప్పుడు చూడలేదని భావిస్తు న్నాను. ఇందులో లవ్ స్టోరీ, కోర్ట్ రూమ్ డ్రామా చాలా ప్రత్యేకంగా ఉంటాయి.

**ఫోక్సో చట్టం ఈ కథలో ఏమేరకు ఉంటుంది?**
ఫోక్సో చాలా ముఖ్యమైన ఆక్ట్. నిజానికి ఆ చట్టం గురించి బయట ప్రపంచానికి చాలా తక్కువ తెలుసు. దాని గురించి కొంచెం డీటెయిల్‌గా చెప్తే బాగుంటుందని అనిపించింది. అది ఈ సినిమాలో చూస్తారు.

**రోషన్ శ్రీదేవి క్యారెక్టర్స్ గురించి?**
ఈ సినిమాలో అన్ని పాత్రలని ఆడిషన్స్ చేసి తీసుకున్నాం. చందు పాత్ర ప్లే చేయడానికి రోషన్ చాలా తపనపడ్డాడు. సెలెక్ట్ అయిన తర్వాత తను చేసిన ఫాలోఅప్ అద్భుతం. చాలా ప్యాషన్ చూపించాడు. చందు పాత్రని త్వరగానే క్లోజ్ చేసాం కానీ జాబిల్లి పాత్ర కోసం చాలా సెర్చ్ చేసాం. ఒక తెలుగు అమ్మాయి కావాలి, కొత్తగా ఉండాలి, సరైన ఏజ్ కావలి, నటన తెలిసి ఉండాలి ఇలాంటి కాంబినేషన్ ఉన్న అమ్మాయి కోసం చూస్తున్నప్పుడు ఒక దశలో దొరకదేమో అనుకున్నాం. అలాంటి సమయంలో నా ఫ్రెండ్ ఒక ఇన్స్టా ప్రొఫైల్ పంపించాడు. అందులో రీల్స్ చూస్తున్నప్పుడు ఒక రీల్ లో తను జాబిల్లిలా కనిపించింది. అడిషనల్ చేసాం. ఆ క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది,

**ప్రియదర్శి క్యారెక్టర్ గురించి?**
ఈ సినిమా ఐడియా మొదటగా ప్రియదర్శికే చెప్పాను. ఆయనకి చెప్పిన తర్వాత ఈ సినిమాని నేనే చేస్తాను. ఇంకా ఎవరికీ చెప్పొద్దు అన్నారు. ఆయనకే చెప్పాను. ఆయనతోనే చేశాను. ప్రియదర్శితో నాకు చాలా క్లోజ్ అసోషియేషన్. చాలా ఫ్రెండ్లీగా వుంటాం. తనతో అన్నీ షేర్ చేసుకోగలను.

**శివాజీ క్యారెక్టర్ గురించి?**
శివాజీ మంగపతి క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ప్రతి ఫ్యామిలీలో అలాంటి ఒక క్యారెక్టర్ ఉంటుంది. ఇలాంటి ఒక సంఘటన జరిగినప్పుడు ప్రతి ఒక్కరు మంగపతి అవుతారు. రియల్ లైఫ్ క్యారెక్టర్ లా ఉంటుంది.

**టెక్నికల్‌గా సిన్మియా ఎలా వుంటుంది?**
ఈ కథ అనుకున్నప్పుడే టెక్నికల్ మంచి స్టాండర్డ్‌గా వుండాలని ఫిక్స్ అయ్యాం. విజయ్ బేబీతో ప్రూవ్ చేసుకున్నారు. ఈ సినిమాకి కూడా బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు.

**పరిశ్రమలో మీ జర్నీ గురించి?**
ఇంతకు ముందు అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఊర్వశివో రాక్షసివో చేశాను, రారా క్రిష్ణయ్యా సినిమాలు చేశాను. ఓ షార్ట్ ఫిల్మ్ చేశాను. దానికి బెస్ట్ డైరెక్టర్ అవార్డ్ వచ్చింది.

**ప్రొడక్షన్ సైడ్ సపోర్ట్ ఎలా వుంది?**
దీప్తి సినిమాకి కావాల్సిన ప్రతిది సమకూర్చారు. ఏది ఎప్పుడు చేస్తే ఇన్ టైంలో ప్రాజెక్ట్ ఫినిష్ అవుతుందో అన్నీ పక్కాగా ప్లాన్ చేశారు. వాల్ పోస్టర్ సినిమాలో చేయడం నా అదృష్టం.

**నాని ఈ సినిమా ఖచ్చితంగా హిట్ అయి తీరుందని చెప్పడానికి కారణం?**
నాని సినిమా చూశారు. సినిమాపై ఆయనకి వున్న కాన్ఫిడెన్స్ అది. నాని సినిమా చూసి ప్రౌడ్ అఫ్ యూ జగదీశ్ అన్నారు. అది నాకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్.


దర్శకుడు రామ్ జగదీష్

# 'దిల్ రూబా' ప్రి రిలీజ్ ఈవెంట్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా దిల్ రూబా. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దిల్ రూబా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రూబా సినిమా ఈ నెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ మాట్లాడుతూ, దిల్ రూబా ఒక యూత్ ఫుల్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్ టైనర్. రెండేళ్లపాటు ఈ సినిమా కోసం ప్యాషనేట్‌గా కష్టపడ్డాం. ఒక యంగ్ టీమ్ ప్యాషనేట్‌గా కష్టపడితే సినిమా ఎంత బాగా వస్తుందనేందుకు దిల్ రూబానే ఎగ్జాంపుల్ అన్నారు. డీవోపీ డేనియల్ విశ్వాస్ మాట్లాడుతూ, దిల్ రూబా చిత్రంలో పనిచేసిన అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్ రవికి, సారెగమాకు థ్యాంక్స్. ఈ సినిమాకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా గట్టిగా నిలబడింది ప్రొడ్యూసర్ రవి. ఆయనకు సినిమా అంటే ప్యాషన్. హీరో కిరణ్‌తో నేను ఎస్ఆర్ కల్యాణమండపం, క సినిమాలు చేశాను. ఆ రెండూ సక్సెస్ అయ్యాయి. ఈ థర్డ్ ఫిలిం దిల్ రూబా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. కొరియోగ్రాఫర్ జితు మాట్లాడుతూ, నేను కిరణ్ గారికి చేసిన ఫస్ట్ మూవీ దిల్ రూబా. ఈ చిత్రంలో అగ్గిపుల్లె సాంగ్‌కు కొరియోగ్రఫీ చేశాను. మాస్టర్ మీ డ్యాన్సింగ్ స్టైల్ బాగుంటుంది. మీరు ఎలాంటి స్టెప్స్ ఇచ్చినా చేస్తాను అని కిరణ్ ఎంకరేజింగ్‌గా చెప్పేవారు. ఆయన ఇచ్చిన కాన్ఫిడెన్స్‌కు థ్యాంక్స్ అన్నారు. కొరియోగ్రాఫర్ ఈశ్వర్ పెంటి మాట్లాడుతూ, దిల్ రూబా సినిమాలో హే జింగిలీ పాటకు కొరియోగ్రాఫ్ చేశాను. ఈ పాటలో కిరణ్, రుక్సర్ డ్యాన్సింగ్ కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయ్యింది. ఈ పాట చేసే అవకాశం ఇచ్చిన మా జూనియర్ పూరి జగన్నాథ్ మా డైరెక్టర్ విశ్వకరుణ్‌కి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు. డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, దిల్ రూబాకు ఈ టీమ్ ఎంతో కష్టపడ్డారు. కిరణ్ అన్నతో సహా మీ అందరి కష్టం మంచి రిజల్ట్ ఇస్తుందని నమ్ముతున్నా. సమ్మతమే సినిమా తర్వాత నేను కథలు రాసి ప్రయత్నాలు చేస్తుంటే కిరణ్ అన్న ఎంతో ధైర్యం చెప్పారు. పాజిటివ్ ఆటిట్యూడ్ ఉన్న కిరణ్ అన్నకు మంచే జరుగుతుంది అన్నారు.



# హర్యానా నగరపాలికల్లో బిజెపి హవా!



**ఛండీఘర్, మార్చి 12:** హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించింది. అదే కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పతనం ప్రారంభం అయింది. పది మేయర్ ఎన్నికల్లో బిజెపి తొమ్మిది మేయర్ పదవులను చేజిక్కించుకుంది. వీటిలో గురుగ్రామ్, రోహ్‌తక్ నగరపాలికలు కూడా ఉన్నాయి. ఈ మున్సిపాలిటీలు మాజీ సిఎం భూపీందర్‌హుడాకు మంచి పట్టున్ననగరాలు. హర్యానాలో సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ సిఎం రాష్ట్ర కాంగ్రెస్‌లో పట్టుఉన్నప్పటికీ స్థానిక ఎన్నికల్లో అవేమీ ఫలితాలివ్వలేదు. మనేసార్‌లో స్వతంత్ర అభ్యర్థి డా.ఇందర్‌జీత్ యాదవ్, బిజెపి రెబెల్ నాయకుడుగెలిచారు. దీనితో మొత్తం తొమ్మిది మేయర్ స్థానాలు గెలుచుకున్నా పదోస్థానం కూడా బిజెపి తమ పరిధిలోనిదేనని చెపుతున్నారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ విజయోత్సవ వేడుకలు నిర్వహించి ప్రజలు ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వానికే మద్దతుచెపుతున్నారని రుజువు అయిందని, రాష్ట్రప్రజలకు తాను హృదయపూర్వక కృతజ్ఞతలు చెపుతున్నాని నాయబ్‌సింగ్ వెల్లడించారు. స్థానిక సంస్థల్లో విజయం కూడా బిజెపిదే కావడంవల్ల నరేంద్రమోడీ లక్ష్యం వికసిత్ భారత్, అభివృద్ధిచెందిన భారత్ సాధనకు

## ఒక్కసీటూ గెలవలేకపోయిన కాంగ్రెస్

ఈ ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం దోహదం చేస్తుందని అన్నారు.హర్యానా విద్యాశాఖమంత్రి మహీపాల్‌ధండా రాష్ట్రంలో మరింతగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ప్రజల తీర్పునకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అసెంబ్లీఎన్నికల్లో ఓటమి పాలయిన కాంగ్రెస్ పార్టీ ఈసారి స్థానిక ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. ఈసారి కూడా కాంగ్రెస్ పరంగా అందరు అభ్యర్థులను పోటీకి దించినా ఫలితం లేకపోయింది. గురుగ్రామ్ మేయర్‌కోసం గట్టిపోటీ ఇచ్చినా బిజెపికే దక్కింది. అంతేకాకుండా బిజెపి రాష్ట్రంలో కీలక నాయకులు అందరినీ దించింది. రాజస్థాన్ సిఎం, ఢిల్లీ సిఎం రేఖా గుప్తాలను కూడా ప్రచారానికి దించారు. కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ మాజీ డిప్యూటి సిఎం సచిన్‌పైలట్; దీపీందర్‌సింగ్ హూడాలతోనే ప్రచారం నెగ్గుకొచ్చింది. అయినా ఫలితాలు ఏకపక్షంగానే అన్నింట్లోనూ బిజెపియే గెలిచింది. గురుగ్రామ్‌లో ప్రస్తుతమేయర్ రాజ్‌రాని కాంగ్రెస్‌కు చెందిన సీమా పహూజాను లక్షోట్లపైచిలుకు మెజారిటతో గెలిచారు. రోహ్‌తక్ మేయర్ సీటులో కూడా కాంగ్రెసక్ష ఓటమి పాలయింది. పంచముఖ పోటీ వచ్చినప్పటికీ బిజెపికే పట్టం కట్టారు. ఇక్కడ ఈ రెండుపార్టీలతోపాటు ఆఫ్, ఐఎన్ఎల్డీ, స్వతంత్రులమధ్య పోటీ జరిగింది. బిజెపికి చెందిన రామ్ అవతార్ లక్ష ఓట్లతో గెలిస్తే కాంగ్రెస్ సూరజ్‌మిల్ కిలోయి 45వేల ఓట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బిజెపి అంబాలా, ఫరీదాబాద్‌లలోకూడా గెలిచింది. షైలజా సచ్‌దేవ మేయర్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అమిషా చావ్లా 20,487 ఓట్లతో ఓటమి చవిచూస్తే ఫరీదాబాద్‌లో పర్వీన్ జోషి కాంగ్రెస్‌కు చెందిన లతారాణిని ఓడించారు. అదేవిధానంలో హిసార్,కర్నాల్ పానిపట్‌లలోకూడా బిజెపిఅభ్యర్థులేగెలిచారు. హిసార్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కృషన్ సింగ్లాను ప్రవీన్ పోప్లి ఓడించగా కర్నాల్‌లో బిజెపి రేణు బాలాగుపాత కాంగ్రెస్‌అభ్యర్థి మనోజ్ వాధ్వాను ఓడించారు. పానిపట్‌లో బిజెపి కోమల్‌సైని కాంగ్రెస్ అభ్యర్థి సవితా గార్గ్‌ను చిత్తుచేసారు. సీనియర్ బిజెపినేత రాజీవ్‌జైన్ కాంగ్రెస్‌కు చెందిన కోమల్ దీవాన్‌తో పోటీపడి సోనిపట్‌లో గెలిచారు. యమునా నగర్‌లో బిజెపి సుమన్ కాంగ్రెస్‌కు చెందిన కిర్నాదేవిని ఓటమి పాలుచేసారు.

### బంగ్లాలో మాజీ ప్రధాని
# హసీనా ఆస్తులు సీజ్



**ఢాకా, మార్చి 12:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్‌లో ఉన్న హసీనా ఆస్తులతోపాటు ఆమె కుటుంబసభ్యుల ఆస్తులను సీజ్ చేయాలని అక్కడి న్యాయస్థానం ఆదేశించింది. బంగ్లాలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకన్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు 5న హసీనా తన ప్రధానిపదవికి రాజీనామాచేసి దేశం వీడి ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అవినీతి నిరోధక సంఘం డిప్యూటి డైరెక్టర్ మోనిరుల్ ఇస్లాం హసీనా ఆస్తులు సీజ్‌చేసేందుకు ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై మంగళవారం మెట్రోపాలిటన్ సీనియర్ ప్రత్యేక న్యాయమూర్తి జాకీర్ హుస్సేన్ విచారణచేసి హసీనాకు చెందిన సుధాసదన్ ఇంటితో సహా ఆమె కుటుంబసభ్యులు ఆస్తులు సీజ్‌చేసేందుకు ఉత్తర్వులు జారీచేసారు. హసీనా భర్త, దివంగత అణుశాస్త్రవేత్త ఎంఎ వాజెద్ మియాకు సుధామియా అనే మరోపేరుంది. దీనితో ఆమె ఇంటికి సుధాసదన్ అని పేరుపెట్టుకున్నారు.

ఈ నివాసంలో హసీనా కొడుకు సాజిద్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ వుతుల్, సోదరి షేక్ రెహానా, ఆమె కుమార్తెల ఆస్తులు కూడా ఉన్నాయి. వీరిపై ప్రయాణ నిషేధాన్ని విధించారు. హసీనా ఆమె కుటుంబసభ్యులకు చెందిన 124 బ్యాంకు ఖాతాల జప్తునకు ఆదేశించింది. వీటిల్లో సుమారు 600 కోట్ల టాకావరకూ ఉన్నట్లు తేల్చారు. హసీనా దేశం వీడినతర్వాత మహ్మద్‌యూనస్ నేతృత్వంలోని తాత్కాలి ప్రభుత్వం హసీనాతోపాటు ఆమె హయాంలోని మాజీ మంత్రులు, సలహాదారులు పలువురు అధికారులు మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారంటూ కేసులునమోదు చేసారు. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేర విచారణట్రిబ్యునల్ అరెస్టువారంట్లు జారీచేసింది.ఆమెను అప్పగించాలని తాత్కాలికప్రభుత్వం భారత్‌కు లేఖరాసింది.



## భారత్‌పర్యటనకు వస్తున్న జెడివాన్స్, ఉష చిలుకూరి

**న్యూయార్క్, మార్చి 12:** అమెరికా ఉపాధ్యక్షుడు జెడీవాన్స్ త్వరలోనే భారత్ పర్యటనకు వస్తునన్నట్లు సమాచారం. భార్య ఉష చిలుకూరితో కలిసి ఈనెలాఖరు లేదా వచ్చే నెల ఆరంభంలో భారత్‌కు రానున్నారని విశ్వసనీయ వర్గాలకథనం. ఉపాధ్యక్ష బాధ్యతలు అందుకున్న తర్వాత వాన్స్ చేపడుతున్న రెండో విదేశీ పర్యటన ఇదే కానుంది. గత నెల ఆయన ఫ్రాన్స్ జర్మనీ దేశాలకువెళ్లారు. తెలుగుమూలాలున్న ఉష సెకండ్‌లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రానుండటం ఇదే తొలిసారి. ఉష చిలుకూరి అమెరికాలో పుట్టిన తెలుగమ్మాయి అన్న సంగతి తెలిసిందే. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణజిల్లా పామర్రుకు దగ్గరల్లోని ఒక కుగ్రామం. తల్లితండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికాకు వెళ్లిపోయారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషాచిలుకూరి పుట్టి పెరిగారు. యేల్ వర్సిటీనుంచి చరిత్రలో బ్యాచిలర్‌డిగ్రీ, కేంబ్రిడ్జి యూనివర్సిటీనుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేసారు. న్యాయ సంబంధమైన విభాగాల్లో సుదీర్ఘ కాలం పనిచేసారు. యేల్‌లో ఉషా, జెడ వాన్స్‌లు తొలిసారి కలుసుకున్నారు. వారి పరిచయం ప్రేమగామారి2014లో కెంటకీలో వారుఒక్కటయ్యారు. హిందూ సాంప్రదాయంలో వీరి వివాహం జరిగింది. ముగ్గురు సంతానం.రాజకీయాల్లో వాన్స్‌కు ఉష అడుగడుగునా అండగా నిలిచారు. గత ఏడాది ఎన్నికల సమయంలో కూడా వాన్స్ తరపున చురుగ్గాప్రచారంచేసి ఆమె మీడియా దృష్టిని ఆకర్షించారు.

## ఢిల్లీ ఎల్జీపై కేసుల ఉపసంహరణ!



**న్యూఢిల్లీ, మార్చి 12:** దేశ రాజధాని ఢిల్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. గతంలో లెఫ్టినెంట్ గవర్నర్ ఢిల్లీ ప్రభుత్వం మధ్య పలు విషయాల్లో వివాదాల కారణంగా నమోదైన కేసులను ఉపసంహరించుకునేందుకు సిఎం రేఖా గుప్తా నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్లు నజీబ్‌జంగ్, అనిల్ బైజల్, వికె సక్సేనా మధ్య కొన్ని అంశాలపై అభిప్రాయాలు కుదరలేదు. విభేదాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్, ఢిల్లీ జల్ బోర్డు నిధులు, అల్లర్ల కేసులో న్యాయవాదుల నియామకం, విదేశాల్లో ఉపాధ్యాయ శిక్షణ, యమునానది కాలుష్యంపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు ఇలా తదితరవిషయాల్లో గవర్నర్లు, ప్రభుత్వం మధ్య వివాదాలుతలెత్తాయి.గవర్నర్ ప్రభుత్వ కార్యక్రమాలకు ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగిస్తున్నారంటూ నాడు సిఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ఆరోపించారు. అతిశీ హయాంలోనూ ఇదేజరిగింది. ఈ నేపథ్యంలోనే గవర్నర్లకు వ్యతిరేకంగా కేసులు నమోద య్యాయి. వారికి వ్యతిరేకంగా ఉన్న కేసులు, న్యాయపరమైన చిక్కులను విప్పేందుకు బిజెపి ప్రభుత్వం యోచిస్తోంది. కేసులను ఉపసంహరించేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# నా హయాంలోనే మహిళల సంక్షేమానికి కృషి



### 2005కు ముందు మహిళలు వీధుల్లోకి రాలేని పరిస్థితి
### నితీశ్ వ్యాఖ్యలపై మండిపడిన మాజీ సిఎం రబ్రీదేవి

**పాట్నా, మార్చి 12:** అసెంబ్లీఎన్నికలకు సమాయత్తం అవుతునన బీహార్‌లో రాజకీయ పార్టీల మధ్య వాడివేడి విమర్శలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, రాష్ట్రీయ జనతా దళ్ నేత రబ్రీదేవిల మధ్య పదునైన మాటల యుద్ధం కొనసాగుతోంది. మండలిలో కుమార్, ఆర్జేడి మాజీ సిఎం బీహార్ మహిళలకోసం ఏమీచేయలేదని విమర్శించారు. లాలూయాదవ్, ఆర్జేడిల పాలనలో మహిళలకోసం ఏమీ చేయలేదన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. ఆయన పదవి నుంచి దిగిపోయేముందు ఆయన భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రినిచేసారని అదికూడా పదవిని కాపాడుకోడానికేనని ఎద్దేవా చేసారు. అంతేకాకుండా అరెస్టు వారంట్లు రావడంతో తప్పని పరిస్థితుల్లోనే సిఎం పదవిని వీడినట్లు చెప్పారు. దీనిపై ఆర్జేడి అధినేత్రి మాజీ సిఎం మండిపడ్డారు. నితీశ్ వ్యాఖ్యలను చూస్తుంటే ఆర్జేడిహయాంలో మహిళలు వీధుల్లో నగ్నంగా తిరిగారా అని ప్రశ్నించారు. మండలిలో విపక్షనేత రబ్రీదేవి నితీశ్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఆర్జేడినుంచి విడిపోయిన మిత్రుడు నితీశ్‌కుమార్ మండిపడటాన్ని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్జేడిహయాంలో ప్రజలు సాయంత్రం అయితే చాలు వీధుల్లో తిరిగేందుకు భయపడేవారని ఇపుడు రాత్రి పదిగంటలు దాటినా తిరగగలుగుతున్నారని ఎద్దేవాచేయడాన్ని ఆమె తీవ్రనిరసన వ్యక్తంచేసారు. దీనితో నితీష్‌కుమార్‌ను భాంగ్రి అని వ్యాఖ్యలుచేసిన రబ్రీదేవి భంగు సేవించి అసెంబ్లీకి వచ్చే ముఖ్యమంత్రి మహిళలపట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఆయన మహిళలను అవమానిస్తున్నారని, 2005కు ముందు మహి ళలు బీహార్‌లో దుస్తులు వేసుకోగలిగారా అన్న ట్లుగా నితీశ్ వ్యాఖ్యలున్నాయని, అయితే నితీశ్ కుమార్ కుటుంబ సభ్యులు నగ్నంగా తిరిగారా అని తాను సిఎంను అడుగుతున్నాని రబ్రీదేవి ఆగ్రహంవ్యక్తంచేసారు. తమ హయాంలో వెనుకబడిన తరగతులకు ఏంచేసామన్నది బీహార్ ప్రజలకు తెలుసునన్నారు. జెడియులోని కొందరు పార్టీనాయకులు కుమార్‌ను రెచ్చగొట్టి ఈ వ్యాఖ్యలు చేయిస్తున్నారని, వారే సిఎంకు ఏంమాట్లాడాలన్నది బోధిస్తున్నారని ఆతని పార్టీలో నాయకులవల్లనే ప్రజల్లో చులకన అయిపోయారని మండిపడ్డారు. బీహార్‌రాష్ట్రానికి తొలిసిఎం మా తల్లి రబ్రీదేవి అని నితీష్‌కుమార్ పదవికోసం పదేపదేపాకులాడే వ్యక్తి అని ఆ దేవుడు ఆయనకు సత్వరమే స్వాంతన చేకూర్చాలని ఆకాక్షిస్తున్నట్లు చెప్పారు. 1990ల్లో నితీష్‌కుమార్ జెడియు రాజకీయాల్లో కీలకంగా నిలిచారు. యాదవ్ మనిషిగా కొనసాగిన నితీశ్ ఆతర్వాత విడిపోయిసొంతంగా జడియు పెట్టుకున్నారు.

2005లో ముఖ్యమంత్రి కాగలిగారు. తన రాజకీయ ప్రత్యర్థితో మళ్లీ 2015 ఎన్నికల్లో టైఅప్ పెట్టుకుని మెజార్టీతో గెలిచారు. ఎన్నికల నంతరం రెండేళ్లకు కుమార్ కూటమినుంచి బయటకు వచ్చి బిజెపితో కలిసి మళ్లీ సీఎం కాగా జెడియు బిజెపి కలిసి 2020 ఎన్నికల్లో పోటీ చేసాయి. కుమార్ రెండేళ్లపాటు నలిగిపోయి మళ్లీ విపక్ష కూటమికి వెళ్లిపోయారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోజెడియు చీఫ్ మళ్లీ ఎన్డీయే కూటమిలోకి వచ్చేసారు. మళ్లీ బిజెపి ఆయనకు మద్దతివ్వడంతో తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఆశించే అభ్యర్థులు తప్పనిసరిగా తమిళం నేర్చుకోవాలి



### - మద్రాస్ హైకోర్టు

**చెన్నై, మార్చి 12:** కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా సూత్రం అమలును రాష్ట్రంలోని రాజకీయ, సినీ ప్రముఖులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తమిళ భాషలో నిర్వహించిన పరీక్షలో విఫలమైనందున తనను తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగం నుంచి తొలగించిందని ఆరోపిస్తూ ఎం.జయకుమార్ అనే వ్యక్తి మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. తన తండ్రి నావికాదళంలో పని చేస్తుండడం వల్ల తాను సిబిఎస్ఇ పాఠశాలల్లో చదివానని, అందువల్ల తమిళం నేర్చుకోవడానికి వీలుపడలేదని పేర్కొన్నాడు. కాగా న్యాయస్థానం అతడి పిటిషన్‌ను తోసిపుచ్చింది. తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే అభ్యర్థులు తప్పనిసరిగా తమిళం రాయడం, చదవడం నేర్చుకోవాలని మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగాలకు తమిళం తప్పనిసరి అని న్యాయస్థానం పేర్కొంది. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి పని చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులకు మాతృభాష అయిన తమిళం తెలియకపోతే రోజువారీ పనులను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర భాష వచ్చి ఉండాలని లేకపోతే వారు తమవిధులను సమర్థవంతంగా నిర్వహించలేరని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ కేసును ఆరు నెలలపాటు వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో భాషా యుద్ధం తీవ్రమవుతున్న సమయంలో కోర్టు ఈవ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. తమిళభాషకు, రాష్ట్రానికి, ప్రజలకు నష్టం కలిగించే చర్యలను అనుమతించబోమని స్టాలిన్ పేర్కొన్నారు. దీనిపై గత కొన్ని రోజులుగా కేంద్రం, తమిళనాడు రాష్ట్రానికి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

## గ్రూపులుగా విడిపోయి మిలిటెంట్లు హైజాక్

### 9 బోగీల్లో ప్రయాణీకుల మధ్యనే ఆత్మాహుతి బాంబర్లు
### 200 మందికిపైగా ప్రయాణీకులు వేర్వేరు ప్రాంతాల్లో నిర్బంధం

**కరాచి, మార్చి 12:** బెలూచిస్తాన్ వేర్పాటువాదులు కిడ్నాప్‌చేసిన జాఫర్‌ఎక్స్‌ప్రెస్‌ను విడిపించడం ఆపరేషన్ పాక్ టీమ్‌లకు కష్టంగానే మారింది. మిలిటెంట్లు ఆత్మాహుతి దాడులకు సిద్ధమై బాంబులను శరీరాలకు అమర్చుకుని ప్రయాణీకుల వద్దకు చేరడం భద్రతా దళాలకు సవాల్‌గా నిలిచింది. ప్రయాణీకులను వారు మానవ కవచాలుగా మార్చుకున్నట్లు పాక్‌భద్రతా దళాలు చెపుతున్నాయి. 48గంటలపాటు వారి డిమాండ్ పరిష్కారానికి గడువు ఇచ్చారు. ఇప్పటికే మిలిటెంట్లు రైల్వే పట్టాలను పూర్తిగా పేల్చేసారు. వైమానిక దాడులు ఆపేయాలని బలోచ్ మిలిటెంట్లు హెచ్చరించారు. తమవద్ద ఉన్న బందీలు ప్రాణాలు పోతాయన్నారు. మాజీద్‌బ్రిగేడ్; ఎస్టీవోఎస్, ఫతేస్క్వాడ్, జైరాబ్ యూనిట్లకు చెందిన ఫైటర్లు సైనికదళాలను ప్రతిఘటిస్తున్నాయి. ఎలాంటి సైనికచర్య చేపట్టినా వినాశకర పరిణామాలు ఉంటాయన్నారు. బందీల్లో పాక్ ఆర్మీ కెప్టెన్ ర్యాంక్ అధికారి ఉన్నాడు. ఆతడితోపాటు కొందరు పారామిలిటరీ సిబ్బంది కూడా ఉన్నారు. బందీల్లో పాక్ భద్రతా సిబ్బంది, పాజంబ్ వాసులనే బలోచ్‌మిలిటెంట్లు లక్ష్యంగా చేసుకున్నారు. హైజాక్‌ప్రాంతం పర్వతప్రాంతం కావడంతో పాక్ సైన్యానికి ప్రతికూలం అయింది. చిన్నచిన్న గ్రూపులుగావిడిపోయి వారిని గుర్తించి మట్టుపెట్టడంకూడా ఇబ్బందిగానే ఉంది. అలాగే మిలిటెంట్లు శాటిలైట్‌ఫోన్లు వాడుతు న్నట్లు తేలింది. సూత్రదారులు మాత్రం ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నారు. ఇదిలాఉంటే వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాక్ ప్రభుత్వం వెల్లడించింది. క్వెట్టానుంచి ఖైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ వెళుతుంగా మార్గ మధ్యంలో ఈ హైజార్ చోటుచేసుకుంది. మొత్తం తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణీకులున్నారు. మిలిటెంట్లుగ్రూపులుగా విడిపోవడంతో ఆపరేషన్ కష్టం అవుతోంది. మొత్తం 70నుంచి 80మంది వేర్పాటువాదులు పాల్గొన్నారని అంతర్గత వ్యవహారాల మంత్రి తెలిపారు.

## 27 మంది హైజాక్ ఉగ్రవాదుల హతం




**బలోచిస్తాన్, మార్చి 12:** పాకిస్థాన్‌లోని బలోచిస్తాన్‌లో జాఫర్‌ఎక్స్‌ప్రెస్ రైలుహైజాక్ చేసిన సంఘటనలో 27 మంది ఉగ్రవాదులను పాక్ ఆర్మీ మట్టుపెట్టింది. సుమారు 155 మందిప్రయాణీకులను ఆ రైలునుంచి రక్షించారు. మస్కఫ్ టన్నెల్ వద్ద ఆ రైలును దుండగులు అడ్డుకున్నారు. ట్రాక్‌ను పేల్చి డ్రైవర్‌ను షూట్ చేసి రైలును ఆపివేసారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. క్వెట్టానుంచి పెషావర్ రైలు బయలుదేరిన సమయంలో సుమారు 450 మందికిపైగా ప్రయాణీకులున్నారు. తాజా ఆపరేషన్‌లో పది మంది భద్రతా సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. చివరి మిలిటెంట్‌ను హతమార్చేవరకూ ఆపరేషన్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. పంజాబ్‌సింధ్ ప్రాంతాల నుంచి బలోచిస్తాన్ వెళ్లే అన్ని రైళ్లను రెస్క్యూ ఆపరేషన్‌వల్ల రద్దుచేసినట్లు పాకిస్తాన్ రైల్వే వెల్లడించింది.

బుధవారం జాఫర్‌రైలునుంచి 57 మందిని రక్షించామని, వారిని క్వెట్టాకు తరలించామన్నారు. మరో 23 మంది ప్రయాణీకుల్ని మ్యాచ్‌కు పంపించారు. భద్రతా దళాలు రెస్క్యూ ఆపరేషన్‌చేపట్టాక మిలిటెంట్లు చిన్న గ్రూపులుగా విడిపోయారన్నారు. ముందు మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చివేసారన్నారు. ఆఫ్ఘన్‌లో ఉన్న మాస్టర్‌మైండ్‌తో హైజాక్ నిందితులు టచ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాంబులతో ట్రాక్‌పేల్చివేసిన తర్వాత మస్కఫ్ టన్నెల్‌కు సమీపంలో రైలు ఆగిపోయింది. ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ బోర్డర్ సమీపంలో ఉనన పర్వత ప్రాంతాల్లో రైలును ఉగ్రవాదులు అధీనంలోకి తీసుకున్నారు.

# బోగస్ ఉద్యోగుల రికార్డుతో 2.2 మిలియన్ డాలర్లు కైంకర్యం

## షాంఘై టెక్‌సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ నిర్వాకం

**బీజింగ్, మార్చి 12:** కంపెనీలో 22 మంది బోగస్ ఉద్యోగులను సృష్టించి మానవవనరుల విభాగం మేనేజర్ మొత్తం 2.2 మిలియన్ డాలర్లు కొట్టేసిన సంగతిని కంపెనీ ఆలశ్యంగా గుర్తించింది. అసలు ఉద్యోగులే లేకుండా 22 మందిని బోగస్ ఉద్యోగులను సృష్టించి హెచ్‌ఆర్ మేనేజర్ ఈనిర్వాకానికి పాల్పడినట్లు తేలింది. తాత్కాలిక వర్కర్లుగా వీరిని సృష్టించారు. ఒక టెక్ సంస్థలో పనిచేసిన హెచ్‌ఆర్‌మేనేజర్ తానే ఉద్యోగుల నియామకాలు, జీతాల చెల్లింపులు పర్యవేక్షిస్తుండటంతో సులువుగా బోగస్ పనులుచేసినట్లు తేలింది. చైనాలోని షాంఘై టెక్‌కంపెనీ మేనేజర్ యాంగ్ ఒక బోగస్ ఎంప్లాయీ రికార్డును తయారుచేసింది. సన్ పేరిట జీతాల చెల్లింపుల కోసం దరఖాస్తుచేసాడు. ఆ తర్వాత ఆతడు ఆనిధులను బ్యాంక్ కార్డుకు బదలీచేసి మొత్తం తన నియంత్రణలోనే ఉంచుకున్నాడు. అయితే తనపేరున కాకుండా వేరొకరిపేరిట ఈ నిర్వాకానికి పాల్పడ్డాడు. సన్ జీతండిపాజిట్ ఎందుకు చేయలేదన్న అంశంపై విచారణ ప్రారంభించిన లేబర్ సర్వీసెస్‌కంపెనీ యాంగ్ ఇందుకు జాప్యం చేసినట్లు తేలింది. అంతేకాకుండా 2014నుంచి కూడా యాంగ్ బోగస్ ఉద్యోగుల రికార్డు కొనసాగిస్తూ నిధులను కాజేస్తున్నట్లు కూడా గుర్తించారు. మొత్తం 16 మిలియన్ల యువాన్లు అంటే భారతీయ కరెన్సీలో 19కోట్ల 22 లక్షల 42 వేల 560రూపాయలు కొట్టేసాడని తేలింది. జీతాలు, ఇతర పరిహారాల రూపంలో ఈమొత్తం కాజేసినట్లు తేలింది. అయితే ఈ ఘోస్ట్‌ఉద్యోగుల ఒక్కొక్కరి జీతభత్యాల వివరాలు మాత్రం వెల్లడించలేదు. 2022లో ఈకుంభకోణం బయటపడింది. సన్‌పై నిఘా ఉంచిన కంపెనీ ఖచ్చితమైన హాజరు రికార్డును కొనసాగించడం సమయానికే జీతాల చెల్లింపులు అందుకుంటున్నట్లు తేలింది. అయితే ఈ పేరుగల వ్యక్తిని ఎప్పుడూ ఆఫీసులో చూడలేదు. రికార్డులు, బ్యాంకు లావాదేవీలను పరిశీలించిన తర్వాత యాంగ్స్ ఎనిమిదేళ్లపాటు ఘోస్ట్ ఉద్యోగులను కొనసాగించినట్లు తేలింది. ఈమోసం కేసులో రుజువు అయితే యాంగ్‌కు పదేళ్లజైలు శిక్షపడుతుంది. ఆయనకున్న హక్కులన్నింటినీ తొలగించి ఏడాదిజీతం జరిమానాగాచెల్లించాల్సి ఉంటుంది. అలాగే వీటితోపాటు తానుకాజేసిన 1.1 మిలియన్ యువానుల సొమ్ము వెనక్కి ఇవ్వాలి. యాంగ్ చాలా ఘటికుడని కంపెనీనుంచి ఎంతో సొమ్ము దోచేసాడని, నిజమైన ఉద్యోగులు జీతాలురాక ఇబ్బందులు పడుతున్నారని నెటిజన్లు కామెంట్లు కుమ్మరించారు.

# 'పిల్లల్ని కనండి.. కానీ ఎక్కువ మందిని వద్దు..'

## సామూహిక వివాహ వేడుకలో తమిళనాడు డి.సిఎం ఉదయనిధి స్టాలిన్




**చెన్నై, మార్చి 12:** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని అక్కడి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఉదయనిధి 72 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. 2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది. రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిథ్యం లభించేలా పార్లమెంటులో, అసెంబ్లీలో సీట్లుండేలా చూసే ప్రక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాల రేటును నియంత్రిస్తూ వస్తున్నాయని దీని మూలంగా పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో వాటి వాటా తగ్గే అవకాశం ఉంది అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్ర జనాభా 7 కోట్లు కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ అమల్లోకి వస్తే ఆ సంఖ్య 31కి తగ్గుతుందని ఆయన అన్నారు. అయితే ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం 100కు పైగా సీట్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రకారం చూస్తే రాష్ట్ర జనాభా కూడా అధికంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ నవ దంపతులు అత్యవసరంగా పిల్లల్ని కనాలనికోరిన విషయం తెలిసిందే.

ఆట

# టీమిండియాకు సవాళ్లు

## పునర్నిర్మాణంపై దృష్టి.. టెస్ట్ జట్టులో మార్పులు

## ప్రధాన కోచ్ గంభీర్‌కు ఇప్పుడే అసలు పరీక్ష




**న్యూఢిల్లీ:** రాబోయే రెండేళ్లలో భారత క్రికెట్‌లో కీలక మార్పులు జరగనున్నాయి. ఇదే సమయంలో మూడు అతి పెద్ద సవాళ్లు కూడా ఎదుర్కోవాల్సి రానుంది. ఈ నేపథ్యంలో గంభీర్‌కు అసలు ఆట ఇప్పుడే మొదలైంది. గతేడాది జులైలో రాహుల్ ద్రవిడ్ రిటైర్ అయ్యాక గంభీర్ ప్రధానకోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ ఎనిమిది నెలల్లో ఛాంపియన్స్ ట్రోఫీ వంటి అద్భుత విజయాలతో పాటు, 6ఘోరమైన టెస్ట్ ఓటములు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు కోచ్‌గా గంభీర్ మొదటి దశ ముగిసింది. గంభీర్‌కి నిజమైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతోంది. ప్రధానంగా ఇంగ్లండ్‌లో రాబోయే టెస్ట్‌సిరీస్, భారత్ శ్రీలంకలో 2026 టీ20 ప్రపంచ కప్, దక్షిణాఫ్రికాలో 2027 వన్డే ప్రపంచ కప్‌కు సంబంధించి కీలక మార్పులు, నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గంభీర్ ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో బలమైన టి20 జట్టును నిర్మించాడు. ఎటాకింగ్ స్టైల్‌లో జట్టు అద్భుత విజయాలు నమోదు చేస్తోంది. దీంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా లేని లోటు కనిపించడం లేదు. అభిషేక్ శర్మ వంటి కొత్త ప్లేయర్ వెలుగులోకి వచ్చాడు. వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌తో బౌలింగ్ ప్రమాదకరంగా కనిపిస్తోంది. సంజుశాంసన్ ఫామ్ అందుకోవడం కలిసొచ్చే అంశం. రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్‌తో బ్యాటింగ్ డెప్త్ మరింత పెరుగుతుంది. హార్దిక్ పాండ్య, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్, శివమ్ దూబే వంటి ఆల్ రౌండర్లు అదనపు బలంగా ఉన్నారు. అలాగే వన్డే క్రికెట్‌లో సవాళ్లు ఎదురుకానున్నాయి. దీంతో వన్డే జట్టుపై మరింత దృష్టి పెట్టాలి. రోహిత్, కోహ్లి ప్రస్తుతానికి రిటైర్‌కావడంలేదు. కానీ 2027 నాటికి టీమ్‌ఇండియాకు కొత్త విధానం అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీలో గంభీర్ నలుగురు స్పెషలిస్ట్ స్పిన్నర్లపై ఆధారపడి ప్రత్యర్థులను తక్కువ స్కోరుకు పరిమితం చేయగలిగాడు. కానీ దక్షిణాఫ్రికాలో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో భారీ స్కోర్‌లు నమోదవుతాయి. 2027 ప్రపంచకప్‌లో ఆడటం గురించి ఇప్పుడే చెప్పలేనని రోహిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దీంతో గంభీర్ బిసిసిఐ, సెలెక్టర్లను క్లియర్ రోడ్‌మ్యాప్ కోరనున్నాడు. పైగా భారతదేశ తదుపరి కెప్టెన్‌ను ఎంచుకోవడంపై మరో కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. శుభ్‌మాన్ గిల్ బలమైన వన్డే ఆటగాడు, వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ హార్దిక్ పాండ్యాకు నాయకత్వ అనుభవం ఉంది. కోచ్ వ్యూహాలను బాగా అనుసరిస్తాడు. ఆశిశ్ నెహ్రా కోచింగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కి టైటిల్ అందించాడు. ఇక గంభీర్ ముందున్న అతిపెద్ద సవాలు టెస్ట్ జట్టును పునర్నిర్మించడం. ఇంగ్లాండ్‌తో కఠిన సిరీస్ రాబోతోంది. రోహిత్, జైస్వాల్, కోహ్లి, కేఎల్ రాహుల్ ఆడితే? శుభ్‌మాన్ గిల్ పొజిషన్ ఏంటి? స్వింగ్ బౌలింగ్ కీలకమైన సిరీస్‌కు బుమ్రా, షమీ, సిరాజ్ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉంటారా? వంటి అంశాలపై ఫోకస్ చేయాలి. భారత మిడిల్ ఆర్డర్ బలహీనమైన అంశం. కరుణ్ నాయర్‌కు మరో అవకాశం లభిస్తుందా లేదా శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి రావాలా? వంటి కీలక నిర్ణయాలు గంభీర్ ముందున్నాయి.

### డబ్ల్యుపిఎల్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో..

# ఫలితంలేని 'రాయల్' గెలుపు

## 11 పరుగుల తేడాతో ముంబయి ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో చివరి గ్రూప్ మ్యాచ్‌లో వరుస పరాజయాలతో టోర్నీ నాకౌట్ రేసు నుండి నిష్క్రమించిన రాయల్ ఛాలెంజర్స్ ఎట్టకేలకు గెలిచింది. ముంబై వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 11 పరుగుల తేడాతో బెంగుళూరు గెలుపు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన బెంగుళూరు బ్యాటర్లు బ్యాటింగ్ కు స్వర్గధామమైన ఈపిచ్‌పై పరుగుల పండుగ చేసుకున్నారు. ముఖ్యంగా కెప్టెన్ స్మృతి మంధాన ఫ్యాబ్యులస్ ఫిఫ్టీ (37 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టచ్ లోకి వచ్చి, ఫామ్‌చాటుకుంది. బౌలర్లలో హేలీ మథ్యూస్‌కు 2వికెట్లుదక్కాయి. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లు ఆడి, కేవలం 9 వికెట్లకు 188 పరుగులకు పరిమితమైంది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ మెరుపు ఫిఫ్టీ (35 బంతుల్లో69,9 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో స్నేహ్ రాణా మూడు వికెట్లతో రాణించింది. ఈ మ్యాచ్‌కు ముందే నాకౌట్ రేసు నుంచి తప్పుకున్న రాయల్ ఛాలెంజర్స్ చివరి లీగ్ మ్యాచ్‌లో ఫ్రీగా ఆడింది. ముఖ్యంగా ఫామ్ కోల్పోయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న స్మృతి తన బ్యాట్‌కు పదును పెట్టింది. ఆరంభం నుంచే బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. మరో ఓపెనర్ సబ్బినేని మేఘన (13 బంతుల్లో 26, 4 ఫోర్లు, 1 సిక్సర్) తగ్గేదేలే అంటూ దూకుడుగా ఆడింది. వీరిద్దరూ 22 బంతుల్లోనే 41 పరుగులు జోడించి తుఫాన్ ఆరంభాన్నిచ్చారు. ఆ తర్వాత ఎలీస్ పెర్రీ (49 నాటౌట్) కూడా కుదురుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. స్మృతి, పెర్రీ జోడీ మెరుగ్గా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, చకచకా పరుగులు సాధించారు. ఈక్రమంలో 35 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న స్మృతి ఆ తర్వాత ఔటయ్యింది. ఆ తర్వాత వచ్చిన రిచా ఘోష్ (36), జార్జియా వారెహామ్ (31) కూడా దూకుడుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో అమెలియా కెర్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా 200 పరుగుల ఛేజింగ్ చేస్తే, నేరుగా ఫైనల్లోకి వెళతామని సమీకరణం ముందున్న వేళ, ముంబైకి ఓపెనర్లు శుభారంభాన్నివ్వ లేకపోయారు. హేలీ (19), అమెలియా (9) త్వరగా పెవిలియన్ కు చేరారు. ఈ దశలో బ్రంట్ ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగి, ఒత్తిడిని పెంచింది. అయితే మరో ఎండ్‌లో తనకు సహకారం అందించే వారు కరువయ్యారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ (20)తోపాటు మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడంతో ముంబైకి ఓటమి తప్పలేదు. చివర్లో సజీవన్ సాజన (23 నాటౌట్) రెండు సిక్సర్లతో ఆశలు రేపినా, ఆమె ఔటవడంతో ముంబై ఆశలు ఆవిరయ్యాయి. మిగతా బౌలర్లలో కిమ్ గార్త్, పెర్రీలకు 2 వికెట్లు, హీథర్ గ్రాహమ్, జార్జియ వారెహామ్‌లకు చెరో వికెట్ లభించింది. స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది.








### బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో..

# లక్ష్యసేన్ శుభారంభం

## మాళవిక ముందంజ.. ప్రణయ్ పరాజయం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్, మాళవిక బన్సోద్ విజయాలు సాధించి ముందంజవేయగా, హెచ్‌ఎస్ ప్రణయ్ పరాజయంతో ఇంటిబాట పట్టాడు. బర్మింగ్హామ్‌లో జరిగిన బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీ పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రపంచ 15వ ర్యాంకర్ లక్ష్యసేన్ 13-21, 21-17, 21-15తో ప్రపంచ 37వ ర్యాంకర్ లి యాంగ్ సు (చైనీస్ తైపీ)పై విజయం సాధించాడు. గంటా 15 నిమిషాల పాటు సాగిన పోరు తొలి గేమ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన లక్ష్యసేన్ హోరా హోరీగా సాగిన రెండో గేమ్‌లో 17-17తో సమంగా ఉన్న సమయంలో చైనీస్ తైపీ షట్లర్ తప్పిదాలతో వరుస పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్ ఆరంభం నుంచే దూకుడు కనబర్చిన లక్ష్యసేన్. నెట్ గేమ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేసి 11-9తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే పట్టువదలని చైనీస్ తైపీ షట్లర్ 15-15తో స్కోరు సమం చేశాడు. అక్కడి నుంచి విజృంభించిన లక్ష్యసేన్ బలమైన రిటర్న్‌తో చెలరేగి వరుసగా ఆరు పాయింట్లు సాధించి ప్రిక్వార్టరుకు చేరాడు. కాగా మరో మ్యాచ్‌లో ప్రపంచ 29వ ర్యాంకర్ ప్రణయ్ 19-21, 16-21తో ప్రపంచ 17వ ర్యాంకర్ టోమా జూనియర్ పొపోవ్ (ఫ్రాన్స్) చేతిలో పరాజయం పాలయ్యాడు. 53 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రణయ్ వరుస గేమ్‌ల్లో ఓడాడు. కాగా మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ 21-13, 10-21, 21-17తో జియా మిన్ యో (సింగపూర్)పైవిజయం సాధించింది. అలాగే మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో ద్వయం 20-22, 18-21తో చెన్ చెంగ్-సెయి పెయి షాన్ జంట చేతిలో ఓడింది. మిక్స్డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్య జంట 6-21, 15-21తో జిన్ వా-చెన్ ఫెంగ్ హుయి (చైనా) ద్వయం చేతిలో ఓడింది.

### ఇండియానా ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# ప్రిక్వార్టర్స్‌కు యుకీ బాంబ్రీ జోడీ


**న్యూఢిల్లీ:** టెన్నిస్‌లో భారతదేశానికి చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని సహచరుడు స్వీడన్‌కు చెందిన ఆండ్రీ గోరాన్సన్ ఇండియన్ వెల్స్ ఓపెన్‌లో పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల డబుల్స్ రెండోరౌండ్‌లో బుధవారం భారత్-స్వీడిష్ ద్వయం పోలాండ్‌కు చెందిన జాన్ జెలిన్స్కి మరియు బెల్జియంకు చెందిన సాండర్ గిల్లెల జోడీని ఓడించింది. ఈ భారత, స్వీడన్ ద్వయం 36, 76 (7/5), 108తో జిలెన్స్కి (పోలండ్), సాండర్ గిల్లె (బెల్జియం) జంటను ఓడించింది. మొదటి సెట్‌ను 36 తేడాతో కోల్పోయిన తర్వాత, భాంబ్రీ మరియు గోరాన్సన్ బలమైన పునరాగమనం చేశారు, టై బ్రేకర్‌లో 108 తేడాతో విజయం సాధించి విజయాన్ని ముగించారు. కాగా అంతకుముందు, భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న మరియు అతని క్రొయేషియా భాగస్వామి ఇవాన్ డోడిగ్ టోర్నమెంట్ నుండి త్వరగానే నిష్క్రమించారు. పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో వారు చెక్ రిపబ్లిక్‌కు చెందిన టోమాస్ మచాక్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన జాక్ డ్రేపర్ చేతిలో 63, 64 తేడాతో ఓడిపోయారు.

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో.. దూసుకొచ్చిన రోహిత్










## మెరిసిన కుల్దీప్, జడేజా

**న్యూఢిల్లీ:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడోస్థానానికి చేరుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో బ్యాట్‌తో రాణించిన విషయం తెలిసిందే. 76 పరుగులు చేసి టీమిండియా గెలుపులో హిట్‌మ్యాన్ కీలకపాత్ర పోషించాడు. బుధవారం విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరాడు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లి ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్ బ్యాటింగ విభాగంలో టాప్ 5లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం విశేషం. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం రెండోస్థానంలో ఉన్నాడు. కాగా బౌలర్లలో టీమిండియా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా సైతం ర్యాంకింగ్స్‌లో మెరిశారు. కుల్దీప్ యాదవ్ రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరుకున్నాడు. రవీంద్ర జడేజా సైతం మూడు స్థానాలు మెరుగుపరుచుకొని పదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకకు బౌలర్ మహిష్ తీక్షణ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని ఖాతాలో 680 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రెండో స్థానంలో న్యూజిలాండ్ కెప్టెన్ మిచేల్ శాంట్నర్ ఉండగా, కేశవ్ మహరాజ్ (సౌతాఫ్రికా), బెర్నార్డ్ మార్టినస్ స్కోల్జ్ (నమీబియా), మ్యాట్ హెన్రి (న్యూజిలాండ్), రషీద్ ఖాన్ (అఫ్ఘనిస్తాన్), గుడాకేష్ మోటీ (వెస్టిండిస్), షాహిన్ అఫ్రిది (పాకిస్తాన్) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# వాణిజ్యం

# ఈక్విటీ ఫండ్స్‌లో 26% తగ్గిన పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలు ఎదుర్కొంటున్న తరుణంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. జనవరితో పోలిస్తే మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు 79శాతంమేర క్షీణించాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులైతే 26శాతం తగ్గి రూ.29,303 కోట్లకే పరిమితమైంది. జనవరిలో ఈ మొత్తం రూ.39,687 కోట్లుగా ఉంది. ఈ మేరకు భారత మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను బుధవారం విడుదల చేసింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో జనవరిలో అత్యధికంగా రూ.1.28లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, ఫిబ్రవరి నెలలో తిరోగమనం కనిపించింది. ఈ కేటగిరీ నుంచి రూ.6,525 కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలోని 11 ఫండ్స్‌లో సెక్టోరల్/థీమాటిక్ ఫండ్స్ అత్యధికంగారూ.5,711 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.5,104 కోట్ల ఫండ్స్ తరలివచ్చినట్లు యాంఫీ డేటా పేర్కొంది. డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్‌లోకి కనిష్టంగా రూ.68.75కోట్లు మాత్రమే వచ్చాయి. ఫోకస్ట్ ఫండ్స్‌లో మాత్రం కొద్ది మొత్తంలో పెట్టుబడులు పెరిగాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడులు 35 శాతం తగ్గాయి. జనవరిలో రూ.5,720 కోట్లుగా ఉన్న ఈ మొత్తం ఫిబ్రవరిలో రూ.3,722 కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోనూ 34శాతం క్షీణత నమోదైంది. రూ.5,147 కోట్ల నుంచి రూ.3,406 కోట్లకు తగ్గింది. లిక్విడిటీ ఫండ్స్ మినహా డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీ దాదాపు అన్ని ఫండ్స్‌లోనూ ఫిబ్రవరి నెలలో పెట్టుబడులో క్షీణత నమోదైంది. మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ పరిధిలో ఉన్న ఎయుఎం 4శాతం క్షీణించి రూ.64.26 లక్షల కోట్లకు చేరింది. క్రమానుగత పెట్టుబడి విధానంలో పెట్టుబడులు కూడా 2శాతం క్షీణించి మూడు నెలల కనిష్టానికి చేరాయి. జనవరిలో రూ.26,400 కోట్లుగా ఉన్న సిప్ పెట్టుబడులు ఫిబ్రవరిలో రూ.25,999కు తగ్గుముఖం పట్టాయి.



# ఫుడ్ డెలివరీలోకి 'ర్యాపిడో' !

**ముంబై, మార్చి 12:** ఫుడ్ డెలివరీ విభాగం ఊపందుకుంటోంది. నచ్చిన ఆహార పదార్థాలను నిమిషాల్లోనే ఇంటికి తెచ్చి ఇస్తుండడంతో వీటికి ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే ఈ విభాగంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థలైన స్విగ్గీ, జొమాటో రాణిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో ఈ తరహా సేవల్ని అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ విభాగంలో ప్రస్తుతం స్విగ్గీ, జొమాటో రెండు సంస్థలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. దీంతో ఈ విభాగంలో గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఫుడ్ డెలివరీలు అందించేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే పలు రెస్టారెంట్‌ల నిర్వాహకులతో సంస్థ ప్రతినిధులు భేటీ అయినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో అమలు చేస్తున్న కమిషన్ విధానాన్ని సవాలు చేసే లక్ష్యంతో వ్యాపార ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. 2015లో ర్యాపిడో క్యాబ్ బుకింగ్ సేవల్ని ప్రారంభించింది. దశాబ్దం కంటే తక్కువ సమయంలో దేశంలోని రైడ్ షేరింగ్‌లో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. కంపెనీ ఇప్పటికే తన ద్విచక్ర వాహన సేవలను ఉపయోగించి వ్యక్తిగత రెస్టారెంట్లకు డెలివరీ సేవల్ని అందిస్తోంది. ఇప్పటికే 100 నగరాల్లో ర్యాపిడో సేవల్ని అందిస్తోంది. 2025 నాటికి దేశవ్యాప్తంగా 500 నగరాలకు తన సేవల్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




# స్టార్ లింక్‌తో జియో డీల్

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎలాన్ మస్క్‌కు చెందిన ఏరోస్పేస్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన డిజిటల్ సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ జట్టు కట్టింది. స్పేస్‌ఎక్స్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఉన్న స్టార్‌లింక్ సర్వీసెస్, శాటిలైట్ ఆధారిత టెలికం సేవలను అందిస్తోంది. వినియోగదార్లకు అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించే దిశగా ఎయిర్‌టెల్ ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకోగా, తాజాగా జియో అదే బాటలో నడిచింది. భారత్‌లోనూ స్టార్‌లింక్‌కు అనుమతులు లభించిన తర్వాత ఈ రెండు సంస్థలు ఆ సేవలను అందుబాటులోకి తేనున్నాయి. ఈ ఒప్పందం గురించి జియో నుంచి ప్రకటన వెలువడింది. అందరికీ బ్రాడ్‌బ్యాంక్ కనెక్టివిటీ అందేలా చూసేందుకు ఈ భాగస్వామ్యం ఒక కీలక అడుగు. జియో బ్రాడ్‌బ్యాండ్ వ్యవస్థతో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా మా పరిధిని మరింత విస్తరించనున్నాం. ఈ ఒప్పందం ఎఐ ఆధారిత యుగంలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ విశ్వసనీయతను పెంచనుంది అని పేర్కొంది. జియో తన రిటైల్ అవుట్‌లెట్లు, ఆన్‌లైన్ వేదికగా స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి తేనుంది. ఈ రెండు కంపెనీలు పరస్పరం తమ ప్రయోజనాలను అందిపుచ్చుకొని ముందుకు సాగనున్నాయని తన ప్రకటనలో పేర్కొంది. ఇక స్టార్‌లింక్‌తో ఒప్పందంపై స్పందించిన ఎయిర్‌టెల్, భారత్‌లోని తమ కస్టమర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేయడం మైలు రాయిగా అభివర్ణించింది. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ స్థాయి హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించే అవకాశాలను ఈ కంపెనీలు అన్వేషిస్తాయి. అలాగే స్టార్ లింక్ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్యాల పెంపుపై పని చేస్తుంది.




# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. అమెరికాలో వృద్ధి నెమ్మదించడం, ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందనే భయాల నేపథ్యంలో దేశీయ ఐటి స్టాక్స్ బుధవారం అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదే సమయంలో హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు యాజమాన్యం నుంచి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పాదుగొల్పే ప్రకటనలు రావడంతో మంగళవారం భారీగా పతనమైన బ్యాంకు షేర్లు, బుధవారం 5శాతం మేర రాణించాయి. చివరికి సెన్సెక్స్ 72.56 పాయింట్లు నష్టపోయి 74,029.76 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 27.40 పాయింట్లు నష్టపోయి 22,470.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.21గా ఉంది. ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



# ఐపిఒకు 'బోట్' ఆడియో

**ముంబై, మార్చి 12:** గడచిన కొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడు కులతో పతనాన్ని చూస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రస్తుతం ఐపీవోల రాక స్టాక్ మార్కెట్లలో దాదాపుగా నిలిచిపోయింది. అయితే ప్రముఖ ఆడియో బ్రాండ్ బోట్ తన నూతన ఆర్థిక అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోంది. సంస్థ త్వరలోనే సుమారు రూ.2,000 కోట్ల నిధులు సంపాదించేందుకు ఐపీవోను మార్కెట్‌లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. దీని ద్వారా సంస్థ తన వ్యాపార విస్తరణ, ఉత్పత్తి అభివృద్ధి, నూతన మార్కెట్లలో పెరుగుదల ప్రాధాన్యతను పొందగలుగుతుంది. మార్కెట్‌లో తన భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీవో సొమ్ము సంస్థకు వృద్ధి, వ్యాపార విస్తరణ, కొత్త ఉత్పత్తుల తయారీ, ఆర్‌అండ్‌డితోపాటు దేశీయఅంతర్జాతీయ మార్కెట్లలో తమ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించేందుకు ఉపయోగపడతాయి. బోట్ 2016లో ప్రధానంగా యువతను టార్గెట్ చేస్తూ మొదలైన భారతీయ ఆడియో బ్రాండ్. ఈ సంస్థ తన వాయిస్ ఉత్పత్తులతో విపరీతమైన ఆదరణ పొందింది. ప్రధానంగా బ్లూటూత్ హెడ్‌ఫోన్లు, ఇయర్‌ఫోన్లు, పోర్టబుల్ స్పీకర్లు, పవర్ బ్యాంకులు వంటి ప్రముఖ ఆడియో ఉత్పత్తుల పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది. తక్కువ ధరలో అధిక నాణ్యతను అందించడం ద్వారా దేశంలో పెద్ద స్థాయి వినియోగదారులను ఆకర్షించింది. స్వదేశీ బ్రాండ్‌గా పుట్టినప్పటికీ ప్రస్తుతం.. ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. యువత, సంగీత ప్రేమికుల మధ్య బోట్ బ్రాండ్ ఒక గుర్తింపును పొందింది. బోట్ ఐపీవోతో బహుళ మార్కెట్ పెట్టుబడులను ఆకర్షించగలదు. ఇండియన్ స్టాక్ మార్కెట్‌లో ఇప్పటికే ఎంతో మంది పెద్ద సంస్థలు ప్రాముఖ్యమైన స్థానాన్ని సంపాదించాయి. బోట్ కూడా ఈ ఐపీవోతో ఇప్పుడు ఒక ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సంస్థ ఈ ఐపీవోను 2025లో ప్రారంభించవచ్చని తెలుస్తోంది. ఈ ఐపీవో ద్వారా వచ్చిన నిధులు అనేక వ్యాపార విస్తరణ ప్రణాళికలకు ఉపయోగపడతాయని తెలుస్తోంది. మొట్టమొదటి దశలోనే తన వినియోగదారులకు అనేక ట్రెండ్‌స్టింగ్ ఉత్పత్తులను అందించింది. తక్కువ ధరలో ఉన్న ఉత్పత్తులు, అధిక నాణ్యతతో కూడుకున్న వినియోగదారుల అవసరాలను తీర్చింది. ఈక్రమంలోనే బ్రాండ్ తన వినియోగదారులకు హైఫై ఆడియో ఉత్పత్తులను, సమర్థవంతమైన ధరల్లో అందిస్తూ చరిత్ర సృష్టించింది. 2023-24లో బోట్ 60శాతం నికర లాభాన్ని నమోదు చేసింది.




# ఎల్‌ఐసిలో వాటా విక్రయానికి కేంద్రం రెడీ!

**ముంబై, మార్చి 12:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసిలో వాటాను విక్రయించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాలని యోచిస్తోంది. 2027 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10శాతానికి చేర్చాలని ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. సెబి నిబంధనల ప్రకారం, 2027 నాటికి ఎల్‌ఐసి తప్పనిసరిగా పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10 శాతానికి చేర్చాల్సి ఉంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాల్సి ఉంటుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్‌లో సానుకూల పరిస్థితులను బట్టి బీమా సంస్థలో వాటాను విక్రయించేందుకు కేంద్రం భావిస్తోందని తెలిసింది. ఈ వాటా విక్రయాన్ని బహుళ చిన్న విడతలుగా అమలు చేయొచ్చని పలు నివేదికలు పేర్కొంటు న్నాయి. 2022 మే నెలలో ఎల్‌ఐసి లిస్టింగ్‌కు వచ్చిన విషయం విదితమే. ఎల్‌ఐసిలో 3.5శాతం వాటాకు సమానమైన రూ.22.13కోట్ల షేర్లనుప్రభుత్వం ఐపిఒ రూపంలో విక్రయించింది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఎల్‌ఐసి 96.5 శాతం వాటా ఉంది. 2-3శాతం వాటా విక్రయం ద్వారా రూ.9,500 కోట్ల నుంచి రూ.14,500 కోట్ల వరకు నిధుల్ని సమకూర్చుకొనే అవకాశం ఉంది. 2024 మే నాటికి ఎల్‌ఐసి కనీస పబ్లిక్ వాటా 10శాతానికి చేర్చాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఆదేశించింది. ఆ తర్వాత ఆ గడువును 2027 మే 16కి పొడిగించింది. ప్రస్తుతం ఎల్‌ఐసి మార్కెట్ విలువ సుమారు రూ.4.8లక్షల కోట్లుగా ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.